RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 12.07.2024 | సంపుటి : 11 సంచిక : 01 | పేజీలు : 12 వెల: రూ. 4/-

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సర్కారు సన్నాహాలు
- ఆ దిశగా ఇప్పటికే భట్టి వరుస సమీక్షలు
- శాఖల అధికారులతో స్పీకర్ సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన

మిగతా 2లో..

బీఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే షాక్

నేడు కాంగ్రెస్‌లోకి ప్రకాశ్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ పార్టీ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసజోరు కొనసాగుతుంది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేరనున్నారు. ఆయనతో పాటు ఇద్దరు మున్సిపల్ చైర్మన్లు సైతం పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్‌లో సీఎం

మిగతా 2లో..

సాంకేతిక సమస్యలతో రాష్ట్రంలో ఆగిన రిజిస్ట్రేషన్లు

కార్యాలయాల్లో సర్వర్ల మొరాయింపు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యల కారణంగా సేవల్లో అంతరాయం కలుగుతున్నది. ఆధార్ లింక్ కాకపోవడంతో కార్యాలయాల్లో సేవలు స్తంభించాయి. యూడీఐఏలో ఈకేవైసీలో వెరిఫికేషన్‌లో సాంకేతిక సమస్య

మిగతా 2లో..

ఫుడ్‌సేఫ్టీ వ్యవస్థ సమూల ప్రక్షాళన

ఇకపై హోటళ్లు, రెస్టారెంట్లలో వరుస తనిఖీలు

సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఫుడ్‌సేఫ్టీపై అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించేలా హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లు, వీధి ఆహార సంస్థల విక్రయ కేంద్రాలపై నిఘా పెంచుతోంది. ఈ క్రమంలో ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా తెలంగాణ ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ఫుడ్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. హోటల్స్, రెస్టారెంట్స్, ఆహార పదార్థాల తయారీ సంస్థల యాజమాన్యాల అసోసియేషన్

మిగతా 2లో..

ఆదాయ మార్గాలపై దృష్టిసారించండి

అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి

- ఆయా విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలి
- పన్నుల ఎగవేతపై కఠినంగా వ్యవహరించాలి
- ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో రేవంత్ రెడ్డి సమీక్ష
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన

మిగతా 2లో..

భరోసాపై రైతులదే తుదినిర్ణయం

- అన్నదాతల అభిప్రాయాలకే అధిక ప్రాధాన్యం
- పకడ్బందీగా పథకం అమలుకు చర్యలు
- సలహాలను సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో పర్యటించిన మంత్రులు
- నిజమైన రైతులకే సహాయం అందిస్తామన్న భట్టి

ఆదిలాబాద్(జనంసాక్షి): క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను కేబినెట్ సబ్ కమిటీ సేకరించింది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం

మిగతా 2లో..

నేతన్నలు ఇప్పుడు గుర్తొచ్చిండ్రా?

సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురండి

కేంద్రమంత్రిగా ఈ అవకాశం ఉపయోగించండి

బండి సంజయ్‌కు కేటీఆర్ లేఖ

కేటీఆర్ నుద్దేశించి బండి ఎద్దేవా

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్రం నుంచి సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురావాలని భారాస నేత కేటీఆర్ రాసిన లేఖపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తొచ్చారా..? పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించింది మీరే కదా? అని ఎద్దేవా చేశారు. "సిరిసిల్లకు 15 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా? మీ హయాం నుంచే నేతన్నల ఆకలి చావులు కొనసాగుతున్నాయి. మీ రెండుకు వారిని సంక్షోభం నుంచి గట్టెక్కించలేకపోయారు? 'బతుకమ్మ'

మిగతా 10లో..

రాష్ట్రంలో భారీ పెట్టుబడులు

హైదరాబాద్‌లో రూ.500 కోట్లతో మైక్రోలింక్ నెట్‌వర్క్స్ ఉత్పత్తుల తయారీ

మంత్రి శ్రీధర్‌బాబుతో కంపెనీ ప్రతినిధుల సమావేశం ● మూడేళ్లలో 700 మందికి ఉపాధి

హైదరాబాద్(జనంసాక్షి): అమెరికా టెలికమ్యూనికేషన్ల సంస్థ మైక్రోలింక్ నెట్‌వర్క్స్ రూ.500 కోట్ల రూపాయల పెట్టుబడితో రాష్ట్రంలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌కు చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభించనుంది. గురువారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మైక్రోలింక్, పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని మంత్రి అన్నారు.

పాక్‌తో ఆట ఆడం

భద్రతా కారణాలతో బీసీసీఐ నిర్ణయం

ఛాంపియన్స్‌ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్‌ల వేదికలను మార్చాల్సిందేనని పట్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో ఈ టోర్నీ జరగనుంది. ఇప్పటికే పాక్ క్రికెట్ బోర్డు ముసాయిదా షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించింది. అయితే, ఈ షెడ్యూల్‌కు బీసీసీఐ ఆమోదం తెలపలేదని తెలుస్తోంది. తాజాగా మరో విషయం బయటకొచ్చింది. గత ఆసియా కప్ జరిగినట్లే ఈ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలనే ప్రతిపాదనలను ఐసీసీ ఎదుట బీసీసీఐ ఉంచినట్లు సమాచారం. భారత్ మ్యాచ్‌లను వేరే ప్రాంతానికి తరలించి.. మిగతా వాటిని పాక్ వేదికగానే నిర్వహించుకొనే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే పాకిస్థాన్‌కు తమ జట్టును పంపించేది లేదని.. భారత్ ఆడే మ్యాచ్‌ల వేదికలను మార్చాల్సిందేనని బీసీసీఐ పట్టుబట్టినట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే టోర్నీకి సంబంధించి ముసాయిదా షెడ్యూల్‌ను పాక్ సిద్ధం

మిగతా 2లో..

భారత్ విశ్వబంధు

ప్రపంచం ఇప్పుడు మా వైపే చూస్తోంది ● ఆస్ట్రియా పర్యటనలో మోదీ

వియన్నా(జనంసాక్షి): ప్రపంచానికి భారత్ బౌద్ధాన్ని ఇచ్చిందని.. యుద్ధాన్ని కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. భారత్ ఎప్పుడూ సర్వమానవాళి శాంతి, సామరస్యాలే కోరుకుందని తెలిపారు. 21వ శతాబ్దంలో ఆ బాధ్యతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆస్ట్రియా పర్యటనలో ఉన్న ఆయన అక్కడి భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు భారత్‌వైపు ఆసక్తిగా చూస్తున్నాయని మోదీ అన్నారు. భారత్ చేసే ఆలోచనలు, పనులను నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు. వేల సంవత్సరాలుగా భారత్ తమ నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందని గుర్తుచేశారు. తద్వారా యుద్ధానికి బదులు.. శాంతి, సామరస్యాన్ని ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రపంచం ఇప్పుడు భారత్‌ను 'విశ్వబంధు'గా చూస్తోందని.. అది మనం దరికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత్‌పై తన భవిష్యత్ ప్రణాళికలను మోదీ ప్రకటించారు. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తర్వాత వెయ్యేళ్ల పాటు అభివృద్ధి చెందిన, బలమైన దేశంగా

మిగతా 2లో..

కీలక సూత్రధారి అరెస్టు

పాట్నాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కీలక పరిణామం

విద్యార్థుల ఆత్మహత్యలపై చర్యలేవి?

వరుస ఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన

అరికట్టేందుకు ఏంచేస్తున్నారో చెప్పాలని కేంద్రానికి ఆదేశం

మాజీ అగ్నివీర్‌లకు పెద్దపీట

కేంద్ర పారామిలిటరీబలగాల్లో 10% రిజర్వేషన్

భారత వ్యోమగాములను కలిసేందుకు ఎదురుచూస్తున్నా

ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్

పై వార్తల వివరాలు 2లో

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొద్దు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం హితవు ● విద్యార్థులు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని వ్యాఖ్య

హైదరాబాద్(జనంసాక్షి): పార్లమెంట్ సభ్యుడిగా.. కేంద్రమంత్రిగా ఉండి హైదరాబాద్ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని తెలంగాణ మంత్రి పొన్న ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేసినట్లుగా, అభివృద్ధి కుంటుపడినట్లుగా కిషన్‌రెడ్డి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. కేంద్రం హైదరాబాద్‌ను స్మార్ట్ సిటీ చేయలేదని, అమృత్ పథకం నుంచి ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతోనే రాజకీయ లబ్ధి కోసం

మిగతా 2లో..

ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లేఖ ● ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు రాసిన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూన్ 23న ఆయన జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు సంబంధం లేదని అందులో పేర్కొన్నారు. జూన్ 26న తాను భారత్‌కు రావాల్సిందని.. ఆరోగ్యం బాగోలేక అమెరికాలో ఉండిపోవాల్సి వచ్చిందని వివరించారు. క్యాన్సర్, గుండె సంబంధిత

మిగతా 10లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12.07.2024

బషీర్‌బాగ్‌లోని ఇండస్ట్రియల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తూర్పు నిర్మలా జగ్గారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో -కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త శుభాకాంక్షలు తెలిపారు.

ఆదాయ మార్గాలపై దృష్టిసారించండి

పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకా నెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్దీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని

సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురండి

హైదరాబాద్(జనంసాక్షి): ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకుని రావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజజ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. అయితే రెండోసారి మీరు ఎంపీ కావటం, కేంద్రంలో కూడా మంత్రిగా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు మీకిది సరైన సమయం అని గుర్తించండి అని తెలిపారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పదిసార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి. ఈసారి కేంద్రబడ్జెట్‌లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్‌ను కేటీఆర్ కోరారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కేటీఆర్ కోరారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లా మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, మీరు ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారు కానీ నేతన్నలకు ప్రతిసారి నిరాశానే ఎదురైందన్నారు. గతంలో పదేళ్లుగా సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదన్నారు. సుమారు పదిసార్లు కేంద్రంలో స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మంది మంత్రులను నేను స్వయంగా కలిసినా దక్కింది శూన్యం అన్నారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొద్దు

హైదరాబాద్‌ను విమర్శిస్తున్నారని ఆక్షేపించారు. "హైదరాబాద్.. చారిత్రక నగరం ఇస్తాంబుల్ వంటిది. చార్మినార్, గోల్కొండ వంటి ఆర్కియాలజీకి సంబంధించి ఎన్నో ఉన్నాయి. కేంద్ర పర్యాటక మంత్రిగా గత ఐదేళ్లలో కేంద్రం నుంచి హెరిటేజ్, టూరిజం, ఆర్కియాలజీ విభాగాల నుంచి హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం తెచ్చారు? ఒక్క రూపాయి అయినా తెచ్చారా? మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధులు కావాలని అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. హైదరాబాద్‌లో 151 ప్రాంతాల్లో వర్షం వచ్చినప్పుడు నీటి నిల్వలతో సమస్యలు ఏర్పడుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఇంఛార్జి మంత్రిగా ఇక్కడి సమస్యలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నా. వీలైతే హైదరాబాద్ అభివృద్ధికి సహాయం చేయండి. కేటీఆర్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందిభాజపాపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక నిధులు తీసుకురాలేకపోయిన కేటీఆర్.. ఇప్పుడు హైదరాబాద్ గురించి మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. భూకబ్జాలు, అక్రమ కట్టడాలతో హైదరాబాద్ ఇలా కావడానికి కారణం కేటీఆరే అని అన్నారు.

పాక్‌తో ఆట ఆడం

చేసింది. భారత్ ఆడే మ్యాచ్‌లకు ముసాయిదా షెడ్యూల్‌లో పాక్ లాహోర్ స్టేడియాన్ని కేటాయించింది. టీమ్ఇండియా ఆడే మ్యాచ్‌లన్నీ అక్కడే జరుగుతాయని పేర్కొంది. అయితే, భద్రతాపరమైన సమస్యల నేపథ్యంలో అసలు పాక్‌కే వెళ్లకూడదనే కృతనిశ్చయంతో బీసీసీఐ ఉంది. దీంతో భారత్ ఆడే వేదికలను శ్రీలంక లేదా దుబాయ్‌కు మార్చాలనే కండీషన్‌ను పెట్టింది. ఎనిమిది జట్లతో కూడిన ఈ టోర్నీ వన్డే ఫార్మాట్‌లో జరగనుంది."ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ అక్కడికి పర్యటించడం కష్టమే. తుది నిర్ణయం మాత్రం కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాల్సి ఉంది. అలాంటప్పుడు హైబ్రిడ్ మోడల్‌ను అమలుచేసే అవకాశం ఉంది. శ్రీలంక లేదా దుబాయ్‌లో భారత్ తన మ్యాచ్‌లు ఆడుతుంది. ఐసీసీ కూడా ఈ విషయంపై దృష్టి సారించింది. అయితే, భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాలి" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో భారత్ 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకొంది.

కీలక సూత్రధారి దొరికాడు

లఖ్‌నవ్లూ(జనంసాక్షి): నీట్-యూజీ (2024) పరీక్షలో అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేపర్ లీకేజీలో కీలక సూత్రధారిగా భావిస్తోన్న రాజేశ్ రంజన్ అనే వ్యక్తిని పట్నాలో సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం పట్నా, కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో సీబీఐ బృందాలు సోదాలు నిర్వహించాయి. ఈ నేరానికి సంబంధించి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ వర్గాలు వెల్లడించాయి. నిందితుడిని విచారించేందుకుగాను స్థానిక కోర్టు 10 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతించింది. ఈ కేసులో బుధవారం ఇద్దరిని అరెస్టు చేయగా.. ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య పది దాటింది. నీట్‌పై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న వేళ.. కొంత మంది అభ్యర్థులతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ అయ్యారు. నీట్ పరీక్షపై గందరగోళం, కౌన్సెలింగ్ ప్రక్రియ ఆలస్యం తద్వారా విద్యా సంవత్సరం మరింత ఆలస్యంగా మొదలుకావడం వంటి అంశాలను చర్చించినట్లు సమాచారం.

బీఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే షాక్

నివాసంలో రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రకాశ్ గౌడ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచరం. ఈ వార్తలు వైరల్ కావడంతో.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం రంగంలోకి దిగింది. ఆ క్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్లు చర్చ సైతం సాగింది.

ఫుడ్‌సేఫ్టీ వ్యవస్థను సమూల ప్రక్షాళన

ప్రతినిధులతో ఫుడ్ సేఫ్టీ పై రాష్ట్ర సచివాలయ లో అవగాహన సమావేశం జరిగింది. ఇందుకు కొత్తగా 10 మొబైల్ ఫుడ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొబైల్ ల్యాబ్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోజువారీగా సుమారు 200 ఫుడ్ సేఫ్టీ టెస్టులను నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 17 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను నియమించింది. ఆహార విక్రయ కేంద్రాలపై వరుస తనిఖీలు నిర్వహిస్తూ దేశంలోనే ఫుడ్ సేఫ్టీ నిబంధనలను అమలు చేయడంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. ఆహార పదార్థాలు సరఫరా చేసే, విక్రయించే సంస్థలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్సు ను తీసుకోవాలనే నిబంధనలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కఠినంగా అమలు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని బోర్డింగ్ హాస్టల్స్, క్యాంటీన్లతోపాటు హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి ఆహార విక్రయ కేంద్రాల్లో వరుస తనిఖీలు నిర్వహిస్తోంది. తనిఖీల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 387 హాస్టల్స్ పైన తనిఖీలు నిర్వహించి ఫుడ్ సేఫ్టీలైసెన్సులు విధిగా పొందాలని ఆదేశించింది. ఆహారాన్ని కల్తీ చేసే సంస్థలు లైసెన్సును రద్దు చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది. గత ప్రభుత్వం నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబ్‌ను నిర్వీర్యం చేసింది. ప్రజా ప్రభుత్వం లో స్టేట్ ఫుడ్ ల్యాబ్ ను బలోపేతం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. స్ట్రీట్ వెండర్లు కు ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఆహార పదార్థాలు సరఫరా చేసే సంస్థలు తప్పని సరిగా ఈ÷ూంఎ లైసెన్స్ ను తీసుకోవాలనే నిబంధనలను అమలు చేస్తున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలపై ఇదే ' ఎక్స్ ' వేదికగా ప్రపంచం అంతా ప్రశంసిస్తుంటే... కళ్ళుండి చూడలేక కొందరు అదే పనిగా ఆరోపణలు చేయడం గురువింద సామెతలను బీఆర్ఎస్ నాయకులను గుర్తు చేస్తున్నారని సీఎం అన్నారు.

భారత్ 'విశ్వబంధు'

కొనసాగేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. భారత్ తరహాలోనే ఆస్ట్రియా చరిత్ర, సంస్కృతి చాలా పురాతమైనది, గొప్పదని మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య బంధాలూ చరిత్రాత్మకమైనవని గుర్తుచేశారు. దీని వల్ల ఉభయ దేశాలూ లబ్ధి పొందాయన్నారు. సంస్కృతి, వాణిజ్యం.. అన్ని రంగాల్లో సహకారం కొనసాగుతోందన్నారు. మోదీ ప్రసంగిస్తున్నంతసేపూ అక్కడి ప్రవాసులు 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాలతో సభను హోరెత్తించారు. అనంతరం రష్యా, ఆస్ట్రియా పర్యటనను ముగించుకున్న మోదీ భారత్‌కు బయలుదేరారు. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఆస్ట్రియా ఛాన్స్‌లర్ కార్ల్ నెహమ్మర్, అధ్యక్షుడు వాండర్ బెల్లెన్‌తో చర్చలు జరిపారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం -VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం.జి1/1684/2022 తేది:03-07-2024
రెవిన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నెం.వి/63/2024 తేది:10-06-2024
గెజిట్ నెంబరు 89/2024 తేది:03-07-2024

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్టపరచిన సిద్దిపేట జిల్లాలోని నారాయణరావుపేట మండలములోని జక్కాపూర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం **ఎ.7.33 1/2 గుంటలు** ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ LMC యొక్క RD3-LM3 సబ్ మైనర్ కాలువ నిర్మాణ నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నది భావించినందున మరియు భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35, తేది: 30.06.2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-ఎ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలములోని జక్కాపూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.7.33 1/2 గుంటలు** గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామము: జక్కాపూర్ మండలము: నారాయణరావుపేట జిల్లా: సిద్దిపేట

వరుస సంఖ్య	సర్వే నెం.	పట్టా/ఖరాబు	భూసేకరణ విస్తీర్ణం	భూమి పట్టాదారు మరియు తండ్రి/భర్త పేరు	భూమి అనుభవదారు మరియు తండ్రి/భర్త పేరు	సరిహద్దులు: తూర్పు	పడమర	దక్షిణం	ఉత్తరం	సర్వే నెంబర్లు (ప్రభుత్వ భూములు మరియు ఇతర నిర్మాణాలు ఎగువ ఎగువ ఎగువ ఎగువ)	
1	305	లావు/ జిరాయితీ పట్టా	0.0850	బుచ్చెల్లి రాములు తండ్రి బాలయ్య	బుచ్చెల్లి రాములు తండ్రి బాలయ్య	విలి	303	271	300	5-వేప,4 సీతాఫల్, 6-నల్రెంగ	
2	305	లావు/ జిరాయితీ పట్టా	0.0950	బుచ్చెల్లి పోచయ్య తండ్రి బాలయ్య	బుచ్చెల్లి పోచయ్య తండ్రి బాలయ్య	విలి	303	271	300	2-వేప,5 చింత, 5 నల్రెంగ	
3	305	లావు/జిరాయితీ పట్టా	0.0300	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	విలి	303	271	300	-	
4	305	లావు/ జిరాయితీ పట్టా	0.0550	దుర్గం బాల మల్లు తండ్రి బాలయ్య	దుర్గం బాల్ నర్సు తండ్రి నర్సయ్య	విలి	303	271	300	10-నల్రెంగ	
5	305	లావు/ జిరాయితీ పట్టా	0.0400	దుర్గం భూమయ్య తండ్రి మల్లయ్య	దుర్గం భూమయ్య తండ్రి మల్లయ్య	విలి	303	271	300	10-నల్రెంగ	
6	305	లావు/ జిరాయితీ పట్టా	0.0450	దుర్గం ఉప్పలయ్య తండ్రి నర్సయ్య	దుర్గం ఉప్పలయ్య తండ్రి నర్సయ్య	విలి	303	271	300	10-నల్రెంగ,3-సీతాఫల్, 3-ఈత	
7	305	లావు/జిరాయితీ పట్టా	0.0350	ప్రభుత్వ భూమి	దుర్గం రామచంద్రం తండ్రి ఎల్లయ్య	విలి	303	271	300	10-నల్రెంగ,5-వేప	
		మొత్తం	**0.3850**								
8	271	పట్టా	0.1575	జెల్ల ఎల్లం తండ్రి రంగయ్య	జెల్ల ఎల్లం తండ్రి రంగయ్య	విలి	257	270	305	-	
9	271	పట్టా	0.1975	జెల్ల రాజు తండ్రి ముత్తయ్య	జెల్ల రాజు తండ్రి ముత్తయ్య	విలి	257	270	305	4-వేప, 10-సీతాఫల్	
10	271	పట్టా	0.0600	జెల్ల దేవయ్య తండ్రి ముత్తయ్య	జెల్ల దేవయ్య తండ్రి ముత్తయ్య	విలి	257	270	305	3-వేప, 4-చింత	
11	271	పట్టా	0.0800	చింతల యాదగిరి తండ్రి ఎల్లయ్య	చింతల యాదగిరి తండ్రి ఎల్లయ్య	విలి	257	270	305	4-వేప, 1-బోర్	
12	271	పట్టా	0.0300	జెల్ల చిన్న మల్లయ్య	అరిగే దేవయ్య తండ్రి రాజయ్య	విలి	257	270	305	-	
13	271	పట్టా	0.0700	జెల్ల చిన్న మల్లయ్య	అరిగే బాల మల్లు తండ్రి నర్సయ్య	విలి	257	270	305	-	
		మొత్తం	**1.1950**								
14	257	పట్టా	0.0400	అరిగే దేవయ్య తండ్రి రాజయ్య	అరిగే దేవయ్య తండ్రి రాజయ్య	271	256	260	272	-	
15	257	పట్టా	0.0850	అరిగే దేవయ్య తండ్రి రాజయ్య	అరిగే బాల మల్లు తండ్రి నర్సయ్య	271	256	260	272	1-ఈత,1 వేప,1-చింత	
16	257	పట్టా	0.0350	కొంగారి సత్తవ్వ భర్త నర్సయ్య	కొంగారి సత్తవ్వ భర్త నర్సయ్య	271	256	260	272	-	
		మొత్తం	**0.1600**								
17	256	పట్టా	0.1400	కాల్వరాళ్ళ భారతమ్మ భర్త నర్సయ్య	కాల్వరాళ్ళ భారతమ్మ భర్త నర్సయ్య	257	255	254	274	10-చింత, 46-ఖదీలు,15-మామిడి, 6-వేప,4 కొబ్బరి, 38-టేకు, 1పైప్‌లైన్	
18	256	పట్టా	0.0700	మోసర్ల రంగయ్య తండ్రి భూమయ్య	మోసర్ల రంగయ్య తండ్రి భూమయ్య	257	255	254	274	-	
		మొత్తం	**0.2100**								
19	275	పట్టా	0.0050	మట్టి మల్లవ్వ భర్త చంద్రయ్య	మట్టి మల్లవ్వ భర్త చంద్రయ్య	256	241	255	276	-	
		మొత్తం	**0.0050**								
20	241	పట్టా	0.0100	మట్టి లక్ష్మి భర్త మల్లారెడ్డి	మట్టి లక్ష్మి భర్త మల్లారెడ్డి	255	237	244	240	-	
		మొత్తం	**0.0100**								
21	255	పట్టా	0.1200	బోయిని నారాయణ తండ్రి నారాయణ	బోయిని నారాయణ తండ్రి నారాయణ	256	241	234	275	-	
22	255	పట్టా	0.0375	బోయిని బాలయ్య తండ్రి నర్సయ్య	బోయిని బాలయ్య తండ్రి నర్సయ్య	256	241	234	275	-	
23	255	పట్టా	0.0125	బోయిని లచ్చవ్వ భర్త కిష్టయ్య	బోయిని లచ్చవ్వ భర్త కిష్టయ్య	256	241	234	275	-	
24	255	పట్టా	0.1200	బోయిని నారాయణ తండ్రి పోచయ్య	బోయిని నారాయణ తండ్రి పోచయ్య	256	241	234	275	3-చింత	
25	255	పట్టా	0.0300	బోయిని నారాయణ తండ్రి పోచయ్య	బోయిని నారాయణ తండ్రి పోచయ్య	256	241	234	275	3-నల్రెంగా	
26	255	పట్టా	0.0300	బోయిని నర్సయ్య తండ్రి రామయ్య	బోయిని నర్సయ్య తండ్రి రామయ్య	256	241	234	275	3-నల్రెంగా	
27	255	పట్టా	0.0300	బోయిని నారాయణ తండ్రి నారాయణ	బోయిని నారాయణ తండ్రి నారాయణ	256	241	234	275	4-నల్రెంగా	
		మొత్తం	**0.3800**								
28	240	పట్టా	0.0050	బోయిని నారాయణ తండ్రి నారాయణ	బోయిని నారాయణ తండ్రి నారాయణ	275	239	241	280		
29	240	పట్టా	0.1000	బోయిని బాలయ్య తండ్రి నర్సయ్య	బోయిని బాలయ్య తండ్రి నర్సయ్య	275	239	241	280		
30	240	పట్టా	0.0850	బోయిని యాదగిరి తండ్రి నారాయణ	బోయిని యాదగిరి తండ్రి నారాయణ	275	239	241	280	2-చింత, 5-టేకు, 6-సీతాఫల్, 1 రామఫల్	
		మొత్తం	**0.1900**								
31	239	లావు/ జిరాయితీ పట్టా	0.0700		బోయిని యాదగిరి తండ్రి నారాయణ	240	229	238	288	-	
		మొత్తం	**0.0700**								
32	238	పట్టా	0.0900		పెండ్యాల బాలయ్య తండ్రి నారాయణ	241	235	237	289	2-చింత, 1పైప్‌లైన్ 7-సీతాఫల్, 3-టేకు, 4- వేప, 2-జామ	
33	238	పట్టా	0.0900	పెండ్యాల కనకయ్య తండ్రి నారాయణ	పెండ్యాల కనకయ్య తండ్రి నారాయణ	241	235	237	289	1-చింత, 1పైప్‌లైన్ 8-సీతాఫల్,3-టేకు, 4-వేప, 2-జామ	
		మొత్తం	**0.1800**								
34	233	పట్టా	0.0100		బుచ్చెల్లి నర్సయ్య తండ్రి ఎల్లయ్య	234	231	189	289	1-రాళ్ళ గోడ	
35	233	పట్టా	0.0200	బుచ్చెల్లి మల్లవ్వ భర్త రాములు	బుచ్చెల్లి మల్లవ్వ భర్త రాములు	234	231	189	289	1-చింత, 1-రాళ్ళ గోడ, 1-దొడ్డి	
		మొత్తం	**0.0300**								
36	230	పట్టా	0.0350		కొబ్బరిచెట్టు వీరయ్య తండ్రి నర్సయ్య	229	226	232	231		
37	230	పట్టా	0.0100		కొబ్బరిచెట్టు రాజయ్య తండ్రి నర్సయ్య	229	226	232	231	1-చింత, 1-పైప్ లైన్	
38	230	పట్టా	0.0050	కొబ్బరిచెట్టు రంగవ్వ భర్త నారాయణ	కొబ్బరిచెట్టు సత్తయ్య తండ్రి నర్సయ్య	229	226	232	231	2-పైప్ లైన్	
39	230	పట్టా	0.0750	మల్లుగారి విజయ భర్త విట్టలరెడ్డి	మల్లుగారి విజయ భర్త విట్టలరెడ్డి	229	226	232	231	1-వేప, 1-పైప్ లైన్	
40	230	పట్టా	0.0450	మోసర్ల మాధవరెడ్డి తండ్రి రాజిరెడ్డి	మోసర్ల మాధవరెడ్డి తండ్రి రాజిరెడ్డి	229	226	232	231	-	
41	230	పట్టా	0.0100	మోసర్ల పుష్ప భర్త భూపతిరెడ్డి	మోసర్ల పుష్ప భర్త భూపతిరెడ్డి	229	226	232	231	-	
		మొత్తం	**0.1800**								
42	229	పట్టా	0.0900	మోసర్ల భూంరెడ్డి తండ్రి పెద్దఎల్లారెడ్డి	మోసర్ల భూంరెడ్డి తండ్రి పెద్దఎల్లారెడ్డి	229	226	232	231	1-బోర్,2 పైప్‌లైన్, 1-చింత	
		మొత్తం	**0.0900**								
43	227	పట్టా	0.1900	కొబ్బరిచెట్టు లచ్చవ్వ భర్త చంద్రయ్య	కొబ్బరిచెట్టు లచ్చవ్వ భర్త చంద్రయ్య	229	218	226	237	-	
44	227	పట్టా	0.0700	కొబ్బరిచెట్టు రఘుపతి తండ్రి వీరయ్య	కొబ్బరిచెట్టు రఘుపతి తండ్రి వీరయ్య	229	218	226	237	2-పైప్‌లైన్	
		మొత్తం	**0.2600**								
45	291	పట్టా	0.1600	కయ్యాల సంజ

మైలారం దేవరంపల్లిలో అంటరానితనం!

- దళితుల పస్కా పండుగను అడ్డుకున్న పెత్తందారులు
- పోచమ్మ గుడికి వెళ్లకుండా దారికి అడ్డంగా రోడ్డు తవ్విన గ్రామస్తులు
- కులం పేరుతో దూషించిన వారిపై చర్య తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్

వికారాబాద్ జిల్లా బ్యూరో, జూలై 11 (జనంసాక్షి) : దేశం సాంకేతికంగా అభివృద్ధి చెంది రాకెట్ యుగములో పయనిస్తున్నా నేటికీ ఇంకా కొన్ని గ్రామాల్లో అంటరానితనం కొనసాగుతున్నది. వికారాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అంటరానితనం వెలుగులోకి వచ్చింది. పెత్తందారులు దళితులు పస్కా పండుగ జరుపుకోవడానికి బోనాలతో పోచమ్మ గుడికి వెళ్తే పెత్తందారులు దారి అడ్డగించి రోడ్డును తవ్వేసిన సంఘటన వికారాబాద్ మండలంలోని మైలారం దేవరంపల్లిలో జరిగింది. గ్రామ దళితులు, కెవిపిఎస్ నాయకుల కథనం ప్రకారం.. గత నెల 28వ తేదీన మైలారం దేవరంపల్లిలో దళితులు పసకల పండగ జరుపుకునే ప్రయత్నం చేశారు. దళితులు పోషమ్మ గుడికి పోకుండా పెత్తందారులు దారులు ముసివేశి, బాటరోడ్డు తొవ్వివేశారు. అడ్డుకోబోయిన దళితుల్ని మహిళలను కులం పేరుతో దూషించినట్లు కెవిపిఎస్ నాయకులు దళితులు తెలియజేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన మైలారం దేవరంపల్లి మాలిష్ పేటెండ్ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ దళితులు డిమాండ్ చేశారు వారిపై చర్య తీసుకోకపోతే ఆందోళన చేస్తామని కేవీపీఎస్ తెలియజేసింది. కేవీపీఎస్ జిల్లా బృందం మైలారం దేవరంపల్లిలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జట్రోతు శ్రీను నాయక్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్లు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరాంపల్లి గ్రామాల్లో మాల మాదిగలకు, అగ్రవర్ణాలకు వేరు వేరుగా 3 పోశమ్మ గుడులు చాలా ఏండ్లుగా ఉన్నవి. మాదిగల పోషమ్మా గుడులకు దళితులు పస్కల పండగ చేసుకునేందుకు గత నెల28న పాత దారిలో గుడికి పోతుంటే అ గ్రామ మాలిష్ పటెండ్లు అడ్డుకొని కులం పేరుతో అనేక భుతులు తిడుతూ అందరిలో అవమానించారు. పైగా రోడ్డు తవ్వివేసి దారికి అడ్డంగా ముళ్ళకంచాలు వేశారు. తరా తరాలుగా ఉన్న బాటలు తోవడం ఏంటని అడిగితే, దళితులకు దిక్కున చోటా చెపుకొండని అగ్రవర్ణాల వారు భయపెడుతున్నారు. అడ్డు తిరిగేతే చంపేస్తాం అంట్టు భయపెడుతున్నారు. మాకు న్యాయం చెయ్యాలని వికారాబాద్ పోలీసులకు పిర్యాదు చేసి 15రోజులు గడుస్తున్న నేటికీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు పైగా పోలీసు లు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దళితులు గుడికి పోకుండా అడ్డుకొని దారి రోడ్డు తొవ్వేసి కులం పేరుతో అవమానించిన మాలిష్ కుటుంబం పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టీ చట్టపరంగా చర్యలు తీసుకోనీ జైలుకు పంపాలి ప్రభుత్వం వెంటనే దళితులు గుడికి పోయేందుకు పాత దారిలో రోడ్డు విడిపించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దళితులకు న్యాయం చేయాలని పోచమ్మ గుడి వద్ద నిరసన చేసిన వ్యక్తులు ఈ కార్యక్రమంలో సిఐటియు మహిపాల్ రాజు నాయకులు, దళితులు ముక్కిడి గాలయ్య, బాచారం నాగయ్య ,గూని బాలయ్య ,ముక్కిడి గోపాల్ ,గడ్డమీద గాలయ్య పల్లి యాదయ్య రాములు కిష్టయ్య గాలయ్య నవీన్ వినోద్ కుమార్ రాజు గలయ్య తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి నట్టేట ముంచాడు

- పెద్దమ్మ భూమిని కాజేసిన ప్రభుత్వ ఉద్యోగి
- పింఛన్ ఇప్పిస్తానని తీసుకెళ్లి 11 ఎకరాలు పట్టా చేయించుకున్న వైనం
- నలుగురికి చెందాల్సిన భూమి ఒక్కడే పట్టా చేయించుకున్న వైనం

బెల్లంపల్లి, జులై11, (జనంసాక్షి) : పింఛన్ ఇప్పిస్తానని చెప్పి సొంత పెద్దమ్మను తాసిల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి 11 ఎకరాల భూమి పట్టా చేయించుకున్న ఘటన బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలంలోని టేకులపల్లి గ్రామంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం టేకులపల్లి గ్రామానికి చెందిన శీలం బాయక్క పేరుమీద టేకులపల్లి సమీపంలో 12 ఎకరాల భూమి ఉంది. బాయక్క మరిది కొడుకు అయిన శీలం శ్రీనివాస్ సొంత గ్రామం జనకాపూర్ అయినప్పటికీ మంచిర్యాల ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బాయక్క పేరుమీద ఉన్న భూమిని ఎలాగైనాపట్టా చేయించుకోవాలని నిర్ణయించుకున్న శ్రీనివాస్ పథకం ప్రకారం బాయక్కకు పింఛన్ ఇప్పిస్తానని చెప్పి దొంగ సాక్షాలతో 11 ఎకరాల భూమి పట్టా చేయించుకున్నాడు.

నలుగురికి చెందవలసిన భూమి ఒకరిపై పట్టా

టేకులపల్లి గ్రామానికి చెందిన శీలం నానయ్యకు నలుగురు అన్నదమ్ములు అయితే నానయ్య అనారోగ్యంతో మరణించాడు. నానయ్య పేరు మీద ఉన్న 12 ఎకరాల భూమి బాయక్క పేరు మీద విరాసత్ అయ్యింది. నానయ్య అన్నదమ్ములైన శీలం జగ్గయ్య, శీలం కిష్టయ్య, శీలం పోషయ్యకు నాలుగు ఎకరాల చొప్పున చెందవలసిన భూమిని కిష్టయ్య కొడుకు అయిన శ్రీనివాస్ బాయక్క పేరుమీద నుండి 11 ఎకరాల భూమిని పింఛన్ ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి పట్టా చేయించుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత రైతుబంధు రావడంలేదని బాయక్కకు అనుమానం వచ్చి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తెలుసుకోగా శ్రీనివాస్ 11 ఎకరాల భూమి పట్టా చేయించుకున్నాడని తెలిసింది.

పట్టించుకోని అధికారులు, పోలీసులు

బాయక్క పేరు మీద నుండి శ్రీనివాస్ దొంగ పట్టా చేపించుకున్నాడని నానయ్య అన్నదమ్ములకు తెలవడంతో బాయక్క తో పాటు వారు జరిగిన అన్యాయాన్ని అనేకసార్లు జిల్లా, మండల స్థాయి రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని బాధితులు మొర పెట్టుకుంటున్నారు. తాజాగా నూతనంగా వచ్చిన కలెక్టర్ కుమార్ దీపక్ కు సైతం ఫిర్యాదు చేశారు. నిరుపేదలమైన మాకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణ్యమని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమభూమి తమకు ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. నమ్మించి నట్టేట ముంచిన శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఐఎల్ఓ కమిటీతో జనక్ ప్రసాద్ భేటీ!

మంచిర్యాల, జూలై 11 (జనంసాక్షి) : గురువారం హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎల్ఓ కోఆర్డినేషన్ కమిటీ మరియు కమిషనర్ ఆఫ్ లేబర్, డైరెక్టర్ కృష్ణా ఆదిత్య ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మినిమం వేజెస్ అడ్వైజరి కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ దేశంలో మొదటిసారి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐఎల్ఓ స్టడీ ప్రకారం మినిమం వేజెస్ పై చర్చించ లేదని మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం దేశంలో లోనే మొదటి సారి ఐఎల్ఓ సూచనలు తీసుకొని వాటి పై సమగ్రమైన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ లేబర్ కమిషనర్ గంగాధర్ , సిబ్బంది ఎస్ఎస్ జాజు, జాతీయ ఐఎన్టీయుసి కార్యదర్శి ఆర్డి.చంద్ర శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జనక్ ప్రసాద్ ని వారు సన్మానించారు.

చేసిన తప్పిదాలకే బీఆర్ఎస్ భూస్థాపితం

- ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ బ్యూరో, జూలై 11 (జనం సాక్షి) : బీఆర్ఎస్ పార్టీ చేసిన అనేక తప్పిదాల వల్లే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి ఒక పాపాల పుట్ట అని, దీని వల్ల 22 లక్షల ఎకరాల భూమిని సమస్యాత్మకంగా తయారు చేసి ఎందరో రైతుల చావులకు కారణమయిందని ఆరోపించారు. దాదాపు 50,000 వేల కోట్ల రూపాయల విలువ భూములను బీఆర్ఎస్ వర్గాలు కొల్లగొట్టిందన్న ఆరోపణలు వచ్చయన్నారు. గత పాలక వర్గం కట్టిన ప్రాజెక్టులు సినిమా సెట్టింగ్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేసారని ఆరోపించారు. వాటికి లక్షల కోట్లు వెచ్చించినప్పటికి నిరుపయోగంగా మిగిలి పోతున్నాయని, 6 లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వ నెత్తిన వేశారని విమర్శించారు. దళితులు లక్ష 17 వేల కుటుంబాలు ఉన్నాయని చెప్పి లక్ష 70 వేల కోట్లు కావాలని అంటూ 13 వేల కోట్లు కూడా ఖర్చు చేయక పోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఎవ్వరినీ వదలలేవని రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, సినిమా యాక్టర్లు, చివరికి హై కోర్టు జడ్జిలను కూడా టాప్ చేసి పుణ్యం కట్టుకున్నారని ఆరోపించారు. తాము ఆయా పార్టీలను విలీనం చేసుకొన్నామని చెప్పుకుంటూ ఎంతోమంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల ఆనంద రావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధికి చర్యలు

- పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలి
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు బ్యూరో,జూలై11(జనం సాక్షి): మేడారం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మేడారంలోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి, పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేడారం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరాలు,వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఆలయ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం, క్యూ లైన్ లు మంచే పరిసరాలు పరిశీలించారు. చిలుకలగుట్ట,జంపన్నవాగు, మ్యూజియం, కొంగలమడుగు, రెడ్డిగూడెం లను కలెక్టర్ సందర్శించి రెడ్డి గూడెం వద్దనున్న 28 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే.సత్యాపాల్ రెడ్డి, మేడారం దేవాలయం ఈఓ రాజేందర్, ఆర్ అండ్ బి,పిఆర్, ఆర్డబ్లుఎస్ ఇంజనీరింగ్ అధికారులు,తహశీల్దారు రవీందర్, ఎంపిడిఓ,ఎంపిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీభూముల్లో మొక్కల పెంపకం

- వనమహోత్సవానికి ఆదిలాబాద్ జిల్లా అటవీశాఖ సన్నద్ధం

ఆదిలాబాద్, జూలై 11 (జనంసాక్షి) : ఈ ఏడాది జిల్లాలో హరితహారం కింద అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల ను పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశారు. వనమహోత్సవంలో భాగంగా అటవీ ప్రాంతాల్లోని పలుచగా ఉన్న చోట, ఇతర ప్రాంతాల్లో లక్ష మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారుల చర్యలు తీసుకుంటు న్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఇప్పుడిప్పుడే అడపాదడపా కురుస్తోండడంతో అధికారులు మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ విడతలో వివిధ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలని అధికారులు నిర్ణయించారు. అటవీశాఖ,డీఆర్‌డీవో ఆధ్వర్యంలో మొక్కలను నాటాలని లక్ష్యంగా ఎంచుకోగా పలు ప్రభుత్వ శాఖలకు సైతం లక్ష్యాలని నిర్దేశించారు. ఇందుకు అవసరమైన మొక్కలను వివిధ శాఖల ఆధ్వర్యంలో నర్సరీల్లో సిద్ధం చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీల్లో వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టడానికి డీఆర్‌డీవో,మున్సిపల్, ఐటీడీఏ ఆధ్వర్యంలో సైతం వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. ఈ విడతలో మొక్కలు నాటాల్సిన ప్రాంతాలను ముందుగానే గుర్తించిన అధికారులు ఏయే ప్రాంతాల్లో ఎలాంటి మొక్కలు నాటాలనే వాటిని గుర్తించి వాటిని నర్సరీల్లో సిద్ధం చేశారు. ప్రజలు ఇండ్లలో పెంచుకు నేందుకు అవసరమైన మొక్కలను సైతం నర్సరీల్లో పెంచారు. ప్రజలకు అవసరమైన మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసేందుకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లోని వివిధ ప్రాంతాల్లో టేకు, సీతాఫల్, మలబార్, వేప, కల్పేతర మొక్కలు, ప్రతి ఇంటికి వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో, జూలై 11 (జనం సాక్షి) : వన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పిలుపునిచ్చారు. వన మహోత్సవం వజ్రోత్సవం లో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈఎస్ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రివర్యులు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనోమ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిశ్రీమత, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. త్వరలో గ్రేటర్ వరంగల్ పరిధిలో యువకులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను కోరారు.

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నేడు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గత మార్చి నెలలో మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరంగల్ పట్టణంలో లక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 12 ఫీట్ల ఎత్తు గల మొక్కలను పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ టీజస్వి శిరీష్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న కలెక్టర్

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి
- మెనూ ప్రకారం ఆరోగ్య కరమైన కోడిగుడ్లు కూడా అందించాలని ఆదేశం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): సర్కారు స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వంట చేసిన మధ్యాహ్నం భోజనం తింటూ రుచి చూశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని, ఎలాంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో కలెక్టర్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, మున్సిపల్ చట్టం ప్రకారం పరిశుభ్ర చేయించే బాధ్యత మున్సిపాలిటీదేనని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయాలని కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులు ఇంకా సామర్థ్యాన్ని పెంచాలని, డిజిటల్ బోధన తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి యూనిఫామ్ ధరించకపోవడంతో యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని కారణాలను అడిగి తెలుసుకున్నారు.

పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు

- హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్

నల్లగొండ, జూలై 11 (జనంసాక్షి) : చండూరు మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. కొంత కాలంగా తమకు వేతనాలు రావడం లేదని ఈ నెల 1 వతేది నుంచి చండూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన చేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతినెలా వేతనం అందేలా ప్రయత్నిస్తానన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి హామీ ఇవ్వడంతో పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన విమరమించారు. అధికారులతో చర్చించి మున్సిపాలిటీలో ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని చండూరు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపాల్టీకి రావలసిన ఇంటి పన్నులు.. ఇతర పన్నులు వసూలు చేసి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాలని సూచించారు.

బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు

కరీంనగర్ బ్యూరో, జులై 11 (జనం సాక్షి) : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 53వ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని వివిధ ప్రాంతాల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, రెడ్డి బాలు , కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ , మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండిముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేస్ ల ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బొమ్మకల్ లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జ్యోతి నగర్ లేబర్ అడ్డాలో అల్పాహారం, అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ రాపర్తి విజయ, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ చేపట్టారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తోట అనిల్ ఆధ్వర్యంలో స్థానిక శిశుమందిర్ పాఠశాల (కపిల్ బాల కుటీర్) పిల్లలకోసం వంటసామాగ్రిని అందించారు. బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలంగాణ చౌక్ లో కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్ర మాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడికృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపురమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్, చొప్పరి జయశ్రీ, అను ప్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ , గౌతమ్ రెడ్డి , మైనారిటీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్, పుప్పాల రఘు, శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, మహేష్, ప్రవీణ్, మధుకర్, బల్వీర్ సింగ్, గాయత్రి, శిల్ప వేదం, దండు కొమురయ్య, జాన పట్ల స్వామి, రాగి సత్యనారాయణ, సుధాకర్, తోట అనిల్, కుమార్, సురేష్, సంతోష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు సాహితీ ప్రస్థానం

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ రచయిత, విజ్ఞానవేత్త, పరిశోధకుడు. ఆయన సాహితీ ప్రక్రియ చాలా విస్తృతమైనది, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 1877 మే 18న పెనుగంచిప్రోలు గ్రామం కృష్ణా జిల్లాలో జన్మించి నాటి మునగాల ఆస్థానంలో ఆస్థాన కవి పండితుడిగా తనదైన శైలిలో తెలుగు భాష అభివృద్ధికి తెలుగు సాహితి వ్యాప్తికై కృషి చేశారు. 1901-1906 మధ్యకాలంలో హైదరాబాదులో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం లో విజ్ఞాన చంద్రిక మండలి హైదరాబాదులో వ్యవస్థాపన చేయుటలో ప్రముఖ పాత్ర వహించారు. కొమర్రాజు ప్రధాన రచనలు:విజ్ఞాన సర్వస్వం తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వం, 10 సంపుటాలలో ప్రచురించబడింది.ఆంధ్రుల చరిత్ర ఆంధ్రుల చరిత్ర పై ఒక విశ్లేషణాత్మక గ్రంథం.విజ్ఞాన చంద్రికా.ఒక విజ్ఞాన పత్రిక, లక్ష్మణరావు స్థాపించిన విజ్ఞాన చంద్రికా మండలి ద్వారా ప్రచురించబడింది.

కథలు: లక్ష్మణరావు ఒక కథ రచయిత కూడా ఆయన అనేక కథలు రాసాడు, వాటిలో "కథా మంజరి"బాల కథలు"నీతి కథలు "మొనగాడు", "కొండపల్లి రాజు" ప్రసిద్ధి చెందాయి. ఈయన రచించిన కథలు కథ సాహిత్యానికి విలువైన ఆస్తిగా నిలిచాయి. ఈ కథలలో ఆయన సామాజిక నీతి హాస్య అంశాలను చిత్రీకరించడం జరిగింది.

నాటకాలు : లక్ష్మణరావు కొన్ని నాటకాలు కూడా రాసాడు, వాటిలో 'మొరటు మొనగాడు', 'గయోపాఖ్యానం', 'విశాఖ' వంటి ప్రసిద్ధి చెందిన నాటకాలురచించారు.

నవల : లక్ష్మణరావు ఒక నవలా రచయిత కూడా. ఆయన రచించిన 'గృహలక్ష్మి', 'మాయాజాలం', 'విశ్వమోహిని' వంటి నవలలు తెలుగు నవల సాహిత్యానికి చెప్పుకోదగిన సామాజిక అంశాలను జోడించి సమాజంలోని నవలా సాహిత్యానికి ఒక మార్గదర్శక నిలిచారు.

సాహితీ ప్రక్రియ లక్షణాలు : విజ్ఞాన ప్రచారం.లక్ష్మణరావు సాహిత్య ప్రక్రియ యొక్క ప్రధాన లక్షణం విజ్ఞాన ప్రచారం. ఆయన విజ్ఞాన సర్వస్వం, విజ్ఞాన చంద్రికా వంటి రచనల ద్వారా తెలుగులో విజ్ఞాన సాహిత్యాన్ని అభివృద్ధి చేసాడు.చారిత్రిక పరిశోధన: లక్ష్మణరావు ఆంధ్రుల చరిత్ర వంటి చారిత్రక రచనల ద్వారా తెలుగు చరిత్ర పరిశోధనకు కృషి చేసాడు.

సామాజిక సంస్కరణలు : లక్ష్మణరావు తన రచనల ద్వారా సామాజిక సంస్కరణలకు కూడా మద్దతు ఇచ్చాడు.

వ్యావహారిక భాష : లక్ష్మణరావు తన రచనలలో వ్యావహారిక భాషను ఉపయోగించాడు, ఇది తెలుగు సాహిత్యంలో ఒక కొత్త శకానికి నాంది పలికింది.కొమర్రాజు వెంకట లక్ష్మణరావు సాహిత్య ప్రక్రియ తెలుగు సాహిత్యంపై చాలా ప్రభావాన్ని చూపింది. ఆయన విజ్ఞాన ప్రచారం, చారిత్రక పరిశోధన, సామాజిక సంస్కరణలకు కృషి చేశాడు. తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రవేశారు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ రచయిత గా ఆయన రచించిన విజ్ఞాన చంద్రిక చరిత్రను సృష్టించింది. కొమ్మరాజు వెంకట లక్ష్మణరావు మునగాల రాజావారి ఆస్థానంలో ఆస్థాన కవి పండితుడిగా తన జీవిత ప్రస్తానాన్ని కొనసాగించిన విషయం ప్రముఖులు నేటి చరిత్ర పరిశోధకులు జితేంద్ర బాబు అనేక రచనలలో ప్రస్తావించటం జరిగింది. కొమ్మరాజు వెంకట లక్ష్మణరావు గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి నాటి సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను చాటి చెప్పుటలో ప్రముఖ పాత్ర వహించారు. నేడు మన సూర్యాపేట జిల్లా మునగాల ప్రాంతంలో కొమర్రాజు వెంకట లక్ష్మణరావు జయంతి వర్ధంతిలా వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ చారిత్రక పరిశోధకులు జితేంద్రబాబు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు ప్రభావం నాటికి నేటికి భవిష్యత్ తరాల వారికి సాహిత్య పరంగా అధ్యయన పరంగా ఒక మంచి భవిష్యత్తుని నిర్మించారు. సూర్యాపేట జిల్లా చరిత్రలో కొమర్రాజు వెంకట లక్ష్మణరావు చరిత్ర స్థిరస్థాయిగా నిలుచుకుంటుందనిలో ఎలాంటి సందేహం లేదు అని తెలియజేసుకుంటూ. నేటి యువత గ్రంథాలయాలు ప్రాధాన్యతను తెలుసుకొని అధ్యయనం కొనసాగించాల్సిన అవసరము ఆవశ్యకత ఉందని కొమర్రాజు వెంకట లక్ష్మణరావు జీవితం మనకు తెలియజేస్తుంది. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 1923 జూలై 12న ప్రముఖ సామాజిక సంఘసంస్కర్త అయిన కందుకూరి వీరేశలింగం మరణించిన గదిలోనే కొమర్రాజు వెంకట లక్ష్మణరావు మరణించారు. తెలుగు భాష సాహితి అభివృద్ధి తోపాటు తెలుగు సమాజంలో సంఘసంస్కర్తకై కృషిచేసిన ఇద్దరు ప్రముఖులు కందుకూరి వీరేశలింగం పంతులు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు ఇద్దరూ సమకాలీకులు కావడం తెలుగు భాషకి తెలుగు సమాజాన్ని విరి చేసిన కృషి మరువలేనివి.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

(జులై 12 కొమ్మరాజు వెంకట లక్ష్మణరావు వర్ధంతి సందర్భంగా..)

బావురుమంటున్న బిఆర్ఎస్!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

బిఆర్ఎస్ పరిస్థితి కడు దీనంగా తయారు అయ్యింది.బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో 39 అసెంబ్లీ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 64 స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు అయిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడ బిఆర్ఎస్ గెలువలేదు. అటు రాజ్యసభ లో నలుగురు సభ్యులు మాత్రమే బిఆర్ఎస్ కు ఉన్నారు. మొన్నటికి మొన్న బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ కేశవరావ్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరారు. రాజ్యసభ సభ్యత్వం కు కూడ రాజీనామా చేశారు. 39 మంది ఎమ్మెల్యే లలో పది మంది కి పైగా కాంగ్రెస్ లోకి వెళ్లారు. కొందరు వెళ్ళ నున్నారు. కొంత మంది బీజేపీ, కొంత మంది టీడీపీ లోనికి కూడ వస్తున్నట్లు ఆయా పార్టీ ల నేతలు బహాటంగా పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే లు టచ్ లో ఉన్నారు, అంటున్నారు. మొత్తానికి బిఆర్ఎస్ లో విచ్చలవిడి గా పార్టీ వీడి బయటకు వెళ్లి పోతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ సహా ఎవరు కూడ వెళ్లే వారిని ఆపలేని కడు దీన పరిస్థితి ఉన్నది.ఉఉఉఒంటరి కానున్నారా?ఉఉ-బిఆర్ఎస్ నేత, మాజీ సీఎం కెసిఆర్ కేవలం ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యే లతో, ఎమ్మెల్సీ, ఎంపీ లతో ఒంటరి గా మిగిలి పోతారా? అనే విధంగా పరిస్థితి కనిపించడం, ఆందోళనకరం!కెసిఆర్ కు ఇప్పుడు' కైసి కర్నీ వైసీ భర్నీ' అనే పరిస్థితి వచ్చేసింది. ఒక రకంగా అధికారం శాశ్వతం అనుకుని విర్రవీగే నాయకులకు చరిత్ర లో ఇది ఒక గుణపాఠం అనక తప్పదు. తానా షాహీ గిరి అనేది ఎంతకాలం నడువదు. నిలువదు అనేది స్పష్టం! ఇలాంటి పరిస్థితి కేసీఆర్ ఒక్కడికే రాలేదు. చరిత్రలో ఇలాంటి వాళ్ళు చాలా మందే ఉన్నారు. తెలంగాణ ఉద్యమం కు నాయకత్వం

వహించిన నేతగా కేసీఆర్ దేశంలోనే కాదు, ప్రపంచం లోనూ కొన్ని దేశాల్లో అభిమానులను సంపాదించుకున్నారు. అలాంటి కేసీఆర్ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ లో ఒక డిక్టేటర్ అవతారం ఎత్తాడు!

అతనే బ్రష్టు పట్టించాడట!

ఒక మాజీ మంత్రి హరీష్ రావ్ మినహా ఇతర కుటుంబ సభ్యుల వ్యవహారం, ఇంక్లూడింగ్ కౌన్ కిస్కాగాడు సంతోష్ రావ్ లాంటి కేసీఆర్ కు మందు గోళీలు అందించి రాజ్య సభ సభ్యుడు అయిపోయి, మొత్తంగా షాడో సీఎం గా వ్యవహారం చేసి, మరీ పాలనలో జోక్యం చేసుకుని, చాడీలు చెప్పి,అధికార యంత్రాంగం ను తన పిడికిలో పెట్టుకున్నాడు.పాలనను, అటు కేసీఆర్ ను బ్రష్టు పట్టించాడు, అనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. కొడుకు కేటీఆర్, కూతురు కవిత కన్నా ఎక్కువ అధికారం చలా యించుకున్నవాడు, జోగిని పల్లి సంతోష్ రావే, అంటారు. సంతోష్ కు తెలియకుండా ఎవరికి పదవులు కాని,కెసిఆర్ ఇంటర్వ్యూ కాని లభించేది కాదు అంటారు. ప్రభుత్వం కూలిపోయినా ఆయన ప్రత్యేకత ఆయనకు ఉండనే ఉన్నదని, ఇప్పుడు పార్టీ వీడుతున్న ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు బాహాటంగా చెప్పడం విశేషం!ఇండ్ల దుర్గం, అండ్ల దుర్గం అంటూ అన్నింటిలో తానే అన్న సంతోష్ తానే అంటే తందానే అయ్యారు కేసీఆర్ అంటారు. క్రాస్ చెక్ లేని పాలన, విపక్షాలను, మేధావులను, జర్నలిస్ట్ లను, ఒక రకంగా చెప్పాలంటే నిజం ను గౌరవించలేని మనస్తత్వం, ఎదుటి వారి పట్ల నిర్లక్ష్యం, అహం, ఇవ్వన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నిద్ర పట్టనీయని పరిస్థితి కేసీఆర్ కు, కెసిఆర్ త్రయం కు వచ్చింది.

అన్నీ ఇప్పుడే యాదికి వస్తున్నాయా!

బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు ఇతర పార్టీల, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ లోకి వలస బాట పడుతుంటే, ప్రజాస్వామ్యం, న్యాయం, అన్యాయం, చట్టం, స్పీకర్ బిఆర్ఎస్ నేతలకు గుర్తుకు రావడం ఆశ్చర్యం! ఎందుకంటే గతంలో ఇప్పటి లాగే బిఆర్ఎస్ లోకి గంప గుత్తగా అందరూ చేరినప్పుడు, చేర్చుకున్నప్పుడు జ్ఞాపకం రాలేదా? ఇవన్నీ! ఏది జరుగా లో అదే జరుగుతున్నది, దానికి ఆందోళన, గగ్గోలు ఎందుకు?రేపు చరిత్ర పునావృతం కాకుండా ఉండదు. అదే చరిత్ర! అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకోకుంటే, ఇప్పుడేమి జరుగుతుందో, రేపు అదే జరుగుతుంది, ఎల్లుండి జరుగుతుంది. ఫరక్ ఒక్కటే, అదే ఈరోజు అధికారం లో ఉన్నవాడు, రేపు ఉండడు! రేపు ఉన్నోడు ఎల్లుండి ఉంటాడా లేదా? తెలియదు! ప్రజలు భాయ్, ప్రజలు, వారికి ఉన్న తెలివి తేటలను తక్కువ అంచనా వేయవద్దు (ఎవరికి వర్తిస్తే వారికే) సీఎం రేవంత్ రెడ్డిజీ జరా జాగ్రత్త కెసిఆర్ టైం ల ఎలాగైతే ఒకే సామాజిక వర్గం కు అందలం ఎక్కించారో, ఇప్పుడు కూడ మీ పాలనలో మరో, మీ అనుకూల సామాజిక వర్గంకే అన్నీ పీఠం లు వేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వస్తున్నాయి!చెక్ చేసుకోండి! తెలంగాణ గమనిస్తున్నది!

అగ్నిప్రమాద రహిత దేశంగా నిలవాలి

మనదేశంలో అగ్ని ప్రమాదాలు ఇటీవల కాలంలో తరచుగా జరుగుచున్నవి దీనివలన ప్రజల ప్రాణాలకు మరియు ఆస్తులుకు తీవ్రమైన భరించరాని నష్టం జరుగుతున్నది కర్మాగారాలలో కార్యాలయాలలో ఎక్కడ ఎటువంటి అగ్నిప్రమాదమైన అగ్ని ప్రమాదక భద్రత నిబంధనలోని లోపాలను ఎత్తిచూపుతున్నవి. వివిధ నివేదికల గణాంకాల ప్రకారం అగ్ని ప్రమాదాల కారణంగా రోజుకు సగటున 60 నుండి 70 మరణాలు సంభవిస్తున్నాయి వీటికి కారణం ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్స్ అని విదితమవుతున్నది మరణాల రేటు లక్షల్లోని ఉంటున్నది రోజుకు దాదాపు 40 నుండి 50 అగ్ని ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది.

అనేక రకాల ఒత్తిళ్ల వలన అగ్నిమాపక భద్రతా నియమ నిబంధనలు సరిగా అమలు చేయడం లేదని నిరూపణ అవుతున్నది. నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా అగ్ని భద్రత కోసం సమగ్ర మార్గదర్శకాలను రూపొందించినది అయితే ఇవి చాలా అరుదుగా ఎక్కడో ఒకచోట ఖచ్చితంగా అమలు చేస్తున్నారు సరైన తరలింపు వ్యవస్థలు మరియు ఫైర్-సేఫ్టీ సర్టిఫికేట్‌లతో సహా ఎత్తైన భవనాల కోసం %చీడీజ% అగ్ని-భద్రతా చర్యలను తప్పనిసరి చేస్తున్నది కానీ వాస్తవ రూపంలో అనేక భవనాలకు అగ్ని భద్రతకు సంబంధించిన ప్రాథమిక నిబంధనలు అమలు చేయడం లేదు.

వివిధ అగ్ని ప్రమాద కఠినమైన నిరోధక చట్టాల నిబంధనలు ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయకపోవడం వలన పదే పదే విషాద సంఘటనలు జరుగుతున్నవి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మరియు ఇతర నియంత్రణ సంస్థలు అగ్ని ప్రమాదాల అవశ్యకత గురించి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నాయి కానీ అధికారుల అలసత్వం అవినీతి, వనరుల కొరత కారణంగా తరచుగా వీటిని పట్టించుకోవడం లేదు. దేశంలో అగ్నిమాపక సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారు ఇతర దేశాలలో అతి తక్కువ జనాభా కలిగి ఉన్న ప్రాంతాలలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది కంటే చాలా తక్కువగా ఉన్నారు.

అగ్ని ప్రమాదాలను నివారించడానికి భద్రతా నిబంధనలకు తగు సవరణలు చేయాలి మరియు కఠినంగా అమలుపరచాలి అన్ని భవనాలకు ఫైర్ సేఫ్టీ ఆడిట్‌లు తప్పనిసరి చేయాలి నిష్పాక్షికతను నిర్ధారించడానికి ఈ ఆడిట్‌లను స్వతంత్ర ఏజెన్సీలు ఏర్పాటు చేయాలి ప్రజలందరికీ అవగాహన కల్పించడానికి మరియు అత్యవసర పరిస్థితులకు సిద్ధం చేయడానికి అగ్ని భద్రతపై క్రమ శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి అగ్ని ప్రమాదాలకు అయా యజమానులను మరియు నిర్వాహకులను బాధ్యులను చేయాలి వివిధ సందర్భాలలో వివరించిన సుప్రీంకోర్టు తీర్పులను ఖచ్చితంగా అమలు చేయాలి.

అగ్నిమాపక భద్రతా సంక్షోభం తక్షణ మరియు సమగ్ర సంస్కరణలు చేయాలి అగ్ని ప్రమాదాల బాధితులకు సత్వర మరియు న్యాయమైన పరిహారం అందించడానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ రూపొందించాలి. దీర్ఘకాలంగా న్యాయస్థానాలలో పరిహారం కోసం కేసులు నడుస్తున్నందువలన బాధితులకు సరియైన న్యాయం జరగడం లేదు. అగ్ని భద్రతకు చురుకైన, కఠినమైన విధానాన్ని అవలంబించడం ద్వారా దేశంలో విషాద సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించవచ్చు ఫలితంగా ప్రజల జీవితాలను ఆస్తులను పరిరక్షించి అగ్ని ప్రమాద రహిత దేశముగా నిలవడానికి ప్రజలందరు రాజీలేని విధంగా సహకరించాలి.

దండంరాజు రాంచందర్ రావు
రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్
సింగరేణిభవన్ హైదరాబాద్
9849592958

సింగరేణి కార్మికుల బలరాం

తెలంగాణకు మణిహారం...కొంగు బంగారం సింగరేణి సంస్థ. రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. స్వరాష్ట్రంలో కేవలం ప్రభుత్వ రంగ సంస్థల్లోనే కాదు ప్రైవేట్ రంగ సంస్థలలోనూ ప్రత్యేక స్థానాన్ని చాటుకుంటుంది. ఉత్పత్తి, సంక్షేమ రంగాల్లో తనకు తానే సాటి లేరు ఎవరు పోటీ అన్నట్టుగా ఒక ప్రభుత్వ రంగ సంస్థగా అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. పలు జాతీయ అంతర్జాతీయ అవార్డులతో ఎంతో కీర్తిని చాటుకుంటున్న సంస్థను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే దిశగా క్షణం తీరికలేని పనితనం సంచలనా నిర్ణయాలతో సత్తా చాటుతున్నారు ప్రస్తుత సీ%డ%ఎండి బలరాం నాయక్. మరీ ముఖ్యంగా ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉద్యోగుల్లో సంస్థ పట్ల అంకిత భావాన్ని పెంపొందిస్తున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం సైతం సింగరేణి సంస్థ ఉత్పత్తి విషయంలో మంచి ఫలితాలను సాధించింది. గత కొన్ని ఏళ్లుగా సాధ్యం కాని ఉత్పత్తి లక్ష్య సాధన ఈసారి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. గత కొద్ది ఆర్థిక సంవత్సరాలుగా పెట్టుకున్న టార్గెట్ కు స్వల్ప తేడాలో ఉత్పత్తి సాధనలో వెనకబడినా... లాభాల విషయంలో ఉద్యోగులకు మంచి వాటాను అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ సంస్థగా నిలుస్తుంది. అలాంటి సింగరేణి సంస్థను ఈసారి 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో తన అవిశ్రామ కృషితో కీలక భూమిక పోషించారు సంస్థ సీ%డ%ఎండి బలరాం నాయక్ . ఇటు ఉద్యోగులు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే గత కొన్ని ఏళ్లుగా ఆచరణ సాధ్యం కాని ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఈసారి లాభాల వాటా విషయం లో ఉద్యోగుల్లో మరిన్ని ఆశలు చిగురించేలా చేశారు.

ఉత్పత్తి విషయం పక్కనపెడితే ముఖ్యంగా సంస్థ ఉద్యోగుల సంక్షేమ పట్ల వారి దూరదృష్టి ,తీసుకుంటున్న నిర్ణయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కేవలం సంక్షేమం ఒకటే కాదు సంస్థ కార్యకలాపాల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అవినీతికి ఆస్కారం లేకుండా కఠినంగా తీసుకునే నిర్ణయాలు సంస్థ సేవల విషయంలో ఉద్యోగులలో నమ్మకం పెంపొందిస్తున్నాయి. ఎవరైనా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే సంస్థ పరంగా వారికి అందించే బెనిఫిట్స్ తో పాటు వారికి బ్యాంకుల ద్వారా కూడా పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందేలాగా ప్రత్యేకంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల యాజమాన్యాలతో మాట్లాడి బలరాం గారు తీసుకున్న నిర్ణయం ఒక సంచలనంగా మారింది . యూనియన్ బ్యాంక్ , లేదా ఎస్ బి ఐ బ్యాంకు ఇతర బ్యాంకుల్లో సాలరీ అకౌంట్ కలిగి ఏటీఎం కలిగిన ప్రమాదవశాత్తు ఎవరైనా ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు దాదాపుగా కోటి రూపాయలు నష్టపరిహారం అందించటం...అందుకు బ్యాంకు యాజమాన్యాలను ఒప్పించడంలో వారి కృషి అభినందనీయం.

గత ప్రభుత్వంలో ప్రారంభమై కొనసాగుతున్న వారసత్వ ఉద్యోగాల ప్రక్రియ సంబంధించి మెడికల్ బోర్డు వ్యవహారం అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటుంది. పెద్ద ఎత్తున ఫరీవికార్లు ఫైరవీకారులు అమాయక కార్మికుల నుండి లక్షలు వసూలు చేసి మోసం చేసిన కేసులు ఎన్నో నమోదయ్యాయి. అలాంటి పరిస్థితుల నుండి ఇప్పుడు ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా నిష్పక్షపాతంగా బోర్డు సాగేలాగా వారు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ ఎంతోమందికి వారి కుటుంబ వారికి పిల్లలకు ఉద్యోగం కల్పనకు దోహదం చేస్తుంది. పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహణకు కృషి చేయడమే కాకుండా ఏకంగా అవినీతికి ఆస్కారం లేకుండా నిష్పక్షపాతంగా బోర్డు సాగే లాగా చూడాలని ఏసీబీకే ఫిర్యాదు చేయడం సంచలనంగా మారడమే కాక ఇప్పటివరకు ఉద్యోగుల్లో నెలకొన్న అనుమానాలు చేరిపివేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ పట్ల ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంపొందించింది.

కేవలం సంస్థ ఆర్థిక పరిపుష్టి ఉద్యోగుల సంక్షేమ కాదు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సంక్షేమానికి కూడా ప్రభుత్వ సహకారంతో పెద్దపీట వేస్తున్నారు ముఖ్యంగా ఉద్యోగుల పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నూతనంగా చేరిన 15 వేలకు పైగా యువ కార్మికుల పిల్లలకు ధాన్యమైన విద్య అందించేలా నాణ్యమైన విద్య అందించేలా స్వయంగా తానే రంగంలోకి దిగారు కేంద్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక చర్చలు జరిపి ఇప్పటికే ఉన్న సింగరేణి స్కూల్లకు తోడుగా జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సీబీఎస్ఈ పాఠశాలలను ప్రత్యేకంగా సింగరేణి ప్రాంతాల్లో ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. దీని పట్ల ఇప్పటికే ఉద్యోగులు , వారి కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఇప్పటికే వైద్యం విషయంలో స్థానికంగా డిస్పెన్సరీలు, రీజనల్ హాస్పిటల్, ఏరియా ఆస్పత్రులు ఉండగా....మెరుగైన వైద్యం కోసం హైదరబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రులకు ఖర్చంతా భరిస్తూ రెఫరల్ చేస్తూ కార్మికుల ఆరోగ్య భద్రతకు ఖర్చుకు వెనుకాడకుండా ఏటేటా వందల కోట్లు ఖర్చు చేస్తుంది. వాటికి అదనంగా సింగరేణి ఆసుపత్రులో మెరుగైన వసతులు ఏర్పాటు చెయ్యటమే కాదు ప్రత్యేకంగా కార్పొరేట్ స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఏర్పాటు దిశగా చర్యలు ముమ్మరం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం, పెద్దసంఖ్యలో సింగరేణి ప్రాంతంలో గెలిచిన అధికార పార్టీ ఎంఎల్ఏ లు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో ఎప్పటికప్పుడు సంస్థ ఉన్నతి , సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తున్న బలరాం నాయక్ నాయకత్వంలో సింగరేణి జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో అగ్రగామిగా వెలుగొందడం తథ్యం...

జై సింగరేణి జై జై సింగరేణి

ప్రదీప్ రావు ఎరబెల్లి
సింగరేణి ఉద్యోగి
9966089696

బోనం ఎత్తిన తెలంగాణ

మహానగరంలో మహంకాళికి బోనాలు
భాగ్యనగరంలో బల్కంపేట బోనాలు
బోనమెత్తిన భాగ్యనగరం
ఆషాడంలో హైదరాబాదులో బోనాలు
డప్పులతోదరువు తో దండిగా పూజలు!!
సికింద్రాబాద్ లో శివసత్తులఆట పాటలు
పసుపు కుంకుమతో తల్లి కి పూజలు
గ్రామ గ్రామాన ఘనంగా బోనాలు
సాక పెట్టి సంతోషంగా ఉండాలని
కోరే భక్తులు
బైండ్ల ల్లో ఆటపాటలు!!
తల్లికి పల్లె పల్లెనా పట్నాలు
సబ్బండ వర్గాలు జరుపుకునే పండుగ
పోతరాజుల కొరడాలు
తీన్మార్ దరువుల గనాలు
మహంకాళి బోనాలు!!

దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294

ముద్దు ముద్దు..! వద్దు వద్దు..!!

ముద్దు ముద్దు...
పాలలా
పొంగే మనసు...
వద్దు వద్దు...
ఒక్కదెబ్బకు
కృంగే మనసు...
కుమిలే మనసు...
విరిగే మనసు...
విలపించే మనసు...
ముద్దు ముద్దు...
ప్రేమించే మనసు...
దీవించే మనసు...
వద్దు వద్దు...
ద్వేషించే మనసు...
విభజించే మనసు...
విషం చిమ్మే మనసు...
ముద్దు ముద్దు...
ఆశలు చిగురించే మనసు...
వెన్నెలలా ప్రకాశించే మనసు...
కుసుమంలా వికసించే మనసు...
వేకువ కిరణంలా వెలిగే మనసు...

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

ఎవరికి ఏ హక్కుంది...?

శ్రమించే వాడికే...
శపించే హక్కుంది
శ్రమ దోపిడి చేస్తే...
ప్రాణాలర్పించేలా
ప్రేమించిన వాడికే...
ప్రాణాలు తీసే హక్కుంది
నమ్మించి నట్టేట ముంచితే...
దుక్కి దున్నినోడికే...
విత్తు నాటినోడికే...
నారు పోసినోడికే...
నీరు పెట్టినోడికే...
పండిన పంటను నూర్చే హక్కుంది
రేయింబవళ్ళు రెక్కల్ ముక్కల్ జేసి
రక్తాన్ని స్వేదంగా చిందించినందుకే...
అడగక ఇచ్చినోడికే...
అడగకుండా పుచ్చుకునే హక్కుంది
ఆపద్భాంధవుడే ఆపదలో చిక్కుకుంటే...
ఆశించేవాడికే...
శాసించే హక్కుంది...
పాలకుల పాపం పండితే...
రాజ్యకాంక్షతో....రాక్షస పాలన
సాగిస్తే...
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే
కూలదోస్తే...

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

7528.45 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఖరారు

- 2024-2025 ఏడాదికి అమలు
- బ్యాంకర్లు లక్ష్యాన్ని సాధించాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

వికారాబాద్ జిల్లా జులై 10 బ్యూరో (జనం సాక్షి):

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం 7528.45 కోట్లు నిర్దేశించమని, బ్యాంకర్లు తమ లక్ష్యాలను సాధించే లా కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టర్ చాంబర్‌లో బ్యాంకర్లతో రుణాల లక్ష్య సాధన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను 7528.45 కోట్లు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లకు ఆదేశించారు. పంట ఋణం క్రింద 3434.23 కోట్లు, ఇతర వ్యవసాయ రంగానికి 725.51 కోట్లు ,అనుబంధ, చిన్న, మధ్య తరహ పరిశ్రమలకు 565.05 కోట్లు , విద్యా, గృహ నిర్మాణం , ఇతర రంగాలకు 2803.66 కోట్లు రుణ లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర ములో వరి పంట రుణ పరిమితి ఎకరాకు రూ 45 వేలు,

పత్తి పంటకు రూ 46 వేలు, కందులు ఎకరాకు రూ 24 వేలు నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక బుక్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, నాబార్డు డిడిఏం అఖీల్, ఆర్‌బిఐ ఎల్‌డిఓ గోమతి పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్- నిషేధిత గుట్కా స్వాధీనం
వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడి

వికారాబాద్ జిల్లా జులై 11 బ్యూరో (జనం సాక్షి):

అక్రమంగా తరలిస్తున్నా పిడిఎస్ రైస్ మరియు గుట్కా వ్యాపారులపైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడిచేసి పట్టుకున్నట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7.5 లక్షల విలువైన ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ రైస్‌ను తరలిస్తున్నా వ్యాపారులపైన అధికారులు దాడి చేసి 14.4 క్వింటల్స్‌ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. గుట్కా వ్యాపారాల పైన తాండూర్ పోలీస్ స్టేషన్‌లో మరియు అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న వారిపైన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని

అని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎవరైనా పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలించిన, పిడిఎస్ రైస్‌తో వ్యాపారం చేసిన, ప్రభుత్వ నిషేధిత గుట్కా వ్యాపారం చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన టాస్క్ ఫోర్స్ అధికారులతో దాడులు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

అసైన్డ్ అయినా..సర్కారుదైనా

అమీన్‌పూర్‌లో 'అక్రమాలకు' అనుమతులు పక్కా..!?

- డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లుంటే చాలు.. దేనికైనా ఓకే
- డీఆర్‌ఓ కస్టడీ, కోర్టు పరిధిలో ఉన్నా ఏం కాదు..
- నిబంధనలకు నీళ్లొదులుతున్న టౌన్‌ప్లానింగ్ శాఖ
- హెచ్ఎండీఏ పార్క్ స్థలాల్లో అక్రమంగా ఇండ్ల కట్టడాలు
- ఫిర్యాదు వెళ్లినా పక్కచూపులు చూస్తున్న మున్సిపల్ కమిషనర్

నేడు ఇలా.. అమీన్‌పూర్ అసైన్డ్ భూమి సర్వే నంబర్ 740లో బహుళ అంతస్థులు

అమీన్‌పూర్, జూలై 11 (జనంసాక్షి)

అది అసైన్డ్ ల్యాండా..? లేక సర్కారు భూమినా..? అయినా ఏం ఫర్వాలేదు, మీరు నిర్మాణాలు చేయదలిస్తే అనుమతులు వాటంతటవే వచ్చేస్తాయ్..! పక్కనున్న పట్టా సర్వే నెంబర్లు పెట్టుకుని డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు ఉంటే చాలు.. దేనికైనా మీకు మార్గం సుగమమే. పార్క్ స్థలాల్లో ఇండ్లు నిర్మిస్తున్నా, వాటిపై రాతపూర్వక ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకునే నాథుడే లేడు. స్థానిక నేతల ఒత్తిడో లేక లాలూచీ వ్యవహారమోగానీ అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దే లేకుండాపోయింది. చివరకు డీఆర్‌ఓ కస్టడీలో, కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ సదరు భూములకు ఉన్నతాధికారులు పర్మిషన్లు జారీచేస్తుండటం 'అక్రమార్కులకు' పండగలా మారింది.

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో తవ్వేకొద్దీ అనుమతుల కుంభకోణాలు వెలుగుచూస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 740లోని అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేస్తే.. వాటికి మున్సిపల్ టౌన్ ప్లానర్ అనుమతులివ్వడం సర్వత్రా నివ్వెరపరుస్తోంది. అయితే రెవెన్యూ అధికారులపై సదరు నిర్మాణదారుడు కంటెంప్ట్ కేసు వేసినా అక్రమార్కుల మీద చర్యలు చేపట్టే పరిస్థితి లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వాస్తవానికి మున్సిపల్ అధికారుల తప్పిదంతో అసైన్డ్ భూముల్లో ఇచ్చిన పర్మిషన్లు రివోకేషన్ చేసి అక్రమ నిర్మాణాలు తొలగించి స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించాలి. అసైన్డ్ భూములను మండల రెవిన్యూ ఆఫీసర్ స్వాధీనం చేసుకోవాలి. కానీ చేతి'వాటా'లకు అలవాటుపడిన మున్సిపల్ యంత్రాంగం అసైన్డ్ భూములు, ప్రభుత్వ జాగాలకు పర్మిషన్లు ఇస్తుండటం అనేక విమర్శలకు దారితీస్తోంది. దీన్ని కట్టడి చేస్తే యాభై శాతం అక్రమ కట్టడాలను, అసైన్డ్, ప్రభుత్వ భూములను కాపాడుకునే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు స్పందించి కోట్ల విలువ గల ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, అక్రమంగా నిర్మించే వారిపై కఠిన చర్యలకు శ్రీకారం చుట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాడు అలా.. అసైన్డ్ భూమి 740 సర్వే నంబర్‌లో గతంలో అక్రమ కట్టడాలను కూల్చిన రెవిన్యూ సిబ్బంది

చక్రపురి కాలనీలో చెదిరిపోతున్న పార్క్ స్థలాలు

హెచ్ఎండీఏ అనుమతులున్న లేఔట్‌లోని పార్క్ స్థల్లాల్లో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ అంతా గప్‌చుప్‌గా ఉంది. పార్క్ స్థలం కబ్జా అవుతున్నా నిమ్మకునీరెత్తినట్టు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. పార్క్ స్థలంలో నిర్మించిన నాలుగు ఇండ్లపై చర్యలకు వెనుకాడుతున్న పరిస్థితి. పైగా పూర్తవగానే ఇంటినెంబర్లు జారీచేసి రిజిస్ట్రేషన్లకు పురమాయించిన వైనం వాళ్ల పక్కా ప్రణాళికలను తెలియజేస్తోంది. స్థానిక నేతల మద్దతుతో అక్రమ కట్టడాలను కన్నెత్తిచూడని అధికారులు.. ఇకనైనా నిద్రమత్తు వీడి పార్కును వారి చెరనుంచి విడిపించాలని కాలనీవాసులు విన్నవిస్తున్నారు.

అమీన్‌పూర్ హెచ్ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్‌లోని పార్క్ స్థలంలో అక్రమ నిర్మాణాలు

పరిశోధనలు సమాజానికి ఉపయోగపడితేనే గుర్తింపు

మొయినాబాద్,11(జనం సాక్షి):

పరిశోధనలు సమాజంలో ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నప్పుడే వాటిని గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సిహెచ్. పురుషోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో పిఎల్ నర్సింహ్మమూర్తి వాణిజ్యం, వ్యాపార నిర్వహణ బ్యాంకింగ్ ఏ సెలక్ట్ స్టడీ అనే అంశంపై వాణిజ్యం, వ్యాపార నిర్వహణ విభాగపు అధిపతి ప్రొఫెసర్ రాజేందర్ పర్యవేక్షణలో పిఎల్ నర్సింహ్మమూర్తి పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నర్సింహ్మమూర్తికి యూనివర్సిటీలో డాక్టరేట్ లభించడంతో యూనివర్సిటీ కులపతి డాక్టర్ సిహెచ్‌వి పురుషోత్తం రెడ్డి అభినం దించారు. నర్సింహ్మమూర్తికి డాక్టరేట్ ప్రధానం చేసి మాట్లాడుతూ పరిశోధనలు నిర్వహించే వారు

సమాజానికి ఉపయోగపడితేనే వాటికి గుర్తింపుతో పాటు మీకు మంచి పేరు లభిస్తుందన్నారు. ఈ యూనివర్సిటీలో ఎంతో మంది పరిశోధనలు నిర్వహిస్తున్నారని మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో పరిశోధనలు ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ కిష్టఫర్, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, ప్రతాప్, రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన వైద్య బృందం

- విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ఆరా
- అంటూ వ్యాధులపై హాస్టల్ సిబ్బందికి పరీక్షలు
- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్

వికారాబాద్‌జిల్లా

జూలై 11 బ్యూరో (జనం సాక్షి):

వికారాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీలో గల కేజీబీవీ పాఠశాలను వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్ వైద్య బృందంతో సందర్శించారు. పాఠశాల మరియు కళాశాలలోని వంటశాల, భోజనశాల మరియు నీటి సరఫరా పైపులైన్లను పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ హాస్టల్ విద్యార్థులకు సంక్రమిస్తున్న అంటువ్యాధులను నివారించడానికి జిల్లాలోని అన్ని హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు ఫుడ్ హ్యాండ్లర్స్ కు ఏవైనా

అంటువ్యాధులు ఉన్నావేమో గుర్తించడం కోసం హెల్త్ స్క్రీనింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైనది. ఈ స్క్రీనింగ్ ద్వారా సిబ్బందికి ఏవైనా వ్యాధులు ఉన్నట్లయితే వారికి తగు చికిత్స అందించి ప్రాథమిక దశలోనే వ్యాధిని నివారించడమే కాకుండా వీరి నుండి విద్యార్థులకు కూడా సంక్రమించకుండా జాగ్రత్త పడిన వాళ్ళము అవుతాము కాబట్టి హాస్టల్లో మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించవ లసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- అర్హులైన బీసీ విద్యార్థులందరికి పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలి
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్

ఖైరతాబాద్, జూలై 11 (జనం సాక్షి) :

గత నాలుగు ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయి దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా పేరుకు పోయి ఉన్నాయని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. ఆ బకాయిలను గత ప్రభుత్వం సకాలంలో విద్యాసంస్థలకు అందజేయకపోవడం వల్ల అనేక విద్యాసంస్థలలో చదువుకునే బీసీ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు సహకరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. అదేవిధంగా బీసీ విద్యార్థులు ఈఏపీసీఈటీ ద్వారా అర్హత సాధించిన, అనేక పోటీ పరీక్షల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో ఎంపికైన విద్యార్థులందరికీ అర్హులైన బీసీ విద్యార్థులందరికీ కూడా ప్రభుత్వమే పూర్తిస్థాయి ఫీజులు చెల్లించాలని, బీసీ విద్యార్థు లకు 10 వేల ర్యాంక్ క్యాప్ పద్ధతిని ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ విద్యార్థులు చదువు కోవడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు తగిన చర్యలు చేపట్టండి

అధికారులకు జెడ్సి ఉపేందర్ రెడ్డి పిలుపు

శేరిలింగంపల్లి, జూలై 11 (జనంసాక్షి) :

వర్షాకాలం వచ్చిందంటేనే దోమల స్వైర విహారానికి తెరలేస్తుందని, మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధుల విస్తరణకు ఆస్కారం ఏర్పడుతుందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జెడ్సి కార్యాలయంలో ఆయన అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్సి మాట్లాడుతూ శేరిలింగంపల్లి, చందానగర్, ఆర్‌సి పురం సర్కిళ్ల పరిధిలో డెంగ్యూ వ్యాధి విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా కనిపిస్తున్నాయని, ప్రధానంగా డెంగ్యూ వ్యాధిని వ్యాప్తి చేసే దోమల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. డెంగ్యూ వ్యాధి

విస్తరణ, దోమల వ్యాప్తి, పరిసరాల పరిశుభ్రత, దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు తదితర కీలకమైన అంశాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించడానికి వీలైనన్ని మార్గాలను అన్వేషించడంతోపాటు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ఆయా కాలనీలో ప్రజలకు తప్పకుండా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని జెడ్సి ఆదేశించారు. సెల్లార్లు, వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, మురికి కాలువలు, గుర్రపు డెక్క, మురుగు చెత్త, వాహనాల టైర్లు, పాడుబడిన బకెట్లు తదితర ప్రత్యేక ప్రదేశాలను గుర్తించి వాటిలో ఎంటమాలజీ సిబ్బందిచే రసాయనాలను స్ప్రే చేయించి వాటి నివారణకు చేయాలని జెడ్సి సూచించారు. వర్షాకాలం సీజన్ ముగిసే వరకు వివిధ వ్యాధుల పట్ల శానిటేషన్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని, ప్రధానంగా డెంగ్యూ మలేరియా వ్యాధి విస్తరణపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని జెడ్ సి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాసరికిల్ల ఉప కమిషనర్లు రజనీకాంత్ రెడ్డి, వంశీకృష్ణ, సురేష్ నాయక్, వైద్యాధికారులు, డిపిఓలు, ఎండమాలజీ విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టండి

ఎమ్మెల్యే అరికెపూడికి వినతి

శేరిలింగంపల్లి, జూలై 11 (జనంసాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి కృష్ణానగర్, న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో కమ్యూనిటీ హాల్ లో నిర్మాణం అవసరం ఉందని, ఎమ్మెల్యే తర్వాత అవి వీలైనంత త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని ఆయా కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కృష్ణానగర్ కాలనీ, న్యూ సైబర్ వ్యాలీ కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని, తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని భరోసాను వ్యక్తంచేశారు. రెండు కాలనీలకు సంయుక్తంగా ఉపయోగపడే విధంగా, అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో కమ్యూనిటీ హాల్ నిర్మించే విధంగా తగిన ప్రణాళికలు సిద్ధంచేసి అధికారుల ద్వారా వాటి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. రెండు కాలనీల ప్రతినిధులు ఏకతాటి పైకి వచ్చి ఉమ్మడి బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టడం అభినందించదగ్గ విషయం అన్నారు. కృష్ణా నగర్ కాలనీ, సైబర్ వ్యాలీ కాలనీ పరిధిలో నెలకొన్న ఇతరత్రా సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి సైతం కృషి చేస్తాననిఎమ్మెల్యే వారికి హామీని ఇచ్చారు. మాదాపూర్ డివిజన్ తోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు తప్పకుండా కృషి చేస్తానని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా... తనను సంప్రదిస్తే తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు నరసింగరావు, వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, వీరభద్ర, సత్యనారాయణ, అశోక్ పాత్రో, ఫణి రాజు, చలమకురి, కృష్ణారావు, మంగేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకై ప్రత్యేక బస్సులు నడపాలి

ఏబివిపి చేవెళ్ల నగర కార్యదర్శి కుర్వ మహిపాల్

చేవెళ్ల,జూలై 11 (జనంసాక్షి)

విద్యార్థులకై ప్రత్యేక బస్సులు నడపాలని ఏబివిపి చేవెళ్ల నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి, వికారాబాద్ డిపో చేవెళ్ల బస్సు స్టాండ్ కంట్రోలర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ...కొత్త ప్రభుత్వము అవసరాల కొరకు స్వార్థం కొరకు కేటాయించిన స్కీముల కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురి కావస్తుందన్నారు. ఎందుకు అంటే చేవెళ్ల మండలంలోని గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు వేలాది మంది చదువుకోవడానికి వస్తుంటారు. నెలల వారిగా ఆర్టీసీ డిపార్ట్మెంట్ కి బస్సు పాసుల డబ్బులను చెల్లించినప్పటికీ విద్యార్థులు అధిక సంఖ్య బస్సులలో ఉండటం వల్ల ఎక్కలేని పరిస్థితి, కాబట్టి విద్యార్థులు రాత్రులు కూడా బస్సుల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పాఠశాలలకు, కళాశాలకు సమయానికి వెళ్లె పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చేవెళ్ల నుండి శంకర్పల్లి మరియు వికారాబాద్ బస్సుల సంఖ్యను పెంచాలని అన్నారు. విద్యార్థుల కొరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సులను విద్యార్థులకు మాత్రమే కేటాయించాలని, ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులకు అధిక బస్సులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ వారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున విద్యార్థులు రోడ్డెక్కే ఆందోళన నిర్వహించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, రాఘవేందర్, కిషోర్, ప్రేమ్, నితీష్, శ్రీకాంత్, హఫీజ్, మోహన్, ప్రనెయ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 జూలై 2024

అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి

నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1659.28 కోట్ల మంజూరీకి ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో జులై 11 (జనంసాక్షి)

రాష్ట్రస్థాయిలో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన రూ. 1659.28 కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అందజేశారు.నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి బుద్ధారం కుడి, ఎడమ, మరియు జాగీర్లర్ కెనాల్లకు లింకు కెనాల నిర్మాణం కోసం రూ. 150 కోట్లు.మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లోని ప్యాకేజ్ 29 కు సంబంధించిన డి5 డి8 కెనాల్లా విస్తరణ కోసం. రూ.120 కోట్లు.ఖిల్లా గణపురం మండలం ఎర్రగట్టు రిజర్వాయర్ నిర్మాణం కు రూ. 90కోట్లు, పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్ దేవుని చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.50 కోట్లు,బుద్ధారం రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ. 40 కోట్లతో పాటు తదితర కెనాల్, చెక్ డాం, చెరువుల పునరుద్ధరణ, పాటు కాలువ ఏర్పాట్లు, మినీ లిఫ్టు తదితరాలను నిర్మించేందుకు ఆయన ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందజేశారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలో విద్యాశాఖ పరంగా పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 618.98 కోట్లు కళాశాలల భవన నిర్మాణాలు ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు, ప్రహరీల నిర్మాణాలతో పాటు అనుసంధాన వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు సంబంధించి రూ. 160 కోట్లు.నియోజకవర్గ

పరిధిలోని పలు పాఠశాలల అవస్థాపన సౌకర్యాల ఏర్పాటు కోసం రూ. 55.27 కోట్లు,వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం రూ 90కోట్లు.రెసిడెన్షియల్ పాఠశాలల భవన సముదాయాల నిర్మాణాల కోసం, మండల కేంద్రాలలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు కోసం రూ. 232 కోట్లు. పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం 25.94 కోట్లు ప్రతిపదలతో పాటు టీచర్ ట్రైనింగ్ సెంటర్, పుస్తకాల నిల్వ గోదాం, సైన్స్ మ్యూజియం, బీసీ ఎస్టీ ఎస్సీ స్టడీ సర్కిల్స్, గోపాల్పేట, ఖిల్లా ఘనపురం, మండల కేంద్రాలలో కాలేజీలో ఏర్పాటు తోపాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు.

నియోజకవర్గంలో వైద్యశాఖ అభివృద్ధి కోసం రూ 325.60 కోట్లు

వనపర్తి జిల్లా కేంద్రంలో గల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతీకరణ కోసం రూ. 252 కోట్లు ,పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11.20 కోట్లు,నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో పల్లె ధావకానల ఏర్పాటు కోసం రూ.10.40 కోట్లు ఆయుష్ ఆసుపత్రి మరియు కళాశాలల నిర్మాణం కోసం రూ.20 కోట్లు,ఎమ్ ఆర్ ఈ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.12 కోట్లు, మండల స్థాయిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, కమ్యూనిటీ హెల్త్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ఆక్సిజన్ యూనిట్ల ఏర్పాటు కోసం సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అందజేశారు.నియోజకవర్గ పరిధిలో పశు వైద్యాన్ని సైతం బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే దూర దృష్టి సారించారు. జంతు రోగనిర్ధారణ పరీక్ష కేంద్రంతో పాటు పలు ఉప కేంద్రాల ఏర్పాటు కోసం రూ. 4.22 కోట్ల ప్రతిపాదనను, నియోజకవర్గ పరిధిలో రోడ్లు భవనాల నిర్మాణాలతో పాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.100.90 కోట్ల ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల డాక్టర్ రాజేష్ రెడ్డి

బిజినేపల్లి జూలై 11 (జనం సాక్షి)

టిజిఎస్ఆర్టిసి ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నిర్వహించే సేవా కార్యక్రమాలలో తాను ముందుంటానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలం పాలెం గ్రామంలో టిజిఎస్ఆర్టిసి ఉద్యోగులకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు దంత వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు ఉంటే తాను సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి కొద్దిగా దూరం కావలసి వచ్చిందని ఎప్పుడూ ఎలాంటి సేవలు అవసరం ఉన్న తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. రీజియన్ పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ,వనపర్తి ఐదు డిపోలకు సంబంధించిన ఉద్యోగులు ఈ వైద్యశాలలో సేవలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీదేవి, డీఎం దేవరాజు, డాక్టర్ శైలజ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్. రాంచందర్ మస్కూరి బంగారయ్య, అమృత్ రెడ్డి. దాసర్ల సైదులు. రాగి మధుసూదన్ రెడ్డి, నజీర్. పండ్లపాష. వాళ్యనాయక్. భగవంతు గౌడ్ ,రామకృష్ణ ముదిరాజ్, అల్లిపూర్ వెంకటస్వామి, గంగనమోని తిరుపతయ్య, గోవిందు నాయక్, సల్కార్పెట్ మాజీ ఎంపిటిసి అంజి, గుడ్ల సర్వ బాలస్వామి, కారుకొండ మాజీ సర్పంచ్ బాలరాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

- ప్రతి మొక్కను పసిపిల్లాడిల కాపాడుకోవాలి
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో జులై11(జనంసాక్షి)

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, లక్షల సంఖ్యలో మొక్కలు నాటడంపై పెట్టిన దృష్టిని వాటిని సంరక్షించే చర్యలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులోనే ఫారెస్ట్ స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులలోఇండ్ల వద్ద పంట పొలాల్లో వీలున్నప్పుడల్లా మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు. అధికారులు వారం వారం మొక్కల సంరక్షణపై రివ్యూ సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనను మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సవాయి గూడెం గ్రామ ప్రత్యేకాధికారి నితిష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల..కోర్టు సాకారం

- మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- మఖ్తల్ అభివృద్ధికై ప్రాణాలిచ్చేందుకు సైతం సిద్ధం
- మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ జూలై 11 (జనంసాక్షి)

మఖ్తల్ అభివృద్ధికోసం క్షణమైనా ఆలోచించకుండా ప్రాణాలిచ్చేందుకు సైతం ఏమాత్రం వెనుకాడనని, మఖ్తల్ అభివృద్ధే తన అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. దశాబ్దాలపాటు మఖ్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని, అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో స్థానికుడైన తనను ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా మఖ్తల్ అభివృద్ధి కోసం రోజుకు 18గంటలు కష్టపడుతున్నానని, జీవితాంతం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మఖ్తల్ పట్టణ వాసుల దశాబ్దాల కల అయిన కోర్టును మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ వాసులందరి తరపున ధన్యవాదాలు చెబుతున్నట్టు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో కోర్టు కోసం సీఎం రేవంత్ ను అడిగిన వారం రోజుల్లోనే అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ స్పెషల్ సిఎస్ దగ్గరకు వెళ్లి త్వరగా కోర్టు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమని అన్నారు. కృష్ణ మండలంలోని సరిహద్దు గ్రామాల ప్రజలు కోర్టు కోసం నారాయణపేటకు వెళ్లి రావాలంటే 140 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి ఉంటుందని.. కోర్టు ఆవశ్యకతను సీఎంకు వివరించగానే మంజూరు చేశారని తెలిపారు. అతి త్వరలో కోర్టును ప్రారంభించుకుందామని, దీంతోపాటు పశువుల సంత కోసం ఆరు ఎకరాల స్థలం, డిగ్రీ కళాశాల కోసం శాశ్వత భవనం ఇలా మఖ్తల్ నియోజవర్గంలో అత్యవసరమైన 28 పనులను క్రమ పద్ధతిలో పరిష్కరించుకుంటూ వెళ్దామని వాకిటి శ్రీహరి తెలిపారు. నర్వ, అమరచింతలో ఇంటర్ కాలేజీల ఏర్పాటుతోపాటు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పీహెచ్ సీలలో వైద్యుల నియామకం, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు అందించడంతో పాటు పాఠశాలలు ప్రారంభమైన రోజునే పుస్తకాలు, యూనిఫాంలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కారుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో రుణమాఫీతోపాటు ఇతర అన్ని హామీలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్ , గణేష్ కుమార్, రవికుమార్, అయుబ్ ఖాన్, గోలపల్లి నారాయణ, తులసిరాజు, కట్టా వెంకటేశ్, బోయ వెంకటేశ్, శేఖర్ గౌడ్, ఫయాజ్, నూరుద్దీన్, లాలా, నాగరాజు, కావలి రాజేందర్, ఓబ్లేశ్, చందాపూర్ వెంకట్రాములు, గుంతలి రవి, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు,తల్లిదండ్రులు గర్వపడేలా చదవాలి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఎలా విద్యా బోధన చేస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదిలో ఈసారి 100 శాతం ఫలితాలు సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్ని స్క్రీన్స్ వచ్చాయని అడగగా 320 స్క్రీన్స్ వచ్చాయని ప్రత్యేక అధికారి తెలిపారు. స్క్రీన్ లో ఎన్ని లెసన్స్ ఉన్నాయి వాటిలో అర్థం కానివి ఏవైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. అలాగే ఎన్ సీసీ సెలక్షన్ విధానం, విద్యార్థుల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో కలెక్టర్ హాజరై కాంప్లెక్స్ ఉద్దేశం గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్ని స్కూల్ కాంప్లెక్స్ ఉన్నాయని అడిగారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యాబోధనలో తొలిమెట్టు కార్యక్రమం ఎలా నడుస్తుందని అడిగారు.ఈ కార్యక్రమంలో డిఈవో. ఘని, ఎస్వో శ్రీనివాస్ తహసీల్దార్, అధికారులు పాఠశాల హెడ్మాస్టర్ తదితరులు ఉన్నారు.

బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో జులై11 (జనంసాక్షి)

జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్, పోక్సో కేసులపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ మష్కాన్ బృందాల ద్వారా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. హోటళ్ళు, కిరానం షాపులు, ఇటుక భట్టి, పత్తి చేలల్లో ఎక్కడైనా బడి ఈడు పిల్లలు పని చేస్తూ ఉంటే రెస్క్యూ చేయాలని సూచించారు. పిల్లల చేత ఎక్కడైనా వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు తెలిస్తే కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెస్క్యూ చేసిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను విద్యా సంస్థలలో చేర్పించాలని సూచించారు. చైల్డ్ కేర్ సెంటర్లలో దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోక్సో కేసులపై చర్చిస్తూ బాధితులకు నిబంధనల ప్రకారం అందాల్సిన పరిహారం సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, విద్యా శాఖ నుండి ఏడి. నరహరి, హెల్త్ నుండి పరిమళ, ఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, డీసీపీఓ రాంబాబు, సిడబ్ల్యూసి మెంబర్ వనజ కుమారి, పోలీస్ శాఖ నుండి రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను పాటించి అధిక దిగుబడి పొందాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

వ్యవసాయంలో రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం వ్యవసాయ శాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చిన్నజట్రం గ్రామంలో శివరాజ్ అనే రైతు యొక్క క్షేత్రాన్ని సందర్శించి ఆయన సాగు చేస్తున్న వివిధ పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు, అందులో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై అందించిన జీలుగ (పచ్చిరొట్ట) పంటను పరిశీలించారు. అదేవిధంగా దాని వల్ల కలిగే ప్రయోజనాలను రైతులని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అదే గ్రామ శివారులో అదే గ్రామంలో శివారులో పత్తి, కంది, పెసర అంతర పంటలను పరిశీలించి వాటి వివరాలని జిల్లా వ్యవసాయధికారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రత్తి, వరి కొనుగోలు కేంద్రాల పనితీరులు కూడా రైతుల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కలెక్టర్ ధన్వాడ మండలంలోని రామలింగేశ్వర ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈపాస్ మిషన్ ద్వారా

ఎరువులు అమ్ముతున్నారా లేదా అన్న విషయాన్ని షాప్ యజమానితో అదేవిధంగా రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణంలో రిజిస్టర్‌లు, స్టాక్ వివరాలు పరిశీలించారు. అదేవిధంగా గోదాంలో ఉన్న సరుకు వివరాలు కూడా కలెక్టర్ పర్యటించి స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారులు శరత్ చంద్ర, శివకుమార్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధాకర్, సైమల్ మరియు రైతులు పాల్గొన్నారు.

విష జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, డయోరియా, విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి , అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, విద్యా శాఖ, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వా ఆపరేషన్ , ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. దోమలు వృద్ధి చెందే ప్రాంతాలు గుర్తించేందుకు ఇంటింటి కి తిరిగి పరిశీలించి ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. డయేరియా వ్యాధి రాకుండా వేడి చేసి చల్లారిన నీరు తాగాలని, ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో, అంగన్ వాడి సెంటర్ లలో పిల్లలకు, విద్యార్థులకు హ్యాండ్ వాష్, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు, ఫ్రిడ్జ్, టైర్లు, కొబ్బరి బోండాలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాల్లోని పిల్లలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించడంతోపటు, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు డయెరియా వ్యాధి రాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందని, డయోరియా చికిత్స మరియు నివారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి ప్రచార సమీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, సురక్షితమైన తాగునీరు మరియు శుభ్రమైన టాయిలెట్స్ నీట్ మరియు క్లీన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఇఓ రవీందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ , వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేవరకద్ర నియోజకవర్గం లోని మూసాపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం వన మహోత్సవంలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి అని ఆయన సూచించారు . మొక్కలు భవిష్యత్ తరాలకు, మానవాళికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం రైతు వేదిక వద్ద పదవి విరమణ పొందిన ప్రజా ప్రతినిధులను (జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కో ఆప్షన్) ఆయన ఘనంగా సన్మానించారు. తదనంతరం వేముల స్టేజ్ వద్ద మహిళా సంఘాలకు సంబంధించిన ఆదర్శ భవనాన్ని ఎమ్మెల్యే జియంఆర్ పరిశీలించారు.

ఇష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, జూలై 12 (జనంసాక్షి):

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలు సాధిస్తారని మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వనపర్తి మండల పరిధిలోని పెద్దగుడెం తాండా టిక్యా నాయక్ కుమారుడు నానవాత్ హేమవర్ధన్ నాయక్ ఇటీవల జరిగిన పోటీ పరీక్షలలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆర్గానిక్ అగ్రికల్చర్ సీటు సాధించినందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల్లో అపారమైన ప్రతిభా పాటవాలు దాగి ఉన్నాయని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా తోడ్పాటును అందించాలని సూచించారు బాల్యం నుంచే క్రమశిక్షణ దేశభక్తిని నేర్పించాలని కోరారు .ఈ సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు జాత్రు నాయక్, మురళీ సాగర్, దేవర్ల నరసింహ, చిట్యాల రాము, గన్నోజుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాల ఆకలి తీర్చిన జాషువా

గుర్రం జాషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభ్కై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళలో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే ఉన్నాయి. 'భిక్షవర్షీయసి'లు కనిపిస్తూనే ఉన్నారు. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే ఉంటాడు.

"కనుపింపరాదన్న కరకుటాకటదూలి క్షుభితమౌ దీన భిక్షుక చయంబు" (జాషువా – కాందిశీకుడు)

ఆర్థిక అసమానత, శ్రమ దోపిడీ, పాలక నిర్లక్ష్యం వంటి కారణాల చేత ఆకలి వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ కారణాలతోనే తిరుగుబాట్లు కూడా వస్తాయి. బాధ్యత నెరిగిన రాజకీయ వ్యవస్థ ఆకలి లేని సమాజాన్ని నిర్మించుకోవాలి. ఆకలి ఏ దేశానికైనా తలవంపులు తెచ్చే సాంఘికార్థికాంశం. ఆకలి మానవ క్రౌర్యం ఫలితమే తప్ప విధి రాత కాదు.

ఆకలి ఎంత పని చేయిస్తుందో శ్రీనాథుడు 'కాశీఖండం'లో చిత్రించాడు. ఇంకా ప్రాచీన తెలుగు కవిత్వంలో అనేక సందర్భాలలో ఆకలి ప్రస్తావన వస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆకలి విస్తృతంగా చిత్రింపబడిరది. అలా ఆకలిని కావ్య వస్తువుగా చేసిన ఆధునిక కవులలో గుర్రం జాషువా ఒకరు. 'ఆకలి ముప్పైలు' ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలంలో అభ్యుదయ సాహిత్యం పుట్టింది. జాషువా 1934లోనే 'అనాథ' కావ్యం నుంచే ఆకలిని కవిత్వీకరించడం మొదలు బెట్టి అనేక కావ్యాలలో దాన్ని కొనసాగించాడు.

'అనాథ' కావ్యంలో జాషువా ఒక దళిత పేదరాలి ద్యైన్య జీవితాన్ని చిత్రించాడు. ఆ కావ్యంలో ఆయన వేసిన ప్రశ్నలు ఆకలి రాజ్యంపైన ఎక్కుపెట్టిన బాణాలు.

'ఎవడారగించు నమృతభోజనంబున
కలిసెనో యీలేమ గంజి బువ్వ
ఎవడు వాసముసేయు శృంగార సౌధాన
మునిగెనో యిన్నాది పూరిగుడిసె
ఎవని దేహము మీది ధవళాంబరములలో
ఒదిగెనో యిన్నాతి ముదుక పంచె
ఎవడు దేహము సేర్చు మృదు తల్పములలోన
నక్కెనో యీయమ్మ కుక్కి పడక
వసుధ పైనున్న భోగసర్వస్వమునకు
స్వామితవహించి మనుజుండు ప్రభవమందు
ఎవడపహరించె? నేమయ్యె నీమెసుఖము?
కలుషమెరుగని దీని కొడుకుల సుఖంబు?"
(జాషువా: అనాథ)

ఈ కావ్యంలో పేదరికం, అస్పృశ్యత కలిసి ఒక దళిత కుటుంబాన్ని ఆకలి కూపంగా మార్చిన తీరును జాషువా వాస్తవికంగా ఆవిష్కరించాడు. ఆర్థిక అసమానత అతి సహజమైనదిగా భావించే సామాజిక సూత్రాన్ని కవి 'సుఖ మొక్కచోట కడగండ్లొక చోటగదా వసుంధరన్' అని అధిక్షేపించాడు. 'గబ్బిలం' కావ్యంలో ఒక దళిత అభాగ్యుని మూర్తిని కళ్ళకు కట్టించాడు జాషువా. ఆయన కూడా ఆకలి మూర్తే. 'పరమ గర్భ దరిద్రుడు' అన్నాడు జాషువా. అతని శ్రమ ఔన్నత్యాన్ని, అతని జీవిత పరాయీకరణను ఒక చిన్న పద్యంలో ఆవిష్కరించాడు.

'వాని రెక్కల కష్టంబు లేనినాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమటలోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టు: వానికి భుక్తిలేదు'

ఈ కావ్యంలోనే జాషువా 'విగ్రహాల పెళ్ళిళ్ళు చేయడానికి వందలు, వేలు ఖర్చు పెడతారు గానీ పేదల పాత్రలలో మెతుకు విదల్చరు' అని దెప్పి పొడిచాడు. ఆకలిని శాశ్వతం చేయడం కోసం కర్మ సిద్ధాంతాన్ని సృష్టించిన ఒకనాటి దుర్మార్గాన్ని కూడా జాషువా ఎత్తిచూపాడు.

'కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థ లోలురు నాభుక్తి ననుభవింత్రు'

ఆకలి ముప్పైలలో ప్రజా దృక్పథంతో కావ్య రచన చేసిన జాషువా సమాజంలో ధనిక, పేద వర్గాలు ఉండటాన్ని అనేక పర్యాయాలు ప్రస్తావించాడు. అరుంధతి తనయుడు 'గబ్బిలం'లో ఢిల్లీ సుల్తానుల వైభవాన్ని చెప్తూ నిజ రాష్ట్రం బాకటదూల పేదల నోరూర భుజించినారచట ముక్తారత్న పాంత్రంబులన్" అన్నాడు. 'కాందిశీకుడు' కావ్యంలో రెండో ప్రపంచ యుద్ధకాలంలో బర్మా నుంచి బ్రెటకు వచ్చిన యోధునికి, శ్మశానంలో కాలికి తగిలిన ఒక బౌద్ధ భిక్షువు కపాలం, అక్కడ ఉండే పుర్రెలు ఎవరెవరివో వివరిస్తాడు. అందులో ఒకటి–'బిట్టు టాకటి సొదకు నగ్గంబైన కడుపేదరాలి కంకాళయష్టి' అని ఆకలి చావును ప్రస్తావించాడు జాషువా.

అలాగే 'వెలితిచే శుష్కించు పేదసాదల డొక్క ముప్పూటలనువుగా పూడుచోట' అని పరలోకాన్ని వర్ణించాడు. ఈ కావ్యంలోనే ఆకలి లేకుండా ఉండాలంటే సంపద కేంద్రీకృతం కారాదని చెప్పాడు జాషువా. సంపద కొందరి చేతుల్లో ఇమిడిపోవడమే సకల సమస్యలకూ మూలమని జాషువా అభిప్రాయపడ్డాడు.

అందుకే 'ధనము ధాన్యంబు నొకని పెత్తనము కింద
కట్టువడి వ్యర్థముగ తుప్పు పట్టరాదు' అన్నాడు.

'ఓటు' అనే కవితలో ఎన్నికల సమయంలో ఆకలితో బాధపడే పేద ప్రజల ఓట్లను డబ్బుతో కొనడాన్ని జాషువా వ్యతిరేకించాడు. 'భిక్ష' అనే కవితలో కృష్ణానది మీద ప్రాజెక్టులు కట్టి ప్రజల ఆకలిని నిర్మూలించాలన్నాడు.

పేదరికం, అస్పృశ్యత అన్నవి తన గురువులని చెప్పిన జాషువా 'స్వప్న కథ' కావ్యంలో పేదరికం, ఆకలి ఎలాంటివో చిత్రించాడు. ఆ కావ్యంలో ఒక పేద స్త్రీ భిక్షమెత్తుతుంది. అప్పుడు జరుగుబాటున్న కుటుంబాల స్త్రీలు ఎలా ప్రవర్తిస్తారో వర్ణించాడు.

'ఒక లేమ కసరి కుక్కకుబోలి పులిసిన
పిడికెడెంగిలి కూడు విసిరివేయ'

ఆ స్త్రీ ఒక పూట తిని, మరో పూట పస్తుండి బతుకుతూ ఉంటుంది. ఆమె పేదరికం ఎలాంటిదో కవి చెప్పాడు.

'పేదరికము పెద్ద వింత చదువుల బడి
దానిలోని లజ్జగానబడదు
ఉదరమొజ్జయగుచు నోరంతప్రొద్దులు
ఓర్మి విద్దె నేర్పుచుండు'

పేదరికం, అంటరానితనం తనకు సహనం నేర్పాయని చెప్పుకున్న జాషువా వ్యక్తిత్వం ఇక్కడ ప్రతిబింబిస్తున్నది.

గుర్రం జాషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభ్కై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళలో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు కొంతవరకు ప్రయోజనాన్ని సాధించాయి. ఆకలి తగ్గింది. అయితే తగ్గవలసినంతగా తగ్గలేదు. పేదరిక నిర్మూలనా కార్యక్రమం ఒకప్పుడు ఎగతాళికి కూడా గురైంది. 'గరీబీ హఠావో కాదు గరీబీవోంకీ హఠావో' అన్నారు. పేదరిక నిర్మూలన కాదు పేదల నిర్మూలన అని అర్థం.

ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే ఉన్నాయి. 'భిక్షవర్షీయసి'లు కనిపిస్తూనే ఉన్నారు. 'హెచ్చిన యాకట బ్రతికియు
చచ్చిన గతి చూపరుల కసహ్యముగ బురిన్
బిచ్చం బెత్తెడు ననుగని
పిచ్చిదనుచు బేరుపెట్టి పిలిచిరి ఆ పౌరుల్" (జాషువా: స్వప్న కథ)

ఇలాంటి సన్నివేశాలు మన సమాజంలో చాలా కనిపిస్తూనే ఉంటాయి. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే ఉంటాడు.

కాంతి విద్యార్థులకు 'పరిచయ్'తో స్వాగతం

భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామన్న కాంతి గంగారెడ్డి

ఆర్మూర్, జూలై 11 (జనం సాక్షి): పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని, తల్లిదండ్రుల నమ్మకాన్ని కాంతి పాఠశాల మరింత నిలబెడు తుందని పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంతి హైస్కూల్‌లో నూతనంగా పాఠశాలలో అడ్మిషనైనా విద్యార్థిని విద్యార్థులకు 'పరిచయ్'వేదికతో ఆహ్లాదకంగా పరిచయం చేశారు. ఈ వేదికలో చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఐఐటి, కంప్యూటర్ కోడింగ్,రోబోటిక్స్ లాంటి ప్రత్యేక కోర్సులు ఉంటాయన్నారు.ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాల పై నమ్మకంతో వందల సంఖ్యలో అడ్మిషన్స్ తీసుకున్న

తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు..

తాండూరులో గుట్కా ముఠా ఆటకట్టు

- టాస్క్ పోర్స్ పోలీసులు దాడులు
- రూ.7.5 లక్షల గుట్కా ప్యాకేట్‌లు పట్టివేత
- పలువురిపై కేసు నమోదు.
- వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశం

తాండూరు జులై 11(జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా తాండూరులో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్చార్జి సీఐ వెంకటేశం, ఆధ్వర్యంలో తాండూర్ పోలీసులు కలిసి సంయుక్తంగా నిషేదిత గుట్కాప్యాకేట్‌లు అమ్ముతున్న కొందరిపై గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమంగా విక్రయిస్తున్న వ్యాపారవేత్త ఠాకూర్ అజయ్ సింగ్(54)తన గోదాంలో రూ.1,50,890 విలువగల గుట్కా ప్యాకేట్‌లు స్వాధినపరుచుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌక్‌లోకౌకుంట్ల నందు(28), వాసవి కాలనీలో నివాసం ఉంటున్న గుముడాల శ్రీనివాస్ విరీద్దరి నుండి రూ 5,99,175 విలువ గల గుట్కాప్యాకేట్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

అమ్మ ఆదర్శ కమిటీలు సమర్ధవంతంగా పని చేయాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి : జిల్లా కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం,జులై 11(జనం సాక్షి) : రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామం లోని అమ్మ ఆదర్శ పాఠశాలలను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫార్మ్, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని, అందుకు సంబంధించిన బడ్జెట్ ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలోని తరగతి గదులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి అని, చదువుతోనే సమాజంలో గౌరవమని తెలిపారు. చదువును కష్టంతో కాక ఇష్టంగా చదవాలన్నారు. అదే తరుణంలో చదివిన పూర్వ విద్యార్థులు ఇదే పాఠశాల నుండి ఐఐటీ, ట్రిబుల్ ఐటీ విభాగంలో పై చదువుల కోసం వెళ్ళారన్నారు.

విద్యార్థులను బోధన, భోజనం, తదితర వసతుల పై అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం ఇబ్రహింపట్నం యంపిడిఓ కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన లో వచ్చిన ధరఖాస్తులను, వాటిపై జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. తనిఖీలో బాగంగా యంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తుల ఆన్ లైన్ డేటా విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ జోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ తనిఖీలో బాగంగా డిఇఓ సుసిందర్ రావు, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో, స్కూల్ హెడ్ మాస్టర్ వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

బహుజన స్త్రీవాద దృక్పథం

తెలుగులో సాహిత్య, సామాజిక విమర్శ రంగంలో కృషి చేస్తున్న స్త్రీల సంఖ్య చాలా తక్కువ. బహుజన దృక్పథం నించి విమర్శ రాస్తున్న రచయిత్రుల సంఖ్య మరీ తక్కువ. అంబేద్కరిస్టు దృక్పథం నించి సామాజిక సాహిత్య విమర్శ చేస్తున్న ఎస్.సి., ఎస్.టి.బి.సి. కులాల స్త్రీల సంఖ్యను వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. స్త్రీలు విమర్శనా, విశ్లేషణా రంగంలోఉన్నా వారు బహుజ న భావజాలం కన్నా మెజారిటీ భావజాలంవైపు నిలబడుతున్నారు. ఇందులో దళిత కులాల నించి వస్తున్న వారు కొంత దళిత, బహుజన, అంబేద్కరిస్టు దృక్పథం వున్నా బీసీల నుంచి మాత్రం బహుజన దృక్పథం గల స్త్రీలు విమర్శ రంగంలో ఇంకా కృషి చేయవలసినది చాలా వుంది. బహుజనవాదం, దళితవాదం బలపడటానికి గత ముప్పై ఏళు ్లగా కృషి చేస్తున్న బహుజన వాదుల్లో బి.ఎస్. రాములు, ఉ. సాంబశివరావు, జి. లక్ష్మీనరసయ్య, కో.ప్ర., బండి నారాయణ స్వామి, సంగిశెట్టి శ్రీనివాస్ వంటి రచయితలున్నారు.వీళ్లంతా బీసీ సామాజికా వర్గం వారు. దళిత వాదాన్ని, పూలే, అంబేద్కరిస్టు దృక్పథం నించి బలపరచడంతోపాటు, బి.సి.ఎస్. సి. ఎస్. టి. మైనారిటీ ఐక్య సామాజిక దృక్పథాన్ని బలపరిచే ప్రయత్నం చేస్తున్నవారు. వీళ్లు దళిత బహుజన దృక్పథం నుంచి సామాజిక విశ్లేషణకు సాహిత్య విమర్శకు కొంత మేరకు మార్గం సులభతరం చేశారు. అయితే ఈ దృక్పథంనించి రాసే బీ.సి. స్త్రీలు చాలా తక్కువ. అనిశెట్టి రజిత లాంటి ఒకరిద్దరు తప్ప లేరు. బీసీ స్త్రీల నుంచి ఇంకా సామాజిక సాహిత్య విశ్లేషకులు ఎదిగి రావలసిన అవసరం వుంది. నిజానికి బీసీ స్త్రీల దృక్పథా న్ని ప్రతిబింబించే రచనల అవసరం ఎంతో వుంది. అయితే జ్వలిత కొంత మేరకు ఈ లోటును పూడ్చే ప్రయత్నం చేశారు. వివిధ సామాజిక సాహిత్య అంశాలమీద జ్వలిత రాసిన వ్యాసాల సంకలనం 'జ్వలితార్ణవాలు' ఒక మంచి ప్రారంభం. వెనుకబడిన కులాల స్త్రీల ఆలోచనలకు ఈ వ్యాసాలు కొత్త స్ఫూర్తిని అందిస్తున్నాయి.

బహుజన సమాజం కోసం పనిచేసిన ఎందరో మహానుభావుల కథలు వెలు గు చూడకుండా మరుగున పడిపోయాయి. ఈ సమాజం కింది తరగతి ప్రజలకు సంబంధించిన మంచి ఏదైనా వుంటే దాని మీద బురద జల్లు తుంది, లేదంటే దాన్ని ప్రజలు మరిచిపోయేలా మాయ చేస్తుంది. బహుజ న, దళిత వాదాలు ముందుకు వచ్చాక పరిస్థితి మారింది. దళిత బహుజన సామాజిక, సాంస్కృతిక విషయాలను లోతైన చర్చ చేస్తూ భావజాల వ్యాప్తి చేస్తున్నారు. అయితే బహుజన స్త్రీల కోణం నించి ఇటువంటి చర్చ మరింత జరగాల్సిన అవసరం వుంది. జ్వలిత అటువంటి చర్చను లేవనెత్తింది.

మహామాత సావిత్రిబాయిపూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప దార్శనీకులను బహుజన స్త్రీ దృక్పథానికి మార్గదర్శకులుగా ఎంచుకుంది జ్వలిత. బ్రాహ్మణేతర కులాల స్త్రీల ఆలోచనలను నిర్దేశించే మనువాద మూలాలను అర్థం చేసుకోవలసిన తీరును ఈ వ్యాసాల ద్వారా జ్వలిత స్పష్టం చేస్తుంది. ఆధిపత్యం కింద తలదించుకొని బతికేలా నిరంతరం ప్రచారం లో వుండే సాంస్కృతిక వ్యవహారాల పట్ల బహుజన స్త్రీలను అప్రమత్తం చేస్తుంది. బహుజన కులాల స్త్రీలు ఆధిపత్య సాంస్కృతిక అనుకరణ లో పడిపోయి తమవైన సొంత మూలాలను గుర్తించడంలో వెనుకబడుతున్నారని జ్వలిత అభిప్రాయం. అలా తమను తాము మరచి పోయిన బహుజన స్త్రీలకు తమ మూలాల ఘనతను జ్ఞాపకం చేయడం కోసం 'సావిత్రీబాయిని" స్ఫూర్తిగా చూపిస్తుంది. సత్యదీక్షతో అసత్యవాదు లందరినీ ఎదిరించి నిలబడి, అజ్ఞానంతో వచ్చిన బానిసత్వాన్ని రూపుమాపే దిశగా పోరాటం చేసిన సావిత్రీబాయి ఈనాటి సమాజానికి అవసరం, ఆదర్శం చెబుతుంది. దళిత బహుజన కులాల స్త్రీలకు చదువు అవసరమని గుర్తించి వారి కోసం తొలిపాఠశాల నెలకొల్పిన మహాత్ముడు పూలే, సావిత్రీ బాయిలు ఎన్నో రకాలుగా వివక్షను ఎదుర్కొన్నారు. సావిత్రీబాయి దళిత బహుజన స్త్రీలకు చదువు చెప్పడానికి వెళ్తుంటే నాటి అగ్రకులాల వాళ్లు సావిత్రీబాయి మీద పేడనీళ్లు, పేడముద్దలు విసిరేవాళ్ళు. అయితే సావిత్రిబాయికి పూలే ఆమెను పాతచీర కట్టుకొని వెళ్లి అక్కడికెళ్లాక చీర మార్చుకొమ్మని చెప్పాడు తప్ప చేసే పని ఆపమనలేదు. ఇలా బ్రాహ్మణీయ తీవ్రవాదాన్ని వీరు ఎంతగా ఎదుర్కొన్నారో చెప్పడం ద్వారా ఎన్ని సమస్యలు ఎదురొచ్చినా ఒక లక్ష్యం కోసం నిలబడి వెనుకడుగు వేయని సావిత్రీబాయి పూలే ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని జ్వలిత పరిచయం చేస్తుంది. బీ.సీ.లకున్న సాంస్కృతిక తాత్విక ప్రతీకలు చాలా తక్కువ. అవి హిందూత్వ చట్రంలో ఎటూ కదలలేని విధంగా ఇమిడి ఉండటాన బహుజన బీ.సీ.ల్లో నుంచి ఎదిగి వచ్చిన తాత్విక మూర్తులు బ్రాహ్మణ సమాజం నించి చాలా వివక్షను, దాడిని ఎదుర్కొన్నారు. బహుజన తాత్వికుల జ్ఞానాన్ని బోధనలనూ బ్రాహ్మణత్వం పూచిక పుల్లగా తీసి పారేసే ప్రయత్నం చేసింది. ఎంత తొక్కేసినా పోతులూరి వీరబ్రహ్మం వంటి తత్వవేత్తలు అన్నిటికీ ఎదురొడ్డి నిలిచారు. అటువంటి వారి గురించి సరైన పరిశోధనలు జరగక పోవడం వెనుక కుల సమాజపు కుట్ర ఉన్నది. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో పరిశోధన చేసి పుస్తకం ప్రచురించే సందర్భంలో కూడా పోతులూరి లాంటి తాత్వికుడిని కులవివక్ష వెంటాడటాన్ని, ఆయన చుట్టూ అబద్ధాల ఊహా చరిత్ర నిర్మించే ప్రయత్నం జరగడాన్ని జ్వలిత ప్రశ్నించడమే అస్తిత్వ చైతన్యం. అటువంటి అస్తిత్వ చైతన్యంతోనే జ్వలిత తప్పుడు రాతలను ప్రశ్నిస్తుంది. అస్తిత్వ రచయితలకు ఎంతో బాధ్యత వుంది. సమాజానికి తెలియని బహుజన, దళిత జాతుల సాంస్కృతిక, చారిత్రక కథలను ప్రపంచానికి తెలియజేయవలసిన పని ఎంతో వుంది. ఎన్నో కులాల, ఎందరో కళాకారుల చరిత్రలు నమోదు కాకుండా కాలగర్భంలో కలిసి పోయాయి. అవి పరిశోధించి వెలికి తీయాలి. ప్రపంచానికి తెలియని అటు వంటి ఒక సాంస్కృతిక చరిత్ర వున్న 'రుంజ' కుల ముఖచిత్రాన్ని ఈ పుస్తకం ద్వారా పరిచయం చేసింది జ్వలిత. విశ్వబ్రాహ్మణ ఉప కులమైన రుంజ వారి సాంస్కృతిక చరిత్రను, వారి కళా నైపుణ్యాలను, వారు చెప్పే పౌరాణిక కథలను గురించి, ఇంకా రుంజ కులస్తుల గురించి సమాజానికి తెలియని ఎన్నో విషయాలను జ్వలిత ఈ వ్యాసాలలో నమోదు చేసింది జ్వలిత. "రుంజ" ఒక కులమే కాదు ఆ పేరుతో ఒక వాయిద్యం వుంది.

బహుజనులు, దళితులు, స్త్రీలు ఎవరి చరిత్రలో, మరెవరి కథలో రాయడం కాదు, ఎవరికి వారు వారి చరిత్రలు, వారి కథలే రాయాలి. వారి చరిత్రలోని వాస్తవాలను పరిశోధించి బయటకు తీయాలి. పుక్కిటి పురాణాలు, కాల్పనిక కథలు దాటి వాస్తవాలను ప్రపంచం ముందుంచాలి. ఇది మా చరిత్ర, ఇది మా సంస్కృతి, ఇది మా జీవన విధానం అని ప్రతి కులం, ప్రతి ఉపకులం గుర్తించాలి. అందులోని శ్రమ సౌందర్యాన్ని కళా సౌందర్యాన్ని బయటకు తేవడమే కాదు ఎదుర్కొన్న కష్టాలు, బాధలు, అణిచివేతలు, వివక్షలు అన్నిటిని బహిరంగ చర్చకు పెట్టాలి. కావల్సిన వాటిని తీసుకొని అవసరం లేని వాటిని విసిరిపారేయాలి. జ్వలిత ఆ పని మొదలు పెట్టింది. ఈ వ్యాసాలలో ఒక వైపు సామాజిక చర్చ చేస్తూనే మరోవైపు సాహిత్య చర్చను కూడా చేసింది జ్వలిత. కొత్త కవిత్వాన్ని పరామర్శించడం, ప్రోత్సహించడంతో పాటు, విస్మరణకు గురైన దళిత స్త్రీల సాహిత్యాన్ని తెలంగాణ రచయిత్రులు, బహుజన రచయిత్రుల గురించి మాట్లాడిరది. ఈ వ్యాసాలన్నింటిలోనూ జ్వలిత అంతర్జతంగా అంబేద్కరిస్టు భావజాలంతో ఉన్నట్లు స్పష్టమవుతుంది. నిజానికి బీ.సి. కులాల్లో అదీ రిజర్వేషన్ పొందు తున్న కులాలు కూడా ఇంకా అంబేద్కర్ పట్ల కాస్త దూరం పాటిస్తూనే ఉండటం వాస్తవం. బహుజన, శ్రామిక, సేవక కులాల వారందరూ బీసి రిజర్వేషన్ పొందుతున్నారు. అంబ్మేదర్ వారికి రిజర్వేషన్లు కల్పించడం కోసం అగ్రకులాల వారి నుంచి ఎన్నో అవమానాలు పొందాడు. కానీ ఈనాటికీ అగ్రకులాల పట్ల వారి హిందూత్వం పట్ల విశ్వాసం ప్రకటిస్తున్న బీసీల్లో చాలామంది అంబేద్కర్ విషయంలో అంటరానితనం పాటించడం బాధాకరం. అయితే భావజాల స్పష్టత ఉన్న మేధావులు, విద్యావంతులు చాలా ఏళ్ళుగా బీసీల చైతన్యం కోసం, బీ.సీ. ఎస్.సీ., ఎస్.టి . ఐక్యత కోసం, పూలే, అంబేద్కర్ భావజాల వ్యాప్తి కోసం, అంబేద్కర్ చైతన్యాన్ని బీ.సీ.లకు అర్థం చేయించడం కోసం ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ కోవలోనే జ్వలిత కూడా తన వ్యాసాల్లో అంబేద్కర్ను అంతర్లీన ప్రవాహం చేయడం ద్వారా బీసీ స్త్రీలను అస్తిత్వ చైతన్యం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుంది.జ్వలితలో ఆగ్రహం ఉంది. నచ్చని విషయమైనా, నచ్చిన విషయమైనా టక్కున స్పందించి తక్షణం సమాధానం చెప్పే గుణం ఉంది. నిజాయితితో కూడిన స్పందన ఉంది. అవసరమైన విషయాలు పట్టుకునే విజ్ఞత ఉంది. బహుజన స్త్రీవాదానికి అండగా నిలిచే పరిపక్వత వుంది. ఈ వ్యాస సంకలనం ద్వారా తన సామాజిక, రాజకీయ అవగాహనను చాలా స్పష్టంగా ప్రకటించింది జ్వలిత. జ్వలిత రాసిన వ్యాసాలు బహుజన స్త్రీవాదానికి బలాన్ని, ధైర్యాన్ని ఇస్తాయి.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

- మొక్కలు నాటి కాలుష్యాన్ని అరికడదాం
- వర్షాలు అధికంగా కురిచేందుకు మొక్కలు దోహదం చేస్తాయి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ బ్యూరో,జూలై 11, (జనంసాక్షి):
మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం అయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు,వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని,అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా కురుసే అవకాశం ఉందన్నారు.అందుచేత ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు,ఇటీవల కరోనా ఉదంతం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు, అధికారులు,ప్రజా ప్రతినిధులందరు మొక్కలు నాటాలనికోరారు.ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని,మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని,మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని,ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్నిచోట్ల మొక్కలు నాటాలని కోరారు.అంతకుముందు మంత్రి విద్యార్థులు,ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పదవ తరగతిలో గత సంవత్సరం ఎంతమంది పాస్ అయ్యారని ? అడిగి తెలుసుకున్నారు.16 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలపగా పదవ తరగతిలో ఏ ఒక్కరు ఫెయిల్ కాకూడదని, తప్పనిసరిగా 9.5 పైనే గ్రేడ్ రావాలని, ఇందుకు గాను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు క్లాసులు తీసుకోవాలని చెప్పారు.పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఏం కావాలనుకుంటున్నారని అడిగారు.తనతో పాటు,జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి జిల్లా కలెక్టర్ గా,మంత్రిగా అయ్యామని విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని,ఇప్పటినుండే జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు.పాఠశాలకు అవసరమైన డ్యూయల్ డెస్కును మూడు నాలుగు రోజుల్లో పంపించడం జరుగుతుందని,అదేవిధంగా పాఠశాలకు తాగునీటి కోసం వాటర్ ట్యాంకు కోరగా తక్షణమే మంజూరు చేశారు.నాలుగు టాయిలెట్లను,ముగ్గురు స్కావెంజర్లను తక్షణమే ఏర్పాటు చేస్తానని, మంత్రిహామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి డిజిటల్ బోర్డుపై తరగతులను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు,ఇతర వివరాలను తక్షణమే సమర్పించాలని డీఈఓ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వనమహోత్సవం జిల్లా లక్ష్యాలను మీడియాకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ ,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,పంచాయతీరాజ్ ఈ ఈ భూమయ్య,ఆర్డీవో రవి,డిఎస్పి శివరామిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్,మాజీ ఎంపీటీసీ పల్లి ఎల్లయ్య, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రతిపాదిత స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, జూలై11(జనంసాక్షి)
ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం, జూలై 11: ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధిక జనాభాతో అనర్థాలు

అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

నలగొండ బ్యూరో, జూలై 11, (జనంసాక్షి)
అధిక జనాభా అనర్థాలు తప్పవని, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.
" ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక జనాభా వల్ల పేదరికం, నిరక్షరాస్యత,వనరుల లేమీ వంటివి ఏర్పడ తాయని అన్నారు.సహజ వనరులు స్థిరంగా ఉంటాయని,ఉన్న వాటిని తక్కువ జనాభాతో సరైన విధంగా వినియోగించుకోవచ్చని,ఒకవేళ జనాభా ఎక్కువైనట్లయితే వనరులు సరిపోక పేదరికం,నిరక్షరాస్యత వంటివి పెరిగి పోతా యని అన్నారు.అదే సమయంలో మానవుని జీవితంలో అన్ని విషయాలలో నాణ్యత అనేది తగ్గిపోతుందని చెప్పారు.అలా కాకుండా జనాభాను నియంత్రిస్తే నిరుద్యోగం,పేదరికం వంటివి దరి చేరవని తెలిపారు. ప్రస్తుతం దేశంలో చాలావరకు ఒకరు,ఇద్దరు పిల్లలతోనే సరిపెట్టుకుంటున్నారని, అందరు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్నప్పటికీ,ఈ విషయాన్ని ఇంకా మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుటుంబ నియంత్రణలో అనేక అధునాతన పద్ధతులు వచ్చాయని,వీటివల్ల తక్కువ రిస్క్ ఉం టుందని చెప్పారు. తక్కువ జనాభాతో భవిష్యత్తు తరాల జీవితం బాగుంటుందని అన్నారు. జనా భా వల్ల కలిగే అనర్థాలను అందరికీ తెలియ జేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, డిఎల్ఓ హరికృష్ణ ,డిఐఓ పద్మ, ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి అరుంధతి,పిఓడిటి గీతావాణి, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీస్ వాహనాలు అన్ని కండిషన్లో ఉండాలి: జిల్లా ఎస్పీ

నల్గొండటౌన్, జులై 11(జనంసాక్షి):
ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసు కోవాలి అని జిల్లా యస్పి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమ కూర్చడంలో మరియు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి కి తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.

నేటి నుండి వారం రోజులపాటు వనమహోత్సవం

- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటాలి 5 శాతం యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి
- మహిళా శక్తి పథకం కింద వచ్చేవారం వరకు లబ్ది దారుల గుర్తింపు పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు అన్ని ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేయాలి
- అమ్మ ఆదర్శ కమిటీల పనులను వచ్చే సోమవారం వరకు పూర్తి చేయాలి:కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్లగొండ బ్యూరో, జూలై 11, (జనంసాక్షి):
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నేటి నుండి వారం రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీ లలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా,మండల స్థాయి ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల వారిగా కొత్తగా నాటిన మొక్కలు, చనిపోయిన వాటి స్థానంలో నాటిన మొక్కలపై వివరాలను సమర్పించాలన్నారు. నీటి అవకాశ మన్నచోటనే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టా లని, పెద్ద మొక్కలు నాటాలని, ప్రభుత్వ కార్యాల యాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు,స్మశానవాటికలు, రహదారులకు ఇరు వైపులా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయడం, సంరక్షించడం చేయాలని,ఒకవేళ 90 శాతం కన్నా తక్కువ మొక్కలు బ్రతికినట్లయితే సంబంధితుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా నూతన ఔత్సాహిక మహిళా యూనిట్లు, పౌల్ట్రీ,పాడి గేదలు, యూనిఫామ్ కుట్టడం వంటి యూనిట్లలో వచ్చే వారం నాటికి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, అంతేకాక 5 శాతం యూనిట్ల గ్రౌండింగ్ సైతం పూర్తి చేయాలని, ప్రతివారం10 శాతం పెరుగుదల ఉండేలా చూడాలని, యూనిట్లు ఏర్పాటు చేసే ముందు వాణిజ్యపరంగా ఉండే అభివృద్ధి అవకాశాలను పరిశీలించాలని, ఏపిఎంలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్య దర్శులు దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించా లని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర ఆయా అంశాల వారిగా లక్ష్యాలు,సాధించిన పురోగతిని వివరించారు.డి ఎఫ్ ఓ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించే ఆలోచనలో ఉన్నందున,మొదటి విడతన టైగర్ రిజర్వు ఫారెస్ట్ లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు గాను ఇటీవల రాష్ట్రస్థాయి సమీక్ష మేరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ టైగర్ జోన్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నాగార్జున సాగర్‌తో పాటు, చుట్టుపక్కల మండలాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదించే విషయంలో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గాలతో పాటు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా ,మండల అధికారులు,ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.కాగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులపై సైతం సమీక్ష నిర్వహించడం జరిగింది.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 11, (జనంసాక్షి): విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ను అందిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ సూచించారు. గురువారం పాత కొత్తగూడెంలో ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయుల సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్య త, విలువతో కూడిన విద్యను అందిం చట ద్వారా విద్యార్థులను సమర్థవంత మైన పౌరులుగా తీర్చిదిద్దడం గురువుల బాధ్యత అని ఉద్భదించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో భేషజాలకు పోకుండా తక్కువ ఖర్చుతో పిల్లలకు సకల సదుపాయాలను ఎలా అందించ వచ్చు అనే విషయాన్ని ఉదా హరణతో సహా వివరించారు. వనమ హోత్సవం లో భాగంగా పాఠశాలల్లో తప్పని సరిగా చింత, ఉసిరి, వెలగ, కరి వేపాకు, మునగ మొక్కలను నాటాలని ,అదేవిధంగా వివిధ పూల మొక్కలతో ఫ్లవర్ బెడ్స్ తయారు చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన వివరాలు ఆయా పాఠశాల కమిటీలకు అంద జేశామని తెలిపారు. వనమ హోత్స పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఏకరూప దుస్తులను సకాలం లో అందజేయ డానికి సహకరించిన ప్రధానోపాధ్యా యులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో సాంకేతిక పరమైన సమస్యలు వాటికి సంబంధిం చిన అంశాలను జిల్లా రహదారులు , భవనాల శాఖ ఈఈ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మాని టరింగ్ అధికారి ఏ నాగ రాజశేఖర్, కమ్యూనిటీ మోబలై జేషన్అధికారి ఎస్కే సైదులు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ కే అన్నా మని,ప్రభుత్వపరీక్షలసహాయకమిషనర్ ఎస్ మాధవరావు, సమగ్ర శిక్షణ ఫైనా న్స్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్ రావుతో పాటు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు, మం డల విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, జూలై11(జనంసాక్షి)
అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ, మండల సమాఖ్య లతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయి తరగతులు నడుస్తున్నట్లు, అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని మంజూరు పనులు పూర్తిచేయాలన్నారు. పంచాయతీ రాజ్ విభాగానికి 423 పాఠశాలలు కేటాయించగా, 248 పనులు పూర్తికాగా, 175 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగంచే 51 పాఠశాలల పనులు చేపట్టగా, 30 చోట్ల పనులు పూర్తికాగా, 21 చోట్ల వివిధ దశల్లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 177 పాఠశాలల పనులు చేపట్టగా 104 చోట్ల పూర్తయినట్లు, 73 చోట్ల పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే 260 పాఠశాలల పనులకు గాను 112 చోట్ల పూర్తయినట్లు, 148 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చే 44 పాఠశాలల అభివృద్ధి పనులకు గాను 14 చోట్ల పనులు పూర్తికాగా, 30 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓ లు, ఎంఇఓ లు మండల పరిధిలోని అధికారులతో సమీక్ష చేసి, మండలాల వారిగా పనుల పూర్తికి కార్యాచరణ సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పాఠశాల సందర్శన చేయాలని, పనుల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యత గల అంశాలని, విద్య పరంగా వసతుల కల్పనకు అధికారులుగా ఇది మంచి అవకాశమని తెలిపారు. మంచి పాఠశాలలు, మంచి వసతులు ఉంటే పిల్లల జీవితాలు మెరుగుపర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. వచ్చే నెల రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్,

జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల ఇఇ లు, డిఇ లు, ఏఇ లు, పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా సమైక్య కోశాధికారి రాధిక, జిల్లాలోని మండల సమైక్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

ర్యాలీ నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

పెన్ పహాడ్, జూలై 11 (జనంసాక్షి) :
ప్రపంచ జనాభా దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో గ్రామంలో అరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ భారతదేశ జనాభా ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉందని అన్నారు అధిక జనాభాను నియంత్రించాలంటే కుటుంబ నియంత్రణ పాటించి దేశ ప్రగతికి పునాదులు వేయాలని తెలిపారు ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దనే ప్రభుత్వ నినాదాన్ని పాటించాలని సూచించారు అంటు వ్యాధులు ప్రబలకుండా పరిషరప్రాంతాలను శు భ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు శోకకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎచ్ఎన్ అనంతలక్ష్మీ, సిఏచ్ఓ సునంద, ఏచ్ ఈ వో శ్రీనివాసు, యెచ్ఏ వెంకట రమణ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విపణి

స్వల్ప లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

నిఫ్టీ ఏ 24,352

ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య దేశీయ సూచీలు గురువారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 55 పాయింట్ల లాభంతో 79,980 వద్ద కొనసాగుతోంది.

నిఫ్టీ 28 పాయింట్లు పెరిగి 24,352 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.50 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టీసీఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, టైటన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. సన్ ఫార్మా, ఎం అండ్ ఎం, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.

అమెరికా మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. అక్కడినుంచి సంకేతాలు అందుకున్న ఆసియా మార్కెట్లు నేడు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.73 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం నికరంగా రూ.584 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.1,082 కోట్ల వాటాలను కొన్నారు.

కొత్తగా ఉద్యోగంలో చేరారా?..

ఇవి తెలుసుకోవాల్సిందే..!

ఇప్పటి తరం యువతకు 22 ఏళ్ల వయస్సులోనే మెరుగైన వేతనంతో ఉద్యోగాలొస్తున్నాయి. దీంతో వారి ఆర్థిక స్వేచ్ఛ మరింత పెరుగుతోంది. చిన్న వయసులోపెద్ద మొత్తంలో సొమ్ములు చేతికి అందడం వల్ల తక్షణ తృప్తి కోసం ఆరాటపడడం వీరికి ఉత్సాహం కలిగిస్తుంది.

అలాంటి వారు సంపాదనను ఆస్వాదిస్తూ వారి ఆర్థిక వ్యవహారాలను తెలివిగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉంది. ఇలాంటి వయసులోనే భవిష్యత్తు కోసం ప్రణాళిక వేసుకుని ఆర్థిక సమతుల్యతను సాధించడం చాలా కీలకం. యువ సంపాదపరుడిగా, డబ్బు విలువ, బడ్జెట్, పొదుపునకు సంబంధించిన ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఉద్యోగ కెరీర్ ప్రారంభంలో ఆర్థిక తప్పిదాలు చేయకుండా ముందుకెలా వెళ్లాలో ఇప్పుడు చూద్దాం..

ప్రాధాన్యత ఇవ్వాల్సినవి..

మీకు విద్యార్థి రుణాలు, క్రెడిట్ కార్డు, వ్యక్తిగత రుణాలు వంటివి ఇప్పటికే ఉన్నట్లయితే వాటి రుణ చెల్లింపులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వండి. అప్పులను చెల్లించడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల వడ్డీ ఛార్జీలు పెరగడమే కాకుండా, క్రెడిట్ హిస్టరీ కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. మీ ఆర్థిక పురోగతికి ఆటంకం కలగకుండా ఉండడానికి ప్రతి నెలా మీ ఆదాయంలో కొంత భాగాన్ని రుణ చెల్లింపుల కోసం కేటాయించండి. ముందుగా అధిక వడ్డీతో కూడిన రుణాలు తీర్చేయడంపై దృష్టి పెట్టండి. జాబ్ కెరీర్ కొత్తగా ప్రారంభించినవారు తమ ఆర్థిక వృద్ధిని పెంచే నిర్ణయాలు తీసుకోవాలి. వివాహం, గృహ నిర్మాణం, పదవీ విరమణ మొదలైన కీలక, పెద్ద లక్ష్యాల కోసం నిధులను సమకూర్చుకోవడానికి తమ కెరీర్‌ను ఉపయోగించాలి.

వృత్తిపరమైన అభివృద్ధి

యువత జాబ్ కెరీర్‌లోకి ప్రవేశించిన తర్వాత కూడా తమ నైపుణ్యాలను మరింత పెంచుకోవడానికి కృషి చేయాలి. వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత పెంచుకోవడానికి సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టడం చాలా మంచిది. దీనివల్ల జాబ్ కెరీర్ వృద్ధి చెందడమే కాకుండా తద్వారా సంపాదన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది. నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి యజమాని అందించే శిక్షణా కార్యక్రమాలు కూడా ఎంతగానో ప్రయోజనం చేకూరుస్తాయి. వాటిపై కూడా దృష్టి పెట్టాలి. నిరంతరం యువత తమంతట తాము వృత్తిపరంగా మెరుగుపరచుకోవడం ద్వారా భవిష్యత్తులో కెరీర్ వృద్ధితో పాటు మరిన్ని ఆర్థిక ప్రయోజనాలు అందుకుంటారు.

క్రెడిట్ హిస్టరీ

ఒకసారి సంపాదన ప్రారంభమయితే ఆ వ్యక్తికి సంబంధించిన ఆర్థికపరమైన కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయి. ఇందులో కీలకమైంది మంచి క్రెడిట్ హిస్టరీ సంపాదించడం. ఈ క్రెడిట్ హిస్టరీతోనే అనేక ఆర్థిక కార్యకలాపాలు ముడిపడి ఉంటాయి. ముఖ్యంగా వ్యక్తిగత, గృహ, విద్యా రుణాలు వంటివి వేగంగా మంజూరవ్వడానికి మెరుగైన క్రెడిట్ స్కోరు చాలా కీలకం. దీన్ని సంపాదించడానికి మీ పొదుపు ఖాతా ఆధారంగా క్రెడిట్ కార్డు తీసుకోవచ్చు. క్రెడిట్ కార్డు వినియోగం, తిరిగి చెల్లింపులు సరిగ్గా ఉంటే క్రెడిట్ స్కోరు దానికదే మెరుగవుతుంది. కాబట్టి యువ ఉద్యోగులు తమ కెరీర్ మొదలైనప్పటి నుంచి ఆఖరి వరకు మెరుగైన క్రెడిట్ స్కోరును నిర్వహించడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. ఆర్థిక కార్యకలాపాలను భవిష్యత్తులో మరింత మెరుగుపరచుకోవడానికి ఇది చాలా అవసరం.

బడ్జెట్

చాలా మంది ఉద్యోగ కెరీర్ ప్రారంభంలో చేసే అత్యంత సాధారణ తప్పుల్లో ఒకటి బడ్జెట్‌ను రూపొందించడంలో నిర్లక్ష్యం చేయడం. సరైన బడ్జెట్ రూపొందించకపోతే.. ఆదాయం, ఖర్చులపై స్పష్టమైన అవగాహన లేకుండా అతిగా ఖర్చు చేయడం జరుగుతుంది. అందుచేత జీతం, ఏవైనా అదనపు ఆదాయ వనరులతో సహా మీ నెలవారీ ఆదాయాన్ని అంచనా వేయడానికి సమయాన్ని వెచ్చించండి. ఆపై ఇంటి అద్దె, యుటిలిటీలు, కిరాణా సామాగ్రి, రవాణా, ఇతర ఖర్చులతో సహా అన్నింటిని జాబితా రాయండి. బడ్జెట్‌ను రూపొందించడం వల్ల మీ ఆర్థిక వ్యవహారాలను మరింత సమర్థంగా నిర్వహించడమే కాకుండా, మీ ఆర్థిక పరిస్థితిపై ఒక స్పష్టత వస్తుంది. నెలవారీగా బడ్జెట్ రూపొందించుకోవడం వల్ల అనవసరమైన వస్తువులపై డబ్బు ఖర్చు చేయాలనే కోరిక చాలా వరకు తగ్గితుంది.

పొదుపు

సంపాదన మొదలుపెట్టినవారిలో చాలామంది పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వడంలో విఫలమవుతుంటారు. చాలా మంది కొత్త ఉద్యోగులు భవిష్యత్తు లక్ష్యాల కోసం డబ్బును కేటాయించకుండా వారి తక్షణ ఖర్చులను కవర్ చేయడంపై మాత్రమే దృష్టి పెడతారు. ఇది సరికాదు. సంపాదన ప్రారంభమైన తర్వాత కనీసం 6-12 నెలలకు సరిపడా అత్యవసర నిధిని సమకూర్చుకోవడం, పదవీ విరమణ కోసం దీర్ఘకాలం పాటు ఏదైనా మ్యూచువల్ ఫండ్‌లో సిప్ చేయడం, ఇల్లు కొనుగోలుకు 20% వరకు డౌన్ పేమెంట్‌ను సమకూర్చుకోవడం లాంటి వాటి మీద దృష్టి పెట్టాలి. ఇవన్నీ భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా గడపడానికి ఉపయోగపడేవి అని తెలుసుకోవాలి. ప్రతి నెలా ఈ ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడానికి మీ ఆదాయంలో కనీసం 25% పొదుపు కోసం కేటాయించండి. యువకులుగా ఉన్నప్పుడే పొదుపు ప్రారంభిస్తే క్రమశిక్షణతో కూడిన ఆర్థిక జీవితంలోకి ప్రవేశించినట్లవుతుంది. సంపాదన ప్రారంభమయిన యువతకు మ్యూచువల్ ఫండ్లలో సిప్ ద్వారా మదుపు సరైనా ఎంపికగా చెప్పొచ్చు. క్రిప్టో కరెన్సీ వంటి అధిక రిస్క్ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సరైన ఎంపిక కాదు.

ఇలాంటి ఖర్చులొద్దు

సంపాదన ప్రారంభంలో చాలామంది యువత తమ జీవనశైలిని ఒక్కసారిగా మార్చేస్తారు. తరచూ బయట రెస్టరంట్లకు వెళ్లి భోజనం చేయడం, బయట నుంచి ఫుడ్ ఆర్డర్లను ఇంటికే తెప్పించుకోవడం, వీకెండ్ విహారాలు లాంటివి చేస్తారు. కొత్త ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్లపై విపరీతమైన ఆసక్తి పెంచుకోవడం కూడా అనవసర ఖర్చుగానే భావించాలి. ఫ్యాన్సీయర్ అపార్ట్‌మెంట్‌లో నివాసం, హై టెక్నాలజీతో కూడిన ఖరీదైన కార్లు వంటి వాటిపై ఖర్చు చేయడం వల్ల ఆర్థిక స్థితి క్రమంగా తగ్గడమే కాకుండా, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఆటంకం కలుగుతుంది. అలవాట్ల కంటే భవిష్యత్ అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మేలు. భవిష్యత్ అవసరాలపై ప్రాధాన్యం ఇస్తూనే ఆదాయంలో తక్కువ భాగాన్ని విచక్షణతో కూడిన ఖర్చుల కోసం కేటాయించండి.

బీమా

చాలా మంది యువ ఉద్యోగులు ఆరోగ్యంతో ఉత్సాహవంతులుగా ఉండడం వల్ల బీమా కవరేజ్ ప్రాముఖ్యతను విస్మరిస్తుంటారు. ప్రమాదాలు, ఊహించని సంఘటనలు ఎప్పుడైనా జరగొచ్చు. జీవిత బీమా కలిగి ఉండడం 2-3 నెలలు ఆలస్యమయినా పర్వాలేదు గానీ, ఆరోగ్య బీమా వెంటనే తీసుకోవడం చాలా అవసరం. ఆరోగ్య బీమాకు చెందిన ప్రీమియాన్ని ఆరోగ్యం మీద పెట్టుబడిగా, జీవిత బీమా ప్రీమియాన్ని జీవితంపై పెట్టుబడిగా భావించాలి. ఖర్చుగా భావించకూడదు.

పన్ను ప్రణాళిక

మీ ఆర్థిక వ్యవహారాలను సమర్థంగా నిర్వహించడంలో పన్ను ప్రణాళిక అనేది ఒక ముఖ్యమైన అంశం. అయినప్పటికీ చాలా మంది యువ ఉద్యోగులకు పన్నులపై అవగాహన ఉండదు. పన్ను చట్టాలు ఎంతవరకు ఉపయోగపడతాయో తెలుసుకోవడానికి కొద్దిగా సమయాన్ని వెచ్చించాలి. ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీంలు (ఈఎల్ఎస్ఎస్), పీపీఎఫ్, ఈపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు (ఎన్ఎస్‌సీ) లేదా పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆరోగ్య బీమా పథకాలు వంటి అందుబాటులో ఉన్న వివిధ పన్ను ఆదా పెట్టుబడి ఎంపికల గురించి అవగాహన పెంచుకోవడం మంచిది.

గుడ్లు ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.03	₹ 5.32

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹67,300 (22 క్యారెట్లు)	₹73,700 (24 క్యారెట్లు)
చెన్నై	
₹67,850 (22 క్యారెట్లు)	₹71,240 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 95,500

భోగాపురం విమానాశ్రయంతో ఆర్థిక పురోగతి

2026 నాటికి తొలిదశ నిర్మాణాలు పూర్తి

లక్షల మందికి ఉపాధి దక్కేలా ప్రణాళిక

గత ప్రభుత్వ హయాంలో ఎయిరర్‌పోర్ట్, పోలవరం నిర్లక్ష్యం

ఉత్తరాంధ్ర పర్యటనలో సిఎం చంద్రబాబు వెల్లడి

భోగాపురం,జూలై11 (జనంసాక్షి):

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఒక ఎకనామిక్ హబ్‌గా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విహంగ వీక్షణం ద్వారా భోగాపురం విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'భోగాపురం వరకు బీచ్‌రోడ్ నిర్మాణం కూడా జరగాలన్నారు. పారిశ్రామికంగా ఎదిగేందుకు భోగాపురం ప్రాంతానికి మంచి అవకాశాలున్నాయి. నేను సీఎంగా ఉన్నప్పుడే అన్ని అనుమతులు వచ్చాయి. నేషనల్ హైవే నుంచి విమానాశ్రయానికి రోడ్ల కనెక్టివిటీ పెంచాలి. గత ప్రభుత్వ వైఖరి వల్ల అన్నీ మళ్లీ మొదటి నుంచి చేయాల్సి వస్తోందని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంలోనే 48లక్షల మంది ప్రయాణికులతో రన్ అయ్యే పరిస్థితి ఉంటుంది. ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఎన్డీయే కూటమికి ఉత్తరాంధ్ర బ్రహ్మరథం పట్టింది. అందుగా నిలిచిన ప్రజలకు ఏదైనా చేయాల్సి ఉంది. అందుకే జిల్లా పర్యటనల్లో మొదటగా ఉత్తరాంధ్రకు వచ్చాను. 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం తొలిదశ పూర్తి చేస్తాం. వేగంగా పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిపై ఉందని చంద్రబాబు తెలిపారు. రాజకీయాల్లో విర్రవీగిన వారికి ప్రజలు తగిన శిక్ష వేశారని చురకలు అంటించారు. రాష్ట్రం నిలదొక్కుకోవడానికి తమ బాధ్యత తాము నిర్వహిస్తామని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి ఉత్తరాంధ్రలో పర్యటించారు. . పోలవరం ఎడమకాలువ పనులను పరిశీలించడంతో పాటూ భోగాపురం ఎయిర్ పోర్టు పనులపై ఆధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణను తాను ఒప్పుకున్నామని చెబుతున్నారు.. అవన్నీ అబద్దాలని అన్నారు. గతంలో వాజపేయి హయాంలోనే ప్రైవేటీకరణ చేస్తాన్నప్పుడు అడ్డుకున్నామని స్పష్టం చేశారు. ఈ సారి విశాఖ ప్రైవేటీకరణ జరగకుండా కాపడుతామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు 5 ఏళ్ల క్రితం ఎలా ఉన్నాయో ఇప్పుడు అలానే ఉన్నాయని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు జరగలేదని చంద్రబాబు విమర్శించారు. టీడీపీ హాయాంలో పోలవరం పనులు 72 శాతం పూర్తి చేస్తే.. జగన్ ప్రభుత్వం దయాఫ్రమ్ వాల్‌ని గోదావరిలో కలిపేసిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ప్రాజెక్టులో దయాఫ్రమ్ వాల్, కాపర్ డ్యామ్స్ దెబ్బతిన్నాయని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు పూర్తి కావడానికి సమయం పడుతుందని.. అనకాపల్లి ప్రాంత రైతుల కోసం పురుషోత్తపట్నం లిఫ్ట్ పనులను వేగంగా పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. సిఎం వెంట కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, రాష్ట్రమంత్రులు అనిత, నిమమల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు.

పిడుగురాళ్లో డయేరియా కేసులు

స్వయంగా పరిశీలించిన మంత్రి నారాయణ - నీటి వాడకంపై ప్రజలతో ఆరా

పల్నాడు, **జూలై11 (జనంసాక్షి):**

పిడుగురాళ్లలో డయేరియా కేసులు పెరుగుతుండటంపై ఏపీ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ సందర్భంగా వైద్యారోగ్యశాఖ అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. పిడుగురాళ్ల లెనిన్ నగర్ , మారుతి నగర్‌లో మంత్రి నారాయణ గురువారం పర్యటించారు. డయేరియా ప్రభావిత ప్రాంతంలో అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, తాగు నీటి బోర్లను పరిశీలించారు. స్వయంగా కొంతమంది ఇళ్లకు వెళ్లి నీటి సరఫరా వాడకంపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెనిన్ నగర్ పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను మంత్రి నారాయణ పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. డయేరియా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. పిడుగురాళ్లలోని లెనిన్‌నగర్, మారుతి నగర్‌లో ఇప్పటి వరకూ 60 డయేరియా కేసులు నమోదయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం 39 మంది వివిధ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. కృష్ణా నది నుంచి తాగునీరు అందించేందుకు 16 కి.మీ పైప్ లైన్ ఉందని దీంతో పాటు పట్టణంలో 7 పవర్ బోర్స్, 36 హాండ్ బోర్స్ ఉన్నాయని చెప్పారు. ఒక పవర్ బోర్‌లో నైట్రేట్ ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించినట్లు వివరించారు. కృష్ణా వాటర్ పైప్ లైన్ లీకేజి ఉండటంతో ఐదు రోజుల పాటు నీటి సరఫరా నిలిపి వేశారని మండిపడ్డారు. ఐదు రోజుల్లో బోరు నీటిని వాడారని చెప్పారు. కృష్ణా పైప్ లైన్ ద్వారా ప్రస్తుతం తాగు నీరు ఇస్తున్నప్పటికీ ఇంకా కేసులు వస్తున్నాయని చెప్పారు. నీటిని పరీక్ష కోసం విజయవాడ ల్యాబ్‌కు ఈరోజు శాంపిల్స్ పంపిస్తున్నామని వివరించారు. లెనిన్ నగర్, మారుతి నగర్ ప్రజలు నీళ్లు కాచి తాగాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఆర్వో ఎ÷-లాంట్స్ అన్నీ కూడా టెస్ట్ చేయాల్సి ఉందని చెప్పారు. రాబోయే 5, 6 రోజుల్లో నీరు ఎక్కడ కలుషితం ఆయిందనేది క్లారిటీ వస్తుందని చెప్పారు. కారణం తెలిసే వరకూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. లెనిన్ నగర్,మారుతి నగర్‌లో డ్రెయిన్‌లలో నీరు పోవడం లేదన్నారు. మొత్తం సిల్ట్, కంపలు తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. రేపు అత్యవసరంగా డ్రైన్లలో సిల్ట్ , ముళ్ల కంపలు తొలగించాలని ఆదేశాలిచామని అన్నారు. 2014 - 19 లో టీడీపీ హయాంలో వర్షా కాలంలో స్పెషల్ డ్రైవ్ చేసే వాళ్లమని అన్నారు. గత ప్రభుత్వం ఆసియన్ ఇన్‌ఫ్రా బ్యాంక్ ఇచ్చిన రూ. 5300 కోట్లలో రూ.200 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన మ్యాచింగ్ ఫండ్ ఇవ్వకపోవడంతో నిధులు విడుదల కాలేదని అన్నారు. కేంద్రంతో ఉన్న సంబంధాలతో రాష్ట్రానికి నిధులు వచ్చేలా సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఆసియన్ ఐన్‌ఫ్రా బ్యాంక్, అమృత్ నిధులపై దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు.

ఎపిలో భారీగా ఐపిఎస్ అధికారులు బదిలీ

విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా

హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్

అమరావతి, జూలై11 (జనంసాక్షి):

ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 19 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు. అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా జి.అనంతరాము నియమితులయ్యారు.ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా జి.జయలక్ష్మి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శిగా కాంతిలాల్ దండే,పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శి గా సురేశ్ కుమార్, గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఏడీ కార్యదర్శిగానూ సురేశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగిం చారు. యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి గా, హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా, పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శిగా, పి.భాస్కర్- ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు అప్పగించారు. కె.కన్నబాబు- సాంఘిక సంక్షే మశాఖ కార్యదర్శిగా, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ గానూ బాధ్యతలు అప్పగించారు. వినయ్‌చంద్- పర్యాటకశాఖ కార్యదర్శిగా, వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శిగా, సూర్య కుమారి - మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా, జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా, వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ అయ్యారు. గిరిజాశంకర్‌ను ఆర్థికశాఖ నుంచి రిలీవ్ చేశారు.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

'పెద్ద తప్పు చేశా.. నా కెరీర్ ముగిసింది'

ముంబయి కారు ప్రమాద నిందితుడు

ముంబయి: కారుతో ఢీకొట్టి ఓ మహిళ మృతికి కారణమైన ప్రధాన నిందితుడు తన తప్పును అంగీకరించాడు. 'నేను చేసిన తప్పుని అంగీకరిస్తున్నా.. నా కెరీర్ ఇంతటితో ముగిసిపోయింది' అని మిహిర్ షా సిట్ విచారణలో అంగీకరించాడు.

శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా ఇటీవల ముంబయిలోని వర్లీ ప్రాంతంలో తెల్లవారుజామున మద్యం మత్తులో కారు నడిపి ఓ వివాహిత మరణానికి కారణమైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులైన మిహిర్, అతడి డ్రైవర్ రాజశ్రీ బిదావత్‌లను సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా నిందితుడు మిహిర్ తాను చేసిన తప్పునకు చింతిస్తున్నట్లు పోలీసుల ముందు వాపోయినట్టు సమాచారం.

ప్రమాద సమయంలో కారు కింద మహిళ ఇరుక్కున్న విషయం తెలియదని నిందితులు వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ ప్రమాదం జరిగిన తర్వాత కారు చక్రాల కింద మహిళ ఇరుక్కుపోయిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. నిందితుడు మహిళను కారుతో లాక్కెళ్తున్న సమయంలో కొందరు వాహనదారులు కారు ఆపమని వారించినా వినిపించుకోలేదని పోలీసులు తెలిపారు. వారు ఇచ్చిన వాంగ్మూలాలను ధ్రువీకరించాల్సి ఉందని వెల్లడించారు.

అలా 1.5 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన తర్వాత మిహిర్, అతడి డ్రైవర్ సీట్లు మార్చుకున్నారు. ఇంజన్ బే వద్ద ఉన్న మహిళ మృతదేహాన్ని తొలగించి రోడ్డుపై పడేశారు. అలాగే పోలీసుల్ని తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో అతడు జుట్టు ట్రిమ్‌చేసి, గడ్డం గీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ ఘటన తర్వాత అతడు ఆటోలో గర్ల్‌ఫ్రెండ్ ఇంటికి వెళ్లినట్లు గుర్తించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12.07.2024

అక్రమ నిర్మాణాల్ని మున్సిపల్ అడ్డుకోవాలి.

సిరిసిల్ల టౌన్ జూలై 11 (జనం సాక్షి) అక్రమ నిర్మాణాలపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ఏఐఎఫ్ టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని రాజీవ్ నగర్ రోడ్డులో 11 ఎకరాలకు భూకబ్జాదారులు కంచె నిర్మించుకున్నారని ఏ ఐ ఎఫ్ టి యు న్యూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ 863, 864 బిలో చేపట్టిన అక్రమ ప్రహరీ నిర్మాణం పై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా 11 ఎకరాలకు నిర్మించిన ప్రహరి పై వెంటనే చర్యలు తీసుకొని ప్రహరీ నిర్మాణానికి సహకరించిన అధికారులపై, రాజకీయ ప్రముఖులపై, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు మున్సిపల్ కు రావలసిన రెండు కోట్ల రూపాయలు వసూలు చేసి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని లేదంటే మునిసిపల్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకురాలు మచ్చ అనసూయ, జక్కని త్రివేణి, బొద్దుల శ్రీహరి, తడుక రాములు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు

సహకార సంఘం చైర్మన్‌కు సన్మానం

బోధన్, జూలై 11(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ బాధ్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డిని గురువారం బోధన్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు అయిన మానాల మోహన్ రెడ్డికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ పదవి దక్కిన విషయం తెలిసిందే. ఈ మేరకు నేడు హున్స సహకార సంఘం చైర్మన్ మందర్న రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లె రమేష్, ఖాజాపూర్ అశోక్, నరేందర్ గౌడ్, సొక్కం రవి, కొట్టాల గంగయ్య తదితరులు చైర్మన్ ను కలిసి ఘనంగా సన్మానించారు.

ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి సన్మానం

మర్యాద పూర్వకంగా కలిసిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు

వేములవాడ,జులై 11 (జనం సాక్షి) వేములవాడ సబ్ డివిజన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శేషాద్రిని రెడ్డి ని యువ ఫౌండేషన్ అభ్యర్థులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి, పోలీస్ , ఆర్మీ అభ్యర్థుల కు ఇచ్చే ఉచిత ఫిజికల్ శిక్షణ గురించి అడిషల్ ఎస్పీ కి వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ శేషాద్రినీ రెడ్డి అభ్యర్థులు పలు సూచనలు ఇస్తూ ఉన్నత లక్ష్యం దిశగా వెళ్ళుటకు అనుకున్న లక్ష్యం చేరుటకు కష్టపడాలి అని, కష్ట పడితే విజయం కచ్చితంగా దక్కుతుంది అని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమలకు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అభ్యర్థులు పద్మ, స్వాతి, లావణ్య, వినయ్, సాయి కృష్ణ, రామ్ కుమార్, మహేష్,సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు రైతులకు 2లక్షల రుణ మాఫీ చేయాలని, ఎకరాకు 15 వెల రైతు బంధు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతు సత్య గ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు విపుల్, వేణు, వెంకట, రాజు, రంజిత్, శ్రీధర్, శ్రీనివాస్, భరత్, రజినీకాత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా

ఇందిరా మహిళాశక్తి

- ప్రారంభించే వ్యాపారంపై సమగ్ర అవగాహనను కలిగి ఉండాలి.
- వ్యాపారం ఎక్కువకాలం కొనసాగేలా సమిష్టిగా సహకారంతో సాగాలి.
- స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్‌లో జిల్లాలో మహిళా సంఘాలు సక్సెస్ సాధించాయి.
- అధికారులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి.

కరీంనగర్ బ్యూరో, జులై 11 (జనంసాక్షి) :గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ఇందిరా మహిళా శక్తి ఉపయోగపడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇందిరా మహిళా శక్తి పై డిఆర్డిఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, ఇండస్ట్రీ అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళలను అద్భుత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు మీ ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించిన మార్కెటింగ్, వ్యాపారం గురించిన సంపూర్ణ అవగాహనను పెంపొందించుకొవాలన్నారు. కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు మెప్మా , డిఆర్డిఓ, మహిళల సంఘాలు స్టిచ్చింగ్ చేసి అందించడంతో కార్యక్రమం విజయవంతం అయిందని పేర్కొన్నారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా సివిల్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టగా 85శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 15శాతం పనులు త్వరగా పూర్తిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఎదోఒక మైక్రో ఎంటర్ ప్రైజెస్ ను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. పియంఈజివైయం ద్వారా సబ్సిడి కూడా ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలన్ని ఒకే చోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం వంటివి కాకుండా అక్కడి మార్కెట్ పరిస్థితులకు అనుగునంగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని అన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడం మాత్రమే కాదు, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహాయ సహకారాలతో ఎలాంటి అపోహాలకు తావు లేకుండా జరగాలని అప్పుడే అద్భుతమైన విజయాలను చవిచూడగలమన్నారు. కొన్ని చోట్ల స్వయం సహాయ సంఘాల ద్వారా జరిగే వ్యాపారాలు అనుకున్న విజయాలను సాధించినప్పటికి కొంత కాలం నడిపించామా, ఆ తరువాత వ్యాపారం పూర్తిగా మూసివేశామ అన్న చందంగా ఉండకూడదని, పటిష్టమైన క్యాలిటిని డిమాండుకు తగ్గ సప్లైని అందిస్తూ వినియోగదారుల ప్రాధాన్యతను చూరగొని వ్యాపారాలను వృద్ధి చేసుకొవాలని తెలిపారు. అదే విధంగా వ్యాపారం కొరకు తీసుకునే ఋణాలను కూడా సకాలంలో చెల్లించాలని అన్నారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయో వివరించి, మహిళా సంఘాలు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కొటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముందుగా వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంబించాలనుకున్న, దానికన్న ముందే మన సామర్థ్యం, వీక్ నెస్, సహకారం, నిజాయితి ఈ విషయాలను గురించి సంపూర్ణ, స్పష్టమైన అవగాహనను కలిగి ఉన్నట్లయితే వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకొగలమని తెలిపారు. అదే విధంగా వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించే వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా సంఘాలన్ని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్దియం ఆంజనేయులు, జియం ఇండస్ట్రీస్ నవీన్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌పై దాడి సరికాదు

నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 11 (జనంసాక్షి):ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి కవరేజ్ కి వెళ్ళిన జీ తెలుగు న్యూస్ విలేకరి శ్రీ చరణ్ పై సీఐ రాజేందర్ దాడికి నిరసనగా గురువారము వేములవాడలోని తెలంగాణ చౌక్ లో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు వారు ర్యాలీగా వచ్చి నాయబు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులపై, పోలీసులు దాడి చేయడం అమానుషమన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మీడియాపై, మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడులు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టు పై దాడి చేసిన సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యం లో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్,ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్రగోల వెంకటేశం, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

వ్యాధులతో బాధపడుతున్నట్లు చెప్పారు. అమెరికా వైద్యుల సూచనతో అక్కడే చికిత్స పొందుతున్నట్లు ప్రభాకర్‌రావు తెలిపారు. నాకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తో పాటు ఇప్పుడు బీపీ పెరిగింది. నాపై అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాకు లీకులు ఇస్తున్నారు. నేను, నా కుటుంబం మానసికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఓ పోలీసు అధికారిగా ఎలాంటి తప్పు చేయలేదు. చట్టపరంగా విచారణ జరిపించాలని కోరుతున్నాను. దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా. దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా. టెలీకాన్ఫరెన్స్‌లో, మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడానికైనా సిద్ధం. క్రమశిక్షణ గల అధికారిని.. విచారణ ఎదు ర్కొంటా. ఎక్కడికీ తప్పించుకుని పారిపోయే పరిస్థితి లేదు. పూర్తిగా కోలుకున్నాక మీ ముందు హాజరై అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తాను. నా దృష్టికి వచ్చిన సమాచారాన్ని విచారణా ధికారికి చెబుతాను' అని ప్రభాకర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు కృషి

– అదనపు తరగతి గదుల ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామమండల ప్రజా పరిషత్ పాఠశాలలో నూతనంగా ఎం ఓ ఎం బి నిధులు 42 లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన నాలుగు అదనపు తరగతి గదులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పై సమీక్షించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే విజయరమణారావు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మినుపాల ప్రకాష్ రావు ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ ,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్ ,బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ ,పన్నా ల రామన్న ,అమీరీశెట్టి రాజలింగం ,తిరుపతి ,సిద్ధ తిరుపతి ,వేగోళం శంకర్ గౌడ్ ,చింతల రాజు, నీరటి శంకర్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాసరి సతీష్,దున్నపోతుల రాజయ్య శ్రీనివాసరావు ,గాదాసు రవి ,ముస్త్యాల రవీందర్ ,కుమార్, కిషోర్ ,ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

పూసల గ్రామానికి విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటిశంకర్ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు గ్రామ సమస్యలు ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకువెళ్లారు. పూసల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు వారికి హామీ ఇచ్చారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

లో వోల్టేజ్ సమస్యతో రైతుల నారు ఎండిపోతుందని పూసల గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు అధికారులకు ఫోన్ చేస్తే కిందిస్థాయి సిబ్బంది లేరని సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులు ఇంట్లో ఉండి పొలాలు పారించుకునే పరిస్థితి ఉండేదాన్ని నేడు మాత్రం కరెంటు కోతలతో బావుల వద్ద పడి గాడ్పులు కాయవలసి వస్తుందని కరెంటు మోటార్లు కాలిపోతున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లగా కరెంటు అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా కరెంట్ కోతలతో రైతులతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి ఉందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంటు కోతలు లేకుండా లో వోల్టేజి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారు.

వేములవాడలో..

ఘనంగా కేంద్రమంత్రి బండి జన్మదిన వేడుకలు

ఘనంగా కేంద్ర మంత్రి బండి జన్మదిన వేడుకలు ఊరూరా ఘనంగా కేంద్ర మంత్రి బండి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేములవాడ రాజన్న ఆలయంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో స్వామివారికి కోడేమొక్కులు చెల్లించి మంత్రి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంగళ్ళపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలొ కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యువత రక్తదానం చేశారు. ముస్తాబాద్‌లో బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు అంజాగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మంగళ గడ్డ వీరాఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. బీజేపీ మండల కార్యదర్శి బాధ నరేష్ సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. సిరిసిల్లలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.బండి సంజయ్ చేసిన సేవలు ఎనలేనివని బిజెపి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్ అన్నారు. సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ఉమ్మడి కరీంనగర్ ను కేంద్రం సహాయంతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. సిరిసిల్లలోని శివాలయంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు శీలం రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వీణవంకలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.జమ్మికుంటలో బీజేపీ ఓబిసి మోర్చా జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం చేసి ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ పాల్గొన్నారు. వేములవాడలో బిజెపి జిల్ల అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా రాజన్న ఆలయంలో కోడేను కట్టి , బండి సంజయ్ పేరున అర్చన చేయించారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

సిరిసిల్లలో..



తంగళపల్లిలో..

వీణవంకలో.. జమ్మికుంటలో..

న్యాయవాదిపై పోలీసుల దాడి తగదు

పోలీస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్. నిరసనగా కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కరీంనగర్ బ్యూరో, జులై 11 (జనం సాక్షి) : రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట టూ టౌన్ పోలీసులు చేసిన దాడికి నిరసనగా గురువారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... భార్య భర్తల కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి సిద్దిపేట టూ టౌన్ పోలీసు స్టేషన్ కు తన క్లయింట్ ను తీసుకొని వెళ్లగా అక్కడ విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ హైకోర్టు ఉత్తర్వులను భేఖాతర్ చేస్తూ.. నోటికి వచ్చినట్లు భూతులు తిట్టగా అట్టి సంఘటనను న్యాయవాది తన మొబైల్ లో చిత్రికరిస్తుండగా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ న్యాయవాది రవి కుమార్ పై చేయి చేసుకోవడాన్ని తప్పు పడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయవాదికి మద్దతుగా నిలిచి సంబంధిత పోలీస్ అధికారి పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిరుకోవెల రఘువీర్, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు డి. మల్లయ్య, రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, అజయ్ చక్రవర్తి, బద్దం రామ్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ కొత్త ప్రకాష్, స్వామి, విల్సన్, మునీష్, మహిళ న్యాయవాదులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేతన్నలు ఇప్పుడు గుర్తొచ్చిండ్రా?

బకాయిలు కూడా చెల్లించకుండా పవర్ లూమ్ సంస్థలు మూతపడేలా చేసింది మీరు కదా? ప్రధాని తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ప్రకటించినప్పుడు మీకు సిరిసిల్ల గుర్తురాలేదా? సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తా. ఎంపీగా అది నా బాధ్యత"అని బండి సంజయ్ తెలిపారు.

పాకిస్థాన్‌కు అస్సలు వెళ్లం

వేదిక మార్చండి: బీసీసీఐ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఇప్పటికే ఈ టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అందజేసింది. అయితే ఈ షెడ్యూల్‌పై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. భారత జట్టు పాకిస్థాన్‌లో ఆడదని తాజాగా ఐసీసీకి బీసీసీఐ చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి భారత జట్టు హాజరు కాదని సమాచారం. పాకిస్థాన్‌కు తాము వెళ్లమని ఐసీసీకి బీసీసీఐ చెప్పినట్లు తెలుస్తోంది. భారత్ ఆడే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను దుబాయ్ లేదా శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీని బీసీసీఐ కోరినట్లు సమాచారం. ఇంతకుముందు 2023లో ఆసియా కప్ కూడా హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇతర దేశాలు పాకిస్తాన్‌కు వెళ్లి ఆడగా.. టీమిండియా మాత్రం తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది. పాకిస్థాన్‌లో భద్రత కారణంగానే భారత్ అక్కడికి వెళ్లడం లేదు. ఈ విషయంలో అంతిమ నిర్ణయం కేంద్ర ప్రభుత్వందే అన్న విషయం తెలిసిందే. భారత్ తమ దేశానికి రావాలని, భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తామని పీసీబీ హామీ ఇచ్చినా బీసీసీఐ మాత్రం ఒప్పుకోవడం లేదు. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక క్రికెట్ మ్యాచ్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలలో మాత్రమే ఇండో-పాక్ జట్లు తలపడుతున్నాయి. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం అవుతుందని తెలుస్తోంది.

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక్కసారి పాకిస్థాన్‌కు వస్తే భారత్‌లో ఉన్న సౌకర్యాలనే మర్చిపోతాడని ఆదేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది అన్నాడు. పాకిస్థాన్‌లో విరాట్ కోహ్లీకి చాలా మంది అభిమానులున్నారని తెలిపాడు. పాకిస్థాన్‌లో విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులతో పాటు తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని షాహిద్ అఫ్రిది చెప్పుకొచ్చాడు. 2008లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దుల ఉద్రిక్తతల నేపథ్యంలో క్రికెట్ సంబంధాలు తెగిపోయాయి. 2008లో ధోనీ సారథ్యంలోని టీమిండియా చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. భారత్ వేదికగా జరిగిన ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ బరిలోకి దిగింది. కానీ భారత జట్టు మాత్రం తమ ఆటగాళ్లకు సరైన భద్రత లభించదని పాకిస్థాన్‌లో పర్యటించడం లేదు. అంతేకాకుండా భారత ప్రభుత్వం కూడా పాక్‌లో పర్యటించేందుకు అనుమతివ్వలేదు. దాంతోనే పాకిస్థాన్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2023లో తమ మ్యాచ్‌లను భారత్ తటస్థ వేదికగా ఆడింది. ఈ టోర్నీని పీసీబీ అధికారులు హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను నిర్వహించిన పీసీబీ.. మిగతా మ్యాచ్‌లను పాక్‌లో జరిపింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరగనుంది. ఈ టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఇప్పటికే ఐసీసీ అనుమతి కోసం పంపించింది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీని నిర్వహిస్తామని, మొత్తం 3 వేదికల్లో మ్యాచ్‌లు జరుగుతాయని పీసీబీ తమ డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి అందజేసింది. లాహోర్ వేదికగానే భారత్‌కు సంబంధించిన అన్ని మ్యాచ్‌లు నిర్వహిస్తామని తెలిపింది. అయితే ఈ టోర్నీ కోసం భారత జట్టు.. పాకిస్థాన్‌కు వెళ్లదని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పష్టం చేసింది. ఈ టోర్నీలోని తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. దుబాయ్‌లో లేదా శ్రీలంకలో తమ మ్యాచ్‌లను నిర్వహించాలని ఐసీసీని కోరినట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ పాకిస్థాన్‌కు రావడంపై షాహిద్ అఫ్రిది ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అఫ్రిది చెప్పినట్లు కోహ్లీకి పాక్‌లో కోట్ల మంది అభిమానులు ఉన్నారు. పాకిస్థాన్ జెర్సీలపై కోహ్లీ అని పేరు రాసుకొని చాలా మ్యాచ్‌లకు అభిమానులు హాజరయ్యారు.

కోహ్లీ పాకిస్థాన్‌కు వస్తే భారత్‌నే మర్చిపోతాడు

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించిన విషయం తెలిసిందే. అమెరికా, భారత్ చేతిలో ఓడిన పాక్ జట్టు ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టోర్నీ అనంతరం కోచ్ గ్యారీ కిరిస్టెన్ కూడా పాక్ ఆటగాళ్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. దీంతో సెలక్షన్ కమిటీపై పీసీబీ చర్యలకు దిగింది. ఈ క్రమంలో తాజాగా పాకిస్తాన్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిది గురించి ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పాక్ కోచ్ కిరిస్టెన్‌తో అఫ్రిది అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. కోచ్‌తో పాటు ఇతర సిబ్బందితోనూ అతడు దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ సందర్భంగానే కాకుండా.. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల సమయంలోనూ ఇలానే వ్యవహరించాడట. 'షహీన్ అఫ్రిది ప్రవర్తన సరిగా లేదని విమర్శలు వచ్చాయి. కోచ్‌లు, మేనేజ్‌మెంట్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. అయితే ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో చర్యలు తీసుకోలేదు. జట్టులోని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాల్సిన అవసరం ఉంది. ఇదంతా మేనేజ్‌మెంట్ బాధ్యత. అఫ్రిదిపై విచారణ ఎందుకు చేపట్టలేదో అర్థం కావడం లేదు. ఇటీవల కొందరు ప్లేయర్స్ లాబీయింగ్ ద్వారా జట్టులోకి వచ్చారు. టీ20 ప్రపంచకప్‌లో ఒక్కరు కూడా బాధ్యతతో ఆడలేదు. పీసీబీ ఛైర్మన్‌కు ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించారు' అని పాకిస్తాన్ క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఇప్పుడు అఫ్రిది చిక్కుల్లో పడ్డాడు. మరి పీసీబీ ఏ చర్యలు తీసుకుంటుందో చూడాలి.

చిక్కుల్లో పాకిస్తాన్ పేసర్ షహీన్ అఫ్రిది!

సెమీస్‌లో రిబకినా, జొకోవిచ్!

ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మాజీ ఛాంపియన్ ఎలీనా రిబకినా, సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ సెమీఫైనల్ చేరారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో 2022 ఛాంపియన్ రిబకినా 6-3, 6-2 తేడాతో స్విటోలినా(ఉక్రెయిన్)పై విజయం సాధించింది. పదునైన సర్వీస్‌లతో చెలరేగిన రిబకినా అదే జోరులో ప్రత్యర్థిని మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో రిబకినా 7 ఏస్‌లు, 28 విన్నర్లు కొట్టింది. తొలి సెట్ మొదటి గేమ్ కోల్పోయిన రిబకినా ఆ వెంటనే పుంజుకుంది. ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్విటోలినా కూడా ప్రతిఘటించడంతో స్కోర్ సమమైంది. ఇక అక్కడి నుంచి రిబకినాకు ఎదురు లేకుండా పోయింది. రెండో సెట్లోనూ అదే జోరును కొనసాగించి విజయాన్నందుకుంది. మరో క్వార్టర్ ఫైనల్లో చెక్ రిపబ్లిక్ ప్లేయర్, 31వ సీడ్ క్రెజికోవా 6-4, 7-6(7-4)తో 13వ సీడ్ వొస్తా పెంకో(లాత్వియా)ను ఓడించి తొలి సారి సెమీఫైనల్ చేరింది. పురుషుల సింగిల్స్‌లో ప్రత్యర్థి ఆటగాడు గాయంతో తప్పుకోవడంతో నొవాక్ జొకోవిచ్‌కు వాకోవర్ లభించింది. దాంతో జొకోవిచ్ 13వ సారి వింబుల్డన్ సెమీస్ చేరాడు. ఈ క్రమంలో అతను రోజర్ ఫెదరర్ రికార్డ్‌ను సమం చేశాడు.

మయాంక్ యాదవ్.. బీసీసీఐ!

ఐపీఎల్ 2024 సీజన్‌లో సంచలన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను ఉద్దేశ పూర్వకంగానే భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2024 సీజన్‌లో గంటకు 157 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించిన మయాంక్ యాదవ్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. అతి త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెడుతాడని అంతా భావించారు. టీ20 ప్రపంచకప్ 2024 జట్టులోకి కూడా తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమైంది. కానీ అంతలోనే మయాంక్ యాదవ్ గాయంతో ఇబ్బంది పడ్డాడు. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు ఆడలేదు. ఈ క్రమంలోనే మయాంక్ యాదవ్ విషయంలో బీసీసీఐ ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రస్తుతం అతను పూర్తిగా కోలుకున్నా.. జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయలేదు. మరో పేస్ సెన్సేషన్ ఉమ్రాన్ మాలిక్‌లా ఇలా వచ్చి అలా వెళ్లి పోవద్దనే పక్కనపెట్టింది. దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటడంతో పాటు బౌలింగ్ నైపుణ్యాలు పెంచుకున్న తర్వాతే భారత జట్టులోకి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ తరం క్రికెట్‌లో పేస్‌తో పాటు వేరియేషన్స్ ఉంటేనే బౌలర్లు రాణించగలుగుతారు. అందుకే దేశవాళీ క్రికెట్‌లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఈ కుర్రాడికి బీసీసీఐ సూచించింది.

బౌలింగ్ కోచ్‌గా జహీర్‌ఖాన్?

ప్రస్తుతం భారత క్రికెట్‌లో అనేక పరిమణామాలు శరవేగంగా జరుగుతున్నాయి. టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ తన బాధ్యతల నుంచి విరమించుకున్నారు. గత కొద్ది కాలం ముందే ఆయన పదవీకాలం ముగిసినప్పటికీ టి20 వరల్డ్ కప్ దృష్ట్యా అతని పోస్టింగ్ సమయాన్ని మరింతగా పొడిగించారు. ఇకపోతే తాజాగా టి20 వరల్డ్ కప్ విజయం తర్వాత రాహుల్ ద్రావిడ్ సంతోషంగా హెడ్ కోచ్ పోస్ట్ నుంచి బయటికి వచ్చేసారు. ఇక ఈ పదవి కోసం బిసిసిఐ చాలా కాలం నుంచి అధికారిక ప్రటన విడుదల చేసింది. అప్పుడు నుంచి అనేక పేర్లు బయటకు వస్తూనే ఉండగా.. చివరికి టీమిండియా మాజీ ప్లేయర్ డేరింగ్ పర్సన్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్ గా నియమితులయ్యాడు. ఈ విషయాన్ని తాజాగా బీసీసీఐ సెక్రెటరీ జైషా కోచ్ పదవి సంబంధించిన అనౌన్స్మెంట్ చేస్తూ ఓ పోస్ట్ చేశాడు. గౌతమ్ గంభీర్ కు బిసిసిఐ నుండి అన్ని విధాలుగా సహకారం లభిస్తుందని ఆయన తెలిపాడు. ఇకపోతే గంభీర్ నియామ కం చేసే ముందు రోజే రాహుల్ ద్రావిడ్‌ను పొగడ్తలతో ముంచేశాడు కెప్టెన్ రోహిత్.

శ్రీలంక టూర్‌కు...

ఐదు టీ20ల సిరీస్ కోసం జింబాబ్వే పర్యటనకు వెళ్లిన టీమిండియా... ఈ నెలాఖరులో శ్రీలంక టూర్‌కు వెళ్లనుంది. శ్రీలంక గడ్డపై మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లు ఆడనుంది. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను తాజాగా భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఖరారు చేసింది.

పరమేశ్వరా... ఇదేం పాపం

క్వారీ పనిచేసే కార్మికులు మరణిస్తే కనుమరుగేనా..?

- కొందుర్గ్‌లో గుట్టుచప్పుడు కాకుండా మార్చురీకి మృతదేహం
- పోలీసులకు, కుటుంబీలకు సమాచారం ఇవ్వకుండా తరలింపు
- స్థానికుల ద్వారా తెలుసుకుని గుండెలు బాదుకున్న బాధితులు
- మొదట 30 లక్షలు.. తర్వాత 20 లక్షలు.. ఆపై చేతికి రెండు చెక్కులు
- కొందరు పోలీసులతో కలిసి బురిడీ కొట్టించేందుకు యజమాని ప్లాన్..?

పేరుకు 'పరమేశుని' బోర్డు.. కానీ అక్కడ జరిగిన ఘోరం చూసిన ఎవ్వరైనా అయ్యో పాపం అనక మానరు. యాజమాన్యం నిర్లక్ష్యానికి ఓ కార్మికుడి నిండు ప్రాణం బలైన ఉదంతం ఆలస్యంగా వెలుగుచూడగా.. విషయం బయటకు పొక్కకుండా చేసిన సదరు ఓనర్, బాధితులను మరింత మోసగించేందుకు పూనుకోవడం గమనార్హం. పరిహారంగా ఒప్పుకున్న మొత్తాన్ని తగ్గించి, చివరకు రెండు చెక్కులను చేతిలో పెట్టిన వైనం ఎటూ అర్థంగాక, పెద్దదిక్కును కోల్పోయిన బాధను దిగమింగుకుంటూ నిస్సహాయత స్థితిలో ఉన్న కుటుంబ సభ్యుల అమాయకత్వం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. బతుకుదామని వచ్చినచోట బలైపోయిన ఓ నిండుప్రాణం కోసం పడుతున్న బంధువుల బాధ వర్ణనాతీతం. షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గ్ మండలంలోని ఓ క్వారీలో రెండ్రోజుల క్రితం జరిగిన ఈ ఉదంతం పోలీసులను, మైనింగ్ అధికారులను ప్రశ్నిస్తోంది.

మృతదేహాన్ని లారీలో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, జూలై 11 (జనంసాక్షి) :

వివరాల్లోకెళ్తే... నల్లగొండ జిల్లాకు చెందిన రూపం రవి (35) గత కొంతకాలం క్రితం షాద్‌నగర్‌కు వలసొచ్చి మైనింగ్ పనులు చేసుకుంటున్నాడు. కొందుర్గ్‌లో ఉన్న పరమేశ్వర క్వారీలో డ్రిల్‌మెన్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య, ముగ్గురు పిల్లలున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో బండరాళ్లను పెల్చేందుకు జిలెటిన్ స్టిక్స్ అమర్చుతుండగా రవి ఉన్న పరిస్థితిని గమనించకుండా దాన్ని పేల్చేసినట్టు తెలిసింది. దీంతో రవి తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈ ఘటన జరగగా.. పోలీసులకుగానీ, కుటుంబీకులకుగానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లారీలో మృతదేహాన్ని తరలించారు. నేరుగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ మృతదేహాన్ని వదిలేసి వెళ్లిపోయారు. ఆసుపత్రి సిబ్బంది రవి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈ ఘటనా విషయాన్ని సాయంత్రం 6 గంటల సమయంలో ఇరుగుపొరుగు ద్వారా తెలుసుకున్న భార్య రమణ (రమ), బంధువులు ఆసుపత్రికి వెళ్లి బోరుమన్నారు. తదనంతరం అక్కడినుంచి కొందుర్గ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత 105 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రమాదం తర్వాత రాళ్ళలో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా వెలికితీస్తున్న దృశ్యం

నిబంధనలకు విరుద్ధంగా చెలగాటం

షాద్‌నగర్ నియోజక వర్గంలో గ్రానైట్ క్వారీల్లో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో కార్మికుల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. యాజమాన్యాలు లాభాపేక్షతో ఖర్చు తగ్గించుకొని ఎక్కువ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో క్వారీల్లో నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నంబిగామ, కొందుర్గ్, చౌదరిగూడ, సిద్ధాపూర్ తదితర ప్రాంతాల్లోని చాలా క్వారీల్లో కార్మికులు హెల్మెట్లు, బూట్లు, డస్ట్ మాస్క్‌లు, యూనిఫాంలు లేకుండానే పనులు నిర్వహిస్తున్నారు. జిలెటిన్ స్టిక్స్ నిపుణుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు వారు లేకుండానే కొనసాగుతుండడం ప్రమాదాలకు దారితీస్తున్నట్టు తెలుస్తోంది. క్వారీలో ఎక్కడైనా బండరాయి, మట్టిపెళ్లలు కూలుతుందనే విషయాన్ని క్వారీలోని ఫోర్‌మెన్, మేట్‌లు ముందే గుర్తించి ఆ ప్రాంతాన్ని డేంజర్ జోన్‌గా చూపుతూ రిబ్బన్లు కట్టి కార్మికులను ఆ ప్రాంతంలోకి వెళ్లనీయకుండా చర్యలు తీసుకోవాలి. ఇలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్లనే పరమేశ్వర క్వారీలో రవి మృతిచెందినట్టు తెలుస్తోంది. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే పరమేశ్వర క్రషర్‌లో అనుమతులు లేకుండా కార్మికులతో 70 ఫీట్ల ఎత్తులో నుండి బండరాళ్లను బ్లాస్ట్ చేయిస్తుంటే అధికార యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిందనేది మరో ప్రశ్న.

పరిహారం పక్కా అందేనా..?

రవి మృతి పట్ల కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో పరమేశ్వర క్రషర్ నిర్వాహకులు దిగొచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఒప్పుకున్నారు. ఈ మేరకు బుధవారం రోజు తమతో 20 లక్షల వరకు అవుతుందని బాధితులను ఒప్పించి, చివరకు 10 లక్షల చొప్పున రెండు చెక్కులు రాసిచ్చారు. ప్రస్తుతం అవి కూడా డ్రా అవుతాయో లేదోనని మృతుని బంధువులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఘటన బయటకు రాకుండా వ్యవహరించిన క్రషర్ యాజమాన్యం.. తర్వాత కొందరు పోలీసులు కూడా బాధిత కుటుంబంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైనం అనేక అనుమానాలకు తావిస్తోంది. బాధితుల తరపున ఎవరూ ప్రశ్నించేవారు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఓనర్, పోలీసులు కలిసి ఈ వ్యవహారాన్ని సద్దుమణిగించేందుకు చూస్తున్నట్టు స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెక్కులే ఉన్నాయని, తనవద్ద డబ్బులు లేవని సదరు క్రషర్ యజమాని కరాఖండిగా చెబుతున్నట్టు మృతుని తరపు బంధువులు చెబుతున్నారు.

ప్రాజెక్టులు చెరువులు ఆయకట్టు అభివృద్ధికి సహకరించండి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు జులై 11(జనంసాక్షి) : నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు అయకట్టుల అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విజప్తి చేశారు. ఇందుకుగాను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు.

చేనేత హస్తకళ కళాకారులను ఆదరించండి

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను వాడుకోవాలి

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కుమార్

వికారాబాద్ రూరల్ జూలై 11(జనం సాక్షి) : చేనేత హస్త కళాకారులను ఆదుకొని వారి తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసుకుని లబ్ధి పొందాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కుమార్ పేర్కొన్నారు గురువారం వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో చేనేత హస్త కళా ప్రదర్శనను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేనేత కార్మికుల కోసం అనేక సంజీవ పథకాలు ప్రత్యేక కార్పొరేషణ్ ఏర్పాటు చేసింది అన్నారు చేనేత హస్త కళాకారులు దైవంగా ఉండాలని ఎవరు ఆత్మహత్యలకు గురికాకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఆమెను చూపించారు ప్రతి చేనేత కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆమె చూపించారు హస్త కళా ప్రదర్శనలు తక్కువ ధరకు బట్టలు దుప్పట్లు చీరలు తో పాటు అన్ని రకాల బట్టలు ఏటి వృత్తుల సామాగ్రి సహజమైన ధరలకు అందిస్తున్న మేనేజర్ శ్రవణ్ కుమార్ చౌదరి నీ ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ చౌదరి ఎండి బషీర్ కృష్ణ సూరజ్ ఫరత్ వికాస్ రాజేందర్ చౌదరి స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 జూలై 2024

ప్రేమవివాహం కాదన్నందుకు అక్కసు

- దంపతులను దారుణంగా హత్య చేసిన దుండగుడు
- నిందితుడి కోసం పోలీసులు ముమ్మర గాలింపు

వరంగల్, జూలై 11 (జనంసాక్షి) : వరంగల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ వివాహాన్ని కాదన్నందుకు ఓ యువకుడు ఉన్మాదిగా మారి యువతి తల్లిదండ్రులను హతమార్చాడు. ఈ ఘటన చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు శ్రీనివాస్(45), బానోతు సుగుణ (40) దంపతులు పదహారు చింతల తండాలో నివాసముంటున్నారు. వారి కుమార్తె దీపికను గుండెంగ గ్రామానికి చెందిన బన్నీ అనే యువకుడు గత నవంబర్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. జనవరిలో యువతి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి ఆ యువతిని తల్లిదండ్రులతో పంపించారు. అప్పటి నుంచి యువతి ఇంటి వద్దే ఉంటూ హనుమకొండలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారనే సమాచారంతో బన్నీ ఉన్మాదిగా మారాడు. గురువారం తెల్లవారుజామున పదునైన ఆయుధంతో ఇంటి ముందు నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణ దంపతులపై దాడికి పాల్పడ్డాడు. సుగుణ అక్కడి కక్కడే మృతిచెందగా.. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు నర్సంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. ఈ ఘటనలో దీపిక, ఆమె సోదరుడు మదన్‌లాల్ కూడా గాయపడ్డారు. వారిని మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో చెన్నారావు, గూడూరు, నెక్కొండ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. ఇదిలావుంటే నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. హత్యకు గురైన వారి శవాలకు నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్లో పోస్ట్ మార్టం కోసం తీసుకుని వచ్చారు. దీంతో మార్చురీ దగ్గరకు బంధువులు భారీగా చేరుకున్నారు. అవాంఛీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. బాధితులకు న్యాయం చేయాలంటూ మార్చురీ దగ్గర బంధువులు ఆందోళన దిగారు. మార్చురీ దగ్గర మృతుల బంధువుల ఆర్తనాథాలు మిన్నంటాయి. మరోవైపు డబుల్ మర్డర్ కేసులో పోలీసులు విచారణ కొనసాగుతోంది. ఉన్మాది దాడిలో గాయపడిన దీపిక, ఆమె సోదరుడికి చికిత్స అందిస్తున్నారు. నిందితుడు నాగరాజును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే ఊరులో ఉన్న నాగరాజు స్నేహితులు హత్యకు సహకరించాడని బాధితుల బంధువులు వారిపై దాడికి యత్నించారు. పరారైన నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు.

పదేండ్లలో బీజేపీ ఒరగబెట్టిందేం లేదు

- అదే సమయంలో కల్వకుంట్ల కుటుంబ అవినీతి
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జులై 11 (జనం సాక్షి) : గడిచిన పదేండ్లలో బీజేపీ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. గడిచిన 15 సంవత్సరాలుగా నియోజకవర్గం సరైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియో జకవర్గ అభివృద్ధి పైన ప్రజలుఎదుర్కొంటున్న సమస్య లను విన్నవించామని, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. ప్రధానంగా నియోజకవర్గం కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అందుకు అవసరమైన సిబ్బందిని నిధులు మంజూరు చేయాలని కోరడంజరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రం అందజేయ డం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి కి సంబంధించిన ఆరు ప్రధాన రోడ్లను 125 కోట్లతో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి కలిసి ప్రతిపాదన అందించడం జరిగిందన్నారు. పంచాయతీరోడ్లను అభివృద్ధిచేయడానికి నూతనంగా ఏర్పడిన చిర్పూరు, వేలేరు మండల కేంద్రాల్లో మండల కాంప్లెక్స్‌ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందజేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు అందరూకూడా సాను కూలంగా స్పందించారని, నియోజకవర్గానికి నిధులు మంజూరు ఇస్తామని అన్నారని తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులను చేపడతామని అన్నారు. విద్య వైద్యానికి సంబంధించి స్కూల్స్, ఆస్పత్రుల్లో వసతుల విషయంలో స్వయంగా పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరాన్ని బట్టి ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వమని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని అన్నారు. ఆ ప్రతిపాదనలు రాగానే స్కూల్, హాస్పటల్స్‌లోనూ వసతులు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు బీజేపీ,బీఆర్ఎస్ రాష్ట్ర అభివృ ద్ధికి ఏమాత్రం కూడా సహకరించలేదని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బిజెపి గత పది ఏళ్లుగా అధికారంలో ఉండి తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనునిత్యం విమర్శిస్తున్న బీఆర్ఎస్ 10 సంవత్సరాలఅధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలన్నారు. కుటుంబానికే పరిమి తమైన అధికారం అవినీతి అహంకారం వల్లనే బీఆర్ ఎస్ ఓడిపోయిందని విమర్శించారు. రాజకీయవలసల గురించి మాట్లాడే నైతికత మీకు లేదని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలను విలీనం చేసుకొని రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ అని విమర్శించారు. మళ్లీ ఏం ముఖం పెట్టుకొని వలసల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ మాటలను ప్రజలు అసహ్యించు కుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పార్టీపునర్నిర్మాణంపైన దృష్టిపెట్టాలన్నారు. లేదంటే బిఆర్ఎస్ కనుమరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా మెజారిటీ సీట్లలో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్రఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, రజాక్ యాదవ్, గట్టు రమేష్, గుర్రం రాజు, జీడి రమేష్, నాగరబోయిన శ్రీరాములు, భూక్య రమేష్ నాయక్, సింగపురం వెంకటయ్య, తోట సత్యం, గుర్రం ఫాతి కుమార్, కత్తుల కట్టయ్య, చెవుల యాదగిరి, కందుల గట్టయ్య, తెల్లాకుల రామకృష్ణ, చింత ఎల్లయ్య, పెసరు సారయ్య, ప్రభాకర్,రవి, పొన్న రాజేష్, జీడి ప్రసాద్, యాట అశోక్,సింగపురం బాబు, తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో నెరవేరని లక్ష్యం

- బకాయిలు రాబట్టడంలో కష్టాలు

హైదరాబాద్, జూలై11 (జనంసాక్షి) : పన్నులపై వడ్డీలమీద వడ్డీల భారం పడడంతో, ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజు రోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదని అంటున్నారు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది. లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలి టీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.

సిఎం రేవంత్ బండారం బట్టబయలు

- మెగా కంపెనీకే 11వందల కోట్ల కాంట్రాక్ట్ పనులు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, జూలై 11 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి వచ్చిన రూ. 3 వేల కోట్ల నిధులకు చీకటి టెండర్లు కోడ్ చేసి కుంభకోణం చేశారని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్‌లో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శోధ, గజా, కేఎన్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టు పనులు అప్పగించారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ బామ్మర్ది సుజన్ రూ. 400 కోట్ల పనులు చేస్తున్నారు. మెగా కృష్ణారెడ్డికి రూ. 11 వందల కోట్ల పనులు అప్పగించారు. ఎస్టిమెట్లు అన్ని కాంట్రాక్టర్లు తయారు చేసుకున్నారు. రూ. 600 కోట్లతో అయ్యే పనికి వెయ్యి కోట్ల రూపాయలుగా ఎస్టిమెట్లు తయారు చేశారు. కాంట్రాక్టర్లు 30 నుంచి 35 శాతం లెస్ వేసి టెండర్లు దక్కించుకున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఒక్క జీవోను కూడా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం లేదు. టెండర్ డాక్యుమెంట్స్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టడం లేదని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ఒక వైపు జ్యుడిషియల్ విచారణ జరుగుతుంటే? అదే మెగా కృష్ణారెడ్డికి రూ. 11 వందల కోట్ల పనులు ఎలా అప్పగించారు..? ఏడు నెలల్లో చేసిన చీకటి ఒప్పందాలకు, టెండర్లకు.. విచారణకు సిద్ధమా..? హెటిరో డ్రగ్స్ భూమి విషయంలోనూ, సివిల్ సప్లై అవినీతిపై విచారణకు సిద్ధమా..? కొడంగల్ ప్రాజెక్టు కూడా మెగా కృష్ణారెడ్డికే అప్పగించబోతున్నారు. తెలంగాణలో చీకటి కోణంలో చీకటి పాలన కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం నిధుల దుర్వినియోగంపై సీబీఐ, ఈడీ విచారణ చేయాలని కోరనున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

రుణంపైనే ఆధారపడ్డ రైతన్నల సేద్యం

- సకాలంలో రునాలు అందక తంటాలు

కరీంనగర్, జూలై 11 (జనంసాక్షి) : పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరిరికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, దీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరిచ్చాల్సి ఉంటుంది.

గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలి

- వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి

కామారెడ్డి, జూలై 11 (జనంసాక్షి) : వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కిలోమీటర్ల పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు.

భద్రాద్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- మంత్రి తుమ్మల దృష్టి సారించాలంటున్న స్థానికులు

భద్రాద్రి, జూలై11 (జనంసాక్షి) : యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో మంత్రి తుమ్మల తదితరులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రిలాగా కాకాపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రినిపర్యాటకకేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలని వీరపూర్ చెరువు, మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీర సాగర్ పంపు హౌస్ లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై మాసం చివరి కల్లా నీటిని ఎత్తి పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్ హౌస్ ముంపునకు గురికాకుండా చేపట్టిన రక్షణ చర్యల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, బీర సాగర్ పంప్ హౌస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి అయ్యాయని, గారేపల్లి పంప్ హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు కావలసిన ట్రాన్స్ఫార్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. రెండు పంప్ హౌస్ ల అప్రోచ్ కెనాళ్లు, ప్రధాన కాల్వలు పూర్తిచేయాలని తెలిపారు. మల్హార్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు, గారేపల్లి పంప్ హౌస్ నుంచి ఆదివారం పేట చెరువు వరకు పైపులైను నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఈ సీజన్ లో మొదటి విడత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మహాదేవపూర్, కాటారం తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఉజ్జయిని మహంకాలి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

వరంగల్, జూలై 11 (జనంసాక్షి) : సికింద్రాబాద్ పరిధిలో శ్రీ ఉజ్జయిని మహంకాళీ దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే బోనాల మహోత్సవాలకు హాజరు కావాలంటూ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, అర్చకులు గురువారం మంత్రి సురేఖకు హన్మకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ప్రధాన అర్చకులు ఆహ్వాన పత్రికను చదివి వినిపించారు. అర్చకులు మంత్రికి వేదాశీర్వాచనాలు అందించి, అమ్మవారి శేష వస్త్రాలు ప్రదానం చేశారు. నెల 21,22 తేదీల్లో మహంకాళి బోనాల ఉత్సవాలు జరగనున్నాయని, ఈ ఉత్సవాలకు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ మంత్రి కొండా సురేఖను ను కోరింది. తెలంగాణ వ్యాప్తంగా అట్టహాసంగా జరిగే బోనాల ఉత్సవాల్లో మహంకాళీ అమ్మవారి బోనాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.

ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ను సన్మానించిన ఎంపి, ఎమ్మెల్యేలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): నూతనంగా ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అయిత ప్రకాష్ రెడ్డిని వరంగల్ ఎంపి కడియం కావ్య, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, నాగరాజులు సన్మానించారు. ఇటీవలే నూతనంగా నియామకమైన అయిత ప్రకాష్ రెడ్డి గురువారం హైదరాబాదులోని ట్రేడ్ కార్పోరేషన్ కార్యాలయంలో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టగా, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపి, ఎమ్మెల్యేలు చైర్మన్ ప్రకాష్ రెడ్డిని శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల రాజయ్య, పిప్పాల రాజేందర్, ఇస్లావత్ దేవన్, బుర్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత దుర్మరణం

- రోడ్డు ప్రమాదంలో మరణించిన సోహైల్

సిద్దిపేట, జూలై11 (జనంసాక్షి) : 'మిస్టర్ తెలంగాణ' టైటిల్ విజేత, ప్రముఖ బాడీ బిల్డర్ మహ్మద్ సోహైల్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. బైక్ పై వేగంగా దూసుకెళుతూ అదుపుతప్పి ఆటోను ఢీ కొట్టాడు. దీంతో తీవ్రగాయాలపాలైన సోహైల్ ను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోహైల్ చనిపోయాడని వైద్యులు ప్రకటించారు. బాడీ బిల్డర్ గా పలు ఛాంపియన్ షిప్ లు గెల్చుకున్న సోహైల్ వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. తన కెరీర్‌లో సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర, సౌతిండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లను సొంతం చేసుకున్నాడు. చిన్న వయసులోనే సోహైల్ 'మిస్టర్ తెలంగాణ' టైటిల్ ను గెల్చుకున్నాడు. చిన్నవయసులోనే సోహైల్ చనిపోవడంపై సిద్దిపేట వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370